**(2) For Terms & Conditions, Application Form & Remuneration.** For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see **www.echs.gov.in**>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tel. No. **7382361574** & email ID : **echsstnhqsecbad@gmail.com**. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per requisite format alongwith self attested photocopies of all supporting documents (Certificates and marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, Council Registration and Discharge book & PPO) will be submitted to **Station Headquarters ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State by 04 Apr 2023 (1800hours).** Any application received after **04 Apr 2023 (1800 hours)** will not be accepted. No online applications will be accepted. **(4) Interview Date, Timing & Venue.** Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 07:00hrs on the day of the interview. Date of interview will be intimated to all selected candidates through email. (5)** Only candidates meeting the Qualitative Requirements should apply. **(6)** Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **(7)** No TA/DA is admissible.

వార్త

నియంత్రృత్వంతో సహా, ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.

-క్యూమాన్

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

శక్తికిమించిన సహాకారంకానీ, సహాయం కానీ చేయడం సమంజసంకాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. అభినందించవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ, సంస్థకుకానీ ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులెత్తకతప్పదు. ఇదేమీ కొత్త విషయం కాదు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలో అనేక రాష్ట్రాలు చేపడుతున్న కార్యక్రమాలు, వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తే ఆర్థికనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబడికన్నా ఖర్చుపెరిగి పోతున్నది. ఆదాయ వ్యయాల మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేందుకు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇష్టాను సారంగా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు. ఇలా ఎంతకాలం కొనసాగిస్తారు? అప్పు పుట్టని పరిస్థితి వస్తే ఏం చేస్తారు? ఇప్పటికే పాలకులు వేస్తున్న పన్నులతో సన్నజనమే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడుతున్నారు.కొన్నిరాష్ట్రా ల పరిస్థితి పూర్తిగాఅప్పుల మీదనే ఆధారపడుతున్నాయి. అభివృద్ధి, నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలనుకున్నప్పుడు నిధుల కొరత ఉండడం సహజమే. అందుకు అప్పులు చేయడంలో తప్పు ఉండకపోవచ్చు. మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్య్రరేఖకు దిగువనున్న లక్షలాది మంది బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్ని రకాల సహాయసహకారాలు అందించాల్సిందే.అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజా స్వామ్యవాదులెవరూ దీన్ని వ్యతిరేకించరు. కానీ వారి పేరు మీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి అనర్హులకు వందలాది కోట్లు అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి అప్పు తెచ్చు కుంటున్న డబ్బును దుర్వినియోగం చేయడం ఏమాత్రం న్యాయం కాదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గ్రామీ ణాభివృద్ధికి దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో లెక్కలకు అందదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర జీవితాల నుంచి దాటించాలని అంకెలతో సహా గ్రామీణాభివృద్ధిశాఖ చెప్పుకుంటున్నది. ఇందుకు విరుద్ధంగా పెరుగుతున్న తెల్లరేషన్ కార్డుల సంఖ్యను చూస్తే విస్తుపోవాల్సి వస్తున్నది. యేటా కొన్ని రాష్ట్రాలు లక్షలాది కార్డులు అదనంగా ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా మరెందరో నిరుపేదలు కార్డుల కోసం యేళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. తెల్లరేషన్ కార్డులను పరిశీలిస్తే దారిద్ర్య రేఖకు దిగువనున్నవారి సంఖ్య డెబ్బై,ఎనభై శాతం ఉన్నట్లుగా అర్థమ వుతుంది. ఇది గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలను బట్టిచూస్తే నలభైశాతానికి మించ రని స్పష్ట మవుతున్నది. ఇది గ్రామీణాభివృద్ధిశాఖ చెప్తున్న లెక్కలు కానీ, పౌర సరఫరాలశాఖ లెక్కలు కానీ రెండూ ప్రభుత్వ రికార్డుల ప్రకారమే వెల్లడిస్తున్నాయి. ఇందులో ఏది సత్యం, ఏది అసత్యం? అన్న విషయం పాలకులకు తెలియందికాదు. సబ్సిడీ బియ్యం భోంచేయ దానికి తెల్ల కార్డుల రూపంలో లక్షలాది మంది అనర్హులు పుట్టుకొస్తు న్నారు. రాజకీయ కారణాలతో ప్రధానంగా ఓట్ల కోసం అనర్హులను ఏరివేయ లేకపోతున్నారన్నది వాస్తవం. గతంలో ఒకటి, రెండు సార్లు కొన్ని రాష్ట్రాల్లో ఏరివేసే ప్రక్రియ ప్రారంభమైనా అధికార పార్టీలో ఉన్న నేతలే మోకాలొడ్డారు. దళారుల విషయం ప్రత్యేకించి చెప్పా ల్సి న పనిలేదు. అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. వీరి ఆట కట్టించలేని దౌర్భాగ్యపరిస్థితి. బియ్యం పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఎన్నివేల కోట్ల రూపాయలు భోంచేశారో లెక్కలకే అందదు. ఒక్క కార్డు లోనే కాదు ప్రతి కార్యక్రమంలోనూ అనర్హులు, దళారుల జోక్యం పెరిగిపోతున్నది. గతంలో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణంలో కానీ, చివరకు ఆనాడు ప్రతిష్టాకరంగా చేపట్టిన జల యజ్ఞంలో కూడా అవినీతి ఏ స్థాయిలో చోటుచేసుకున్నదో బహిరంగ రహస్యమే. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లకు జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించింది. సిఐడిని రంగంలోకి దించింది. నివేదిక కూడా అందించారన్నారు. ఆ తర్వాత ఏమైందో తెలియదు. ఇక ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఖర్చులు పెంచుకుంటున్నాయి. ఇష్టానుసారంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఛైర్మన్లను, డైరెక్టర్లను నియమిస్తున్నారు. అందుకు నెలనెలా జీతభత్యాలు రూపేణ ఎంతవ్యయం చేయవలసి వస్తుందో పట్టించుకోవడంలేదు. పొదుపు అనేది ఏనాడో మరిచిపోయారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లుగా ఉంది. పైకిఎన్ని చెప్పుకున్నా మరెంత గంభీరంగా ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ఏనాడో ప్రారంభమయ్యాయి.కరోనా రక్కసి ఆర్థిక వ్యవస్థను మరింత చిన్నాభిన్నం చేసింది. ఇప్పటికైనా పాలకులు ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వాలకు ఆదాయాన్ని తెచ్చిపెట్టే ముఖ్యమైన శాఖల్లో సమర్థులు, నిజాయితీ పరులైన అధికారులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూ రాబడులు మరింత పెరిగే అవకాశాలున్నాయని ఆర్థికనిపు ణులే అభిప్రాయపడుతున్నారు. అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చు తగ్గించుకొని నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల రూపాయలు రుణం తెచ్చినా మరెన్నివేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారంమోపినా ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే అవకాశాలు లేవు.

అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.



మార్టిన్ లూథర్ కింగ్

సంతోషాన్ని ఇచ్చేది సంపద కాదు. ప్రశాంతమైన మనస్సు మాత్రమే.



జె.కార్లైల్

# ముంచుకొస్తున్న నీటి సంక్షోభం!

*2050 నాటికిజైపూర్ నగరం పెద్ద నీటి ఎద్దడి నగరంగా మారబోతున్నది. నీటి కొరత అన్ని రంగాలను సంక్షోభంలో నెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఆర్థిక వ్యవస్థలపైన, ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో భారతదేశంతోపాటు ఇతర దేశాలన్నీ ప్రత్యామ్నా య నీటివనరులపై దృష్టిసారించాలి. నీటివనరులు మానవ తప్పి దాలతో తరిగిపోతుంటే,తాగునీటికే కటకటలాడుతున్న పరిస్థితులు ఏర్పడుతుంటే భవిష్యత్తును ఊహించుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవడమే రాబోయే వైపరీత్యానికి విరుగుడు. నీటి వాడకంలో పొదుపు అవసరం.అయితే మనలో మార్పురానంతకాలం ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే.*



సుంకవల్లి సత్తిరాజు

సకల జీవరాశులు ప్రకృతిపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో ప్రకృతి ప్రసాదించిన వనరులను సద్వినియోగం చేసుకోవాలి. భూగర్భంలో భూమిపైన అనేక వనరులు ఇబ్బడిముబ్బడి ఉన్నాయి. ఈ ప్రపంచంలో ఏది వృధాగా సృష్టించబడలేదు. వివేకంతో ఆలోచించి మనచుట్టూఉన్న నిజమైన సంపదను సద్వినియోగం చేసుకోవాలి.ఈ ప్రపంచంలో జీవరాశులు మనుగడ సాగించడానికి గాలి, నీరు, ఆహారం అతి ముఖ్యమైనవి. ప్రపంచంలో ధనం కంటే విలువైనది జలం.జలాన్ని ధనంతో పోల్చడం హాస్యాస్పదం. ఎంత ధనమున్నాతరిగిపోతున్న జలనిధులను తిరిగి పొందే అవకాశం లేదు. నీటికున్న ప్రాధాన్యత అలాంటిది. 2023 సంవత్సరంలో ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి నీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో ఏర్పడుతున్న సంక్షోభాన్ని అధిగమించడానికి, ప్రజల్లో నీటి వినియోగం పట్ల అవగాహన పెంచడానికి అనేక ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నది.మన విశ్వం ఒక పెద్ద విస్ఫోటనం వలన ఏర్పడిందని, దాని ఫలితంగానే పంచభూతాలు ఆవిర్భవించాయని, నేల, నీరు గ్రహారాశులు, నక్షత్రాలు ఈ మహా విస్ఫోటనం వలనే ఏర్పడినట్లు శాస్త్రవేత్తలు చెబుతుంటారు.బిగ్ బ్యాంగ్ థియరీని దీనికొక ఉదాహరణగా పేర్కొంటారు. విశ్వం పుట్టుక ఎలా ఉన్నప్పటికీ ఈ సృష్టిలో సకల జీవరాశుల మనుగడ మాత్రం నీటిపై ఆధారపడి ఉన్నది. జలం లేనిదే జనం లేరు. ప్రాణికోటి మనుగడకు జలం అత్యంత అవశ్యకం. మానవ శరీరం సుమారు 70 శాతం నీటితో నిండి ఉంటుంది. అలాంటి ప్రాధాన్యత గల ప్రాణాధారమైన నీరే కరవైతే, మానవాళి మనుగడ లేనేలేదు. ఇప్పటికే ఈ సుందరమైన భుగ్రహం మానవ తప్పిదాలతో విధ్వంసమైపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి.వాతావరణ మార్పులతో కాలుష్యకారకాలతో మానవ జీవనం అల్లకల్లోల సాగరంలా మారిపోయింది. ప్రకృతి బీభత్సాలతో మానవ మనుగడ అత్యంత సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో ప్రాణాధారమైన నీరు కూడా సకల దుర్గాంధాలతో నిండిపోవడం, భవిష్యత్తులో నీరే కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించడం మానవ తప్పిదమే. 800కోట్లకు చేరువలో ఉన్న ప్రపంచ జనాభా భవిష్యత్తులో మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పెరిగిన జనాభాతోపాటు వారి అవసరాలకు సరిపడా వనరులనుపెంచలేం. జనాభా పెరుగుదల ఫలితంగా ప్రకృతిని విధ్వంసం చేయవలసి వస్తున్నది. సహజవనరులు తరిగిపోతున్నాయి. నీటి అవసరాలు పెరిగిపోతున్నాయి. 2040 నాటికి నీటికోసం దారుణమైన పోరాటాలు జరిగే అవకాశం ఉంది. నీటి లభ్యత మృగ్యమై మరికొద్ది దశాబ్దాల్లో మానవ మనుగడ కడుదుర్లభంగా మారే అవకాశాలున్నాయి. 2050 నాటికి నీటి లభ్యత లేక స్నానాలు మాని, రసాయన లేపనాలతో జీవించవలసి వస్తుందని 'కెమికల్ బాత్' ప్రత్యామ్నాయంగా రాబోతుందని మన క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఏనాడో హెచ్చరించారు. మొత్తం జలసంపదలో ఒకవంతు మాత్రమే నేలపైన, మూడొంతులు సముద్రాల్లో నిండి ఉండడం వలన సముద్ర జలం ఉప్పుతో కూడుకుని వ్యర్థంగా మారిన దశలో మనకు లభ్యమయ్యే 2.5శాతం నీటి వనరులతోనే అవసరాలు తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నీటికొరత, నీటి కాలుష్యం, పారిశుధ్యం లోపాలవలన అనేక అంటువ్యాధులు ప్రబలుతున్నాయి.ఇప్పటికీ మన దేశంలో 60మిలియన్ల మందికి పైగా ప్రజలు సరైన నీరు లేక బాధపడుతున్నారు. అందుబాటులో ఉన్న నీరు కలుషితాలతో నిండి వ్యాధులను వ్యాపించేయడం పుండుపై కారం చల్లడమే. ఇప్పటికీ భారతదేశంలో 50 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయానికి సరిపడా నీరు అందించలేక పంటల విస్తీర్ణం తగ్గి దేశ ఆర్థిక పరిస్థితి మందగించడం కూడా సహజమే. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కోవలసివస్తుంది. నాణ్యతా పరమైన



నేడు ప్రపంచ జలదినోత్సవం

తాగునీటి వినియోగంలో మనదేశం తగిన శ్రద్ధవహించాలి.అంతర్జాతీయ సంస్థలు జరిపిన సర్వే గణాంకాలను బట్టి నీటి నాణ్యతా ప్రమాణాల్లో భారత్ తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉంది.కలుషితమైన నీటి వినియోగం మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. భారత దేశంలో ప్రజలకు సరఫరా కాబడే నీటిలో 70శాతం ప్రమాదకరమైన కలుషితాలతో నిండిఉన్నట్లు ఒక అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో 3.1 శాతం మరణాలకు నీటి నాణ్యతాలోపమే కారణమని పేర్కొనడం గమనార్హం.పురుగుమందుల అవశేషాలతో భారీ లోహాలతో తాగునీరు ప్రమాదకర స్థాయికి చేరింది. పరిమితమైన జల వనరుల వలన ప్రపంచంలోని పేద దేశాలు భవిష్యత్తులో నీటి సమస్యతో సతమతమయ్యే సూచనలు కానవస్తున్నాయి. 1992వ సంవత్సరంలో ఐ.రా.స బ్రెజిల్‌లోని 'రియో డి జెనీరో'లో నిర్వహించిన ఒక సదస్సులో నీటి అవశ్యకత గురించి ఒక తీర్మానం ఆమోదించింది. 1993 మార్చి 22వ తేదీన ప్రప్రథమంగా ప్రపంచ జలదినోత్సవం (వరల్డ్ వాటర్ డే) జరిగింది. అప్పటి నుండి ప్రతీ సంవత్సరం మార్చి 22వ తేదీని ప్రపంచ దేశాలన్నీ జలదినోత్సవంగా పాటిస్తున్నాయి. 2030 నాటికి అందరికీ పరిశుభ్రమైన నీరు అందించడమే ధ్యేయంగా ప్రారంభమైన ప్రపంచ జలదినోత్సవాలు నీటి విలువను గుర్తిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన జలాన్ని అందించడం, నీటి వినియోగాన్ని తగ్గించుకోవడం, వృధాగా కడలిలో కలుస్తున్న నీటిని ప్రాజెక్టులకు నిర్మించడం ద్వారా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. వ్యవసాయంలో శాస్త్రీయ దృక్పథం పెంచుకుని, బిందుసేద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రజలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో ప్రజలంతా సంఘటితమై వ్యవసాయ క్షేత్రాల్లో కుంటలను తవ్వి భూగర్భ సంపదను పెంచడం అందరికీ ఆదర్శప్రాయం కావాలి. కనుమరుగవుతున్న నాగానది సంరక్షణలో భాగంగా తమిళప్రజలు బావులుతవ్వి వర్షపునీటిని వృధాగాపోకుండాచేసి, భూగర్భజలాలను పెంచి నాగా నదిని పునర్జీవింపచేయడం ప్రశంసనీయం. ప్రతిఒక్కరూ రాబోయేతరాలను దృష్టిలో ఉంచుకుని నీటి అవశ్యకత గురించి వివరించాలి.నీటిని పొదుపుగా వాడుకోవాలి. ఇంకుడు గుంతలు, వాటర్ హార్వెస్టింగ్ వంటి పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్‌ల గణాంకాల ప్రకారం సురక్షితం కాని నీటి వలన ప్రపంచంలో ఐదు సంవత్సరాలోపు బాలలు మిలియన్ల సంఖ్యలో మృత్యువాతపడుతున్నారు.ప్రతీ ముగ్గురిలో ఒకరికి మంచినీరు లభించడం లేదు. అందరికి సురక్షిత నీరు లభించాలని ఐ.రా.స ప్రయత్నం.రాబోయే దశాబ్దంలో నీటి సమస్యలు రెట్టింపు అయ్యే అవకాశాలే అధికం. ప్రపంచంలో 14 శాతం మంది పట్టణ ప్రాంత ప్రజలు రాబోయే ఐదు సంవత్సరాల్లో తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోబోతున్నారని ఐ.రా.స హెచ్చరిక గమనార్హం. భారత్,చైనా లాంటి అధిక జనాభా గల దేశాలు తాగునీరు, సాగునీటి అవసరాల కోసం భూగర్భజలాలపై ఆధారపడడం వలన భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడే అవకాశాలున్నాయి.అభివృద్ధి చెందిన దేశాలకు రాబోవు పది సంవత్సరాల వరకు నీటి ఎద్దడి పెద్దసమస్య కాకపోవచ్చు. నీటి నిర్వహణ, పర్యవేక్షణలో అగ్రదేశాలు, కొన్ని ఇతర ధనికదేశాలు పాటిస్తున్న విధానాలు ప్రశంసనార్హం. ప్రతీరోజు భారత్‌లో ప్రతి వ్యక్తి సగటున 45 లీటర్ల నీటిని వృధా చేయడం జరుగుతున్నది. సరైన నిర్వహణ పర్యవేక్షణ, అవగాహన లేకపోవడంతో విలువైన జలసంపద వృధా చేయడం జరుగుతున్నది. వాతావరణంలో అవాంఛనీయ మార్పుల వలన ఉష్ణోగ్రతలు పెరగడం సరైన నీటి ప్రణాళికలు లేకపోవడం, నీటి వృధా జనాభా పెరుగుదల, నీటి పర్యవేక్షణలో విఫలం వంటి పలు కారణాలు నీటి సమస్యను పెంచుతున్నాయి. 2050 నాటికిజైపూర్ నగరం పెద్ద నీటి ఎద్దడి నగరంగా మారబోతున్నది. నీటి కొరత అన్ని రంగాలను సంక్షోభంలో నెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఆర్థిక వ్యవస్థలపైన, ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో భారతదేశంతోపాటు ఇతర దేశాలన్నీ ప్రత్యామ్నాయ నీటివనరులపై దృష్టిసారించాలి. నీటివనరులు మానవ తప్పిదాలతో తరిగిపోతుంటే,తాగునీటికే కటకటలాడుతున్న పరిస్థితులు ఏర్పడుతుంటే భవిష్యత్తును ఊహించుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవడమే రాబోయే వైపరీత్యానికి విరుగుడు. నీటి వాడకంలో పొదుపు అవసరం.అయితే మనలో మార్పురానంతకాలం ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే. ●

# అమెరికాను నిలువరించడమే చైనా వ్యూహం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా,చైనాలు కూడబలుక్కున్నాయి. వ్యూహాత్మక భాగస్వామ్యం అంటూ చైనా బీరాలు పోతోంది. అసలు వ్యూహాత్మకం అంటే ఏమిటి? కలిసి దాడి చేయటమా? లేక అమెరికాను నిలువరించడానికా! అర్థం కాని విషయం. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రష్యాకు వెళ్లడంతో యుద్ధం ఆగిపోతుందా! యుద్ధం ఆగిపోతే అదొక చరిత్ర అవుతుంది. ఈ దిశలో చైనా ప్రయత్నం చేస్తుందా! అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. రెండూ కూడా అగ్రదేశాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలో చర్చించడానికే జిన్‌పింగ్ పర్యటన లక్ష్యంగా ఉంది. పైకి సహకారం అంటుందే తప్ప అసలు విషయం వేరే. ఇదిలావుండగా చైనా అధ్యక్షుడు రష్యాలో పర్యటించడం భారత్‌కు అయిష్టంగానే ఉంది. భారత్‌తో కూడా తాము కలిసి ఉంటామనే విషయాన్ని రష్యా చెప్పినా, చైనా ఎట్టి పరిస్థితిలోనూ భారత్ పేరు ఎత్తదు. ఎందుకంటే రష్యా, భారత్‌లది విశ్వంలోనే బలమైన, అద్భుతమైన స్నేహబంధం ఉందని చైనాకు తెలుసు. రష్యాకు జిన్‌పింగ్ రావడం రాజకీయ ఎత్తుగడే. ఉక్రెయిన్‌కు అమెరికా భారీ సహాయం చేస్తుండడంతో దానికి విరుగుడుగా చైనా, రష్యాకు ఏమైనా యుద్ధ సంబంధ ఆయుధాలు, క్షిపణలు సమకూర్చవచ్చని తెలుస్తోంది. లేకపోతే అమెరికాను నిలువరించడానికి ఏమైనా రహస్య చర్చలు జరుపుతారా! అనేది తెలియాల్సి ఉంది. ఇటీవల రెండు దేశాలకు చెందిన డ్రోన్లు ఒకరి గగనతలంపైకి రావడంతో వెంటనే రెండు దేశాలు హెచ్చరించుకోవడం తెలిసిందే. రష్యా, చైనా రెండు దేశాలు కలుసుకున్నంత మాత్రానా ఒరిగేది ఏమీ లేదు. అంతర్జాతీయ రాజకీయాలలో ఏ దేశం,



ఎప్పుడైనా, ఎవరితోనైనా పర్యటించవచ్చు. సంభాషించవచ్చు. అయితే చేసుకున్న ఒప్పందాలు, వాటి తీరు ఒక పద్ధతిలో ఉండాలి. చైనా ప్రధానంగా రష్యాతో కలిసి అగ్రదేశాన్ని కట్టడి చేయాలనే మిషతోనే ఉంది. అయితే అది సఫలం కాకపోవచ్చు. రష్యాలో జిన్‌పింగ్ పర్యటించడం అమెరికా నిశితంగా గమనిస్తోంది. వాస్తవానికి చైనాది సహకార ధోరణి ఎంత మాత్రం కాదు. ఇది రష్యాకు బాగా తెలుసు. ఇప్పుడున్న పరిణామాలు ఏమిటంటే ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు ఇస్తుంది. కనుక రష్యాకు కూడా కొన్ని బలమైన ఆయుధాలు, క్షిపణలు ఇవ్వవచ్చేమోనని పరిశీలకుల అభిప్రాయం. అదేజరిగితే యుద్ధం ఉధృతం అవుతుంది. సహకార ధోరణి అని చైనా అంటున్నప్పుడు యుద్ధం ఆపడానికి తీవ్ర కృషి చేయాలి. అప్పుడు రష్యా కూడా తన వాదన వినిపిస్తుంది. రెండు దేశాల మధ్య ఉన్న ప్రధాన అవరోధం ఉక్రెయిన్ నాటోలో చేరడం రష్యాకు ఏ మాత్రం ఇష్టం లేదు. అందుకు చైనా రాయబారం ఎంత వరకు సఫలం అవుతుందో చూడాలి. చైనా చెప్పే సూత్రాలు రష్యా ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించదు. కేవలం చైనాతో కరచాలనం తప్పితే, చైనా మాటలు ఏ పరిస్థితుల్లోను రష్యా అంగీకరించదు. భారత్ చెప్పినట్లు రెండు దేశాలకు ఆమోదమైన శాంతి పరిష్కారం చైనా చూపితే పర్వాలేదు. లేదంటే యుద్ధంఆగదు. రష్యాకు చైనాకు ఒక లోపాయికారీ ఒప్పందం జరిగి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాలనే తలంపుతో చైనా ఉంది. అంతేకాని యుద్ధ పరిష్కారం కోసం కాదు. చైనా ఎప్పుడూ లాభదాయకమైన ఒప్పందం కోరుకుంటుందే కాని తమ దేశ మనుగడకు సరిపోనివి అది ఎంచుకోదు. మొత్తం మీద చైనా అధ్యక్షుడు రష్యాలో పర్యటించడం అగ్రదేశాన్ని నిలువరించడానికే. చైనా దగ్గర ఏ శాంతి ప్రణాళిక లేదు. రష్యాలో చైనా పర్యటనే ఆ దేశ ఆర్థిక అవసరానికే. పనిలో పనిగా అగ్రరాజ్యంపై అవాకులు,చెవాకులు పేల్చి తిరుగుముఖం పడుతుంది. ●

# ప్రజావాక్కు



## రైతన్నలను ఆదుకోవాలి!

ఈదురు గాలులతో కూడిన వర్షాలు పిలవని పేరంటంగా వచ్చి వరి, మిర్చి,పసుపు, మొక్కజొన్న,అరటి,మామిడి, జీడిమామిడి,ఇతర అపరా పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీసమద్దతు ధర లేకపోయినా ప్రకృతి వైపరీత్యాలలో కూడా భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాలవర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పుచేసి సాగుచేసే రైతున్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భరపరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. అటువంటి వారిని మానసికంగా ఓదార్చి వ్యవసాయదారులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసిరైతన్నలు పెడదారి పట్టకముందే సాధ్యమైనంత త్వరగా నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలి. అప్పుడే వారికి భరోసా కలుగుతుంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## అంధ సహాయకులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసింది. అంధ నిరుద్యోగులు కూడా పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్ష సెంటర్లలో పరీక్ష రాస్తున్న సమయంలో సహాయకులుగా ఉండే వారిని పరీక్ష సెంటర్లలో విద్యాసంస్థల యజమానులు ముందుగానే సహాయకులను సిద్ధం చేయాలి. వారిని అంధులకు సహాయకులుగా ఉండడానికి పరీక్షల సమయంలో తగిన సహాయం చేయడానికి విద్యాశాఖ ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వాలి. అందుకుగాను వారికి ఎన్‌సిసి లేదా ఎన్‌ఎస్‌ఎస్ సర్టిఫికేట్ఇవ్వాలి. అంధులకు సేవచేయడం కూడా ఒక సామాజిక బాధ్యతగా సహాయకులు గుర్తించాలి.సహాయకులకు ప్రభుత్వం ఆ రోజు డిఏడిఎలు వసతి కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## స్టెమీ విధానాన్ని అమలు చేయాలి

రాష్ట్రంలో ఏ కుగ్రామంలోనైనా రోగులకు గుండెపోటు వచ్చిన తొలిగంటలోనే అత్యాధునిక చికిత్స అందించి ప్రాణాలు నిలిపే విధంగా స్టెమీ విధానాన్ని అమలు చేయాలని, ఇందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం.గత అయిదేళ్లలో జాతీయ వైద్యవిధాన పరిషత్ తాజా గణాంకాల ప్రకారం గోల్డెన్ అవర్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య అంతకు ముందు కంటే 22 శాతం పెరిగింది.ఈ దిశగా ఆధునిక దేశాలలో అమలవుతున్న స్టెమీ వైద్య ప్రణాళికలను మనరాష్ట్రంలో కూడా ప్రారంభించి అమలు చేయగలిగితే ప్రాణాలను నిలబెట్టినవారవుతారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## లోపించిన హుందాతనం!

రాష్ట్ర శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో అధికార పక్షానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.దాదాపు 108శాసనసభ నియోజకవర్గాలకు విస్తరించిన ముగ్గురు పట్టభద్రుల నియోజకవర్గాల్లో అధికార పక్షానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఓటర్లు తీర్పు ఇచ్చారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో కూడా అనేక అవకతవకలు అక్రమాలకు తెరలేపిన అధికారపక్షం స్వల్ప ఆధిక్యంతో బయటపడింది. అయితే ప్రభుత్వ సలహాదారు ఈ తీర్పు ఇచ్చింది మా ఓటర్లు కాదంటూ మీడియా ముందుకు రావడం హాస్యాస్పదంగా ఉంది.పోటీ చేశారు. దొంగ ఓట్లు చేర్పించారు. డబ్బుపంచారు.అధికార దుర్వినియోగానికిపాల్పడ్డారు. ఓటమి పాలయ్యారు. ప్రజాకంటక నిర్ణయాలతో ప్రజల్లో పాలకుల పట్ల వ్యతిరేకత పెల్లుబుకుతోంది. అదే ఓట్ల రూపంలో ప్రతిబింబించింది. అయినా దాదాపు ముప్పైశాతం ఓటర్లు అధికార పక్షానికి ఓటు వేశారంటే వారికి కనువిప్పు కావాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఉల్లిరైతులను ఆదుకోవాలి

గత సంవత్సర కాలంగా ఉల్లి ధరలు అనూహ్యంగా పడిపోయి లాభాల మాట దేవుడెరుగు కనీసం గిట్టుబాటు ధర లభించక మహారాష్ట్ర రైతులు దిక్కుతోచకఉన్నారు. మనరాష్ట్రంలోని టమాటా రైతుల పరిస్థితి కూడా అంతే. కారణం ఒక్కోసారి డిమాండ్‌ను మించి అధిక దిగుబడులు. వాటిని ఎక్కువ కాలం నిల్వ చేయలేకపోవడం,తగిన ప్రాసెసింగ్‌యూనిట్లు లేకపోవడం వంటివి.కనుక కేంద్ర ప్రభుత్వం కూడా ఈ సమస్యపై చొరవ తీసుకొని రైతులు పండించిన పంటలో కొంత భాగాన్ని పొరుగు నున్నదేశాలకు ముఖ్యంగా బంగ్లాదేశ్,పాకిస్తాన్ వంటి దేశాలకు ఎగుమతి చేసే చర్యలు తీసుకోవాలి. ఆ దేశాల్లో ఉల్లి కొరత ఏర్పడి కిలో వంద, నూటయాభై రూపాయలకిపైగా ధరలు పెరిగాయట. అధిక లాభాలకోసం కొంతభాగం బంగ్లా దేశ్‌కు ఎగుమతి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం సమ్మతిస్తుంది. ఆ విధంగా ఉల్లిని కూడా ఎగుమతికి అనుమతించాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

## ఎన్నికల సంఘం చర్య తీసుకోవాలి

రాష్ట్ర శాసనమండలి రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల నియోజక వర్గానికి జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థికి డిక్లరేషన్ పత్రం ఇవ్వడంలో అధికారులు జాప్యంచేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. పైగా గెలుపొందిన అభ్యర్థిని పోలీసులు అరెస్టుచేయడం, దురుసుగా ప్రవర్తించడం సరికాదు. ఎన్నికల సంఘం దీనిపై విచారణ జరిపి నిబంధనలకు వ్యతిరేకంగా పని చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు,విశాఖపట్నం

# అగ్ని ప్రమాదాలకు బాధ్యులెవరు?

ఎం.సురేష్‌బాబు

సికింద్రాబాద్‌లోని స్వప్న లోక్‌కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్వప్నలోక్ కాంప్లెక్స్‌లోని 4,5,6,7,8వ అంతస్తుల్లో మొన్న గురువారం రాత్రి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. పది ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పుతున్నా దట్టమైన పొగలు కమ్ముకోవడంతో మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. స్వప్న కాంప్లెక్స్‌లోపల ఆరుగురు యువకులు మంటల్లో చిక్కుకొని మరణించారు. భవనంపై నుంచి కొందరు వ్యక్తులు తమ ఫోన్లలో లైట్ చూపిస్తూ తమను కాపాడాలని కోరినా ఫలితం లేకుండాపోయింది. గత నెలలో నల్లగుట్టలోని దక్కన్ స్పోర్ట్స్ షాప్‌లో అగ్నిప్రమదం సంభవించింది. గత సంవత్సరం సికింద్రాబాద్ క్లబ్లో జరిగిన అగ్ని ప్రమాదానికి క్లబ్ పూర్తిగా కాలిబూడిదైంది.రూబీ హోటల్లో జరిగిన అగ్నిప్రమాదంలో మొత్తం 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం వెనుక అసలు కారణాలను అగ్నిమాపక శాఖ వివరించింది. సెల్లార్‌లో ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్‌లో ముందు ఫైర్ వచ్చిందని, అందులోని బ్యాటరీలు పేలిపోవడం వల్ల మంటలు వ్యాపించా యని తెలిపింది. మూడు గంటల పాటు మంటలు ఆర్పేందుకు శ్రమించారు. మొత్తం 8 మంది చనిపోయారు. బోయిగూడ గుజిరీ గోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో బీహార్ రాష్ట్రానికి చెందిన పదకొండు మంది మృత్యువాత పడ్డారు. దేశంలో పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా పారిశ్రామిక భద్రతా విధానాన్ని తీసుకురాకుండా అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు మెరు గైన వసతి కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు శ్రద్ధ వహించకపోవడంతో కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. మృతుల కుటుంబాలకు ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా, కాంపెన్సేషన్ దొరకడం లేదు. పరిశ్రమల భద్రత కోసం అలాగే పది మంది కంటే ఎక్కువ కార్మికులు పనిచేసే చోట బలమైన రెగ్యులేటరీ వ్యవస్థను రూపొందించాలి. ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థ ఎందుకూ పనికిరాకుండాపోయింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకునేలా విధానాలు రూపొందించాలి. ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం, థర్డ్‌పార్టీ తనిఖీలు ఉండడం లేదు. ఎవరైనా ప్రమాదంలో మర ణిస్తే రూ.50లక్షల పరిహారం ఇచ్చేలా చూడాలి. అలాగే జనావా సాలలో పరిశ్రమలు, గోదాములు, రద్దీప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే పరిశ్రమల పట్ల ప్రభుత్వం కొరడా ఝుళిపించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.



పారిశ్రామిక ప్రమాదాలు, గోదాములు, గుజరీ, తుక్కు వ్యాపార సముదాయాల్లో నివారణ చర్యలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించక ఏళ్లు గడుస్తుంది. ప్రమాదాలు జరిగిన తర్వాత పనికిమాలిన సెక్షన్లు విధించడంతో యజమానులు బయటకు వస్తున్నారు తప్ప కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రతినెల పరిశ్రమల్లో భద్రత, ప్రమాదాలు, కాలుష్యనివారణ అంశాలపై విస్తృతంగా చర్చించి నివారణోపాలు వెతకాలి. కొత్తగా ఇండస్ట్రీయల్ సేఫ్టీ పాలసీ తీసుకువచ్చి, పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్నీ పటిష్టం చేయాలి. దాదాపు డెబ్బై శాతం వాణిజ్య సముదాయాలు, షాపులు, గోదాములలో ఫైర్ ఎక్సటెంగ్విషర్లు ఉండడం లేదు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు, ఇండస్ట్రియల్ పార్కులను హై రిస్క్‌జోన్లను గుర్తించాలి. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి పరిశ్రమలున్నాయన్న వివరాలు ఇండస్ట్రీయల్ అట్లాసులో పొందుపరచాలి. పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునేవారు కూడా కేటగిరి ప్రకారం ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో నిర్ణయించుకునేలా వివరాలుండాలి. పరిశ్ర మలు కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండు సార్లు ఇచ్చేలా చూడాలి. స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ఇండస్ట్రీయల్, గోదాముల సేఫ్టీసంఘంలో బాధ్యులుగా చేర్చాలి. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై ప్రదర్శించాలి. థర్డ్‌పార్టీ తనిఖీలు కూడా వీటిపై ఉండాలి. ఇప్పుడు జరిగిన దుర్ఘటనలో నిరోధకాలు ఉంటే ఆ ప్రమాదం జరిగేదికాదు. ఎవ్వరూ పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే ఈ సమస్య వచ్చింది. పాశ్చాత్య దేశాల్లో కాంప్లియన్స్ నివేదిక ఇవ్వకపోతే భారీ జరిమానాలు వేస్తారు. కానీ మన దగ్గర అలాంటి పరిస్థితి లేదు. మనం కూడా ఇలాంటి విషయాల్లో కఠినంగా ఉండాలి. పారిశ్రామిక ప్రమాదాలకు బాధ్యులైన వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. పరిశ్రమల్లో ప్రత్యేక తనిఖీలు దేశంలోని పరిశ్రమల్లో సురక్షిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందుకోసం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్, బాయిలర్స్ విభాగం ఇన్‌స్పెక్టర్,కాలుష్య నియంత్రణ మండలి ఆర్వో, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జిల్లా అగ్నిమాపక అధికారి సభ్యులుగా జిల్లా స్థాయి కమిటీని రూపొందించాలి. బాయిలర్స్ విభాగంలో పరిశ్రమల శాఖలో అగ్నిమాపక శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలి. పరిశ్రమల్లో వందరోజుల కొకసారి స్పెషల్ డ్రైవ్ పూర్తి చేసి ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం, ప్రజల కొరకు పోర్టల్‌లో ఉండాలి. విష ప్రమాదకర రసాయనాల తయారీ పరిశ్రమలు, ప్రమాదకర విషపదార్థాలు నిల్వచేసే పరిశ్రమలు, పేలుడు స్వభావం ఉన్న పదార్థాలను నిల్వచేసి, వాటిని తయారు చేసే పరిశ్రమలు విభాగాలుగా వర్గీకరించి పరిశ్రమల్లో, పనిచేసేచోటులో ప్రమాద నివారణకు చర్యలు చేపట్టేలా జిల్లాస్థాయి కమిటీలు రూపొందించుకొని విధిగా తనిఖీ చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com





## నాగిరెడ్డి ఎప్పుడు కూడా రియల్ హీరో

**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి**

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దము మ్మన్న నాయకుడు ఎంతమంది ఎన్ని పిచ్చి పేలాపనలను పేలిన మంచి మనసున్న మారాజు ఒక సినీ హీరోని ఓడించిన తిప్పల నాగిరెడ్డి ఎప్పుడు కూడా రియల్ హీరో సూపర్ హీరో. రియల్ హీరోను ఓడించిన రికార్డు సృష్టించిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొనియాడారు.

**సీఎంకు కృతజ్ఞతలు : ఎమ్మెల్యే నాగిరెడ్డి**

గాజువాక హౌస్ కమిటీ మిగతా 7లో

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ అందజేత



7లో

## జి-20 సదస్సు ఏర్పాట్లపై నగర మేయర్ గొలగాని ఆరా



విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టిత్మకంగా చేపడుతున్న జి-20 సదస్సు ఏర్పాట్ల వివరాలను నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, అదనపు కమిషనర్స్ వర్మ, డాక్టర్ బి సన్యాసిరావుల డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ దామోదర్ నుండి జి-20 పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ జి-20 సదస్సుకు దేశ విదేశాల నుంచి సుమారు 200మంది అతిథులు వస్తున్నందున వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అవి దాదాపు పూర్తయ్యాయిని మిగిలిన పనులను ముద్ద ప్రాతిపదికన చేపట్టి రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అతిథులు ప్రయాణించే మార్గాలలో విద్యుత్ అలంకరణ, గ్రీనరీ, ఆకర్షణీయమైన పెయింటింగ్ తో తీర్చిదిద్దాలని పారిశ్రుద్ధ్యం ప్రాంతాలను తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయలని వినియోగించలేని కేబుల్ వైర్లను ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి మిగిలిన కేబుల్ వైర్‌లు వేలాడకుండా క్రమబద్ధీకరరించాలని భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్డు మార్జన్లో వేయకుండా నిఘా ఉంచాలన్నారు. విశాఖ తీర ప్రాంతం మరింత ఆకర్షణంగా ఉండే విధంగా చూడాలనా న్నరు. అతిథులు జీవీఎంసీకి సంబంధించిన ప్రాజెక్టులను తిలకించేందుకు చర్యలు చేపట్టి నగర కీర్తిని పెంచాలని అధికారులను ఆదేశించారు.

## రాష్ట్ర ప్రజలకు బూడి ఉగాది శుభాకాంక్షలు



మాడుగుల, మార్చి 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి పం చాయితీరాజ్ గ్రామీణ భివృద్ధి మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శోభకృత్ నామ సంవత్సరంలో అందరికీ అన్ని శుభాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. మంగళవారం ఆయన తారువ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో సకల వృత్తులవారు మరింతగా ఆనందంగా మిగతా 7లో

## శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు : సర్పంచ్ వెచలపు దొరబాబు



విశాఖపట్నం, మార్చి 21 ప్రభాతవార్త

రేపటి తెలుగు నూతన సంవత్సరాది శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని లంకవాని పాలెం సర్పంచ్ వెచలపు దొరబాబు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ మిగతా 7లో

# స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు జైలుకు వెళ్లడం ఖాయం

**-తమతో ఒప్పందమే జరగలేదన్న సీమెన్స్ -రూ.371 కోట్లు షెల్ కంపెనీలకు తరలించిన చంద్రబాబు**

**-కీలకపత్రాలన్నీ మాయం చేశారు-ఈ కుంభకోణంలో లోకేష్ కూడా పాత్రధారే: పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి**



విశాఖపట న్నం మార్చి 21, ప్రభాతవార్త

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే ముసు గులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 371 కోట్ల రూపాయలకు కుంభకోణానికి పాల్పడ్డారని ఇది దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అని ఈ కేసులో చంద్రబాబు నాయు డు, లోకేష్ జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు నైపుణ్యాభివృ ద్ధిని కల్పిస్తామన్న సాకు చూపి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని చంద్రబాబు తన జేబులో వేసుకున్నాడని వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజనకు మందు హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాలలో పెద్దఎత్తున పరిశ్రమలు ఉన్నాటయ్యాయని ఆయా పరిశ్రమలలో పని చేసే యువతకు అవసరమైన నైపుణ్యాన్ని కల్పించనున్నామని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు మాయ మాటలు చెప్పి సీమెన్స్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రకటించారని అన్నారు. ఇందుకోసం 6క్లస్టర్‌లను 560 కోట్ల రూపాయల చొప్పున సుమారు 3, 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని చంద్రబాబు ప్రకటించారని అమర్నాథ్ చెప్పారు. ఇందులో 10శాతం అంటే సుమారు 370 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భర్తిస్తే మిగిలిన 90 శాతం మొత్తాన్ని సీమెన్స్ సంస్థ ఏర్పాటు చేస్తుందని చంద్రబాబు క్యాబినెట్లో ప్రకటించి ఈ స్కామ్‌ని ముందుకు తీసుకువెళ్లాని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. ఈ కుంభకోణంలో సింగపూర్‌కు చెందిన స్కిల్లర్ ఇన్ వెబ్ సొల్యూషన్స్ వంటి ఆరు షెల్ కంపెనీలను చూపించి 371.25 కోట్ల రూపాయలను ఆయా కంపెనీలకు చంద్రబాబునాయుడు అండ్ కో తరలించారని చెప్పారు. ఇందులో స్కిల్లర్ కంపెనీ పేర 185 కోట్ల రూపాయలు బదిలాయించారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నుంచి డబ్బులు నేరుగా ఈ కంపెనీలకు చేర్పించిన చంద్రబాబు నాయుడు దీనికి సంబంధించి లావాదేవీల వ్యవహారం చంద్రబాబు సృష్టించిన ఒక సెల్ కంపెనీ చేసిన మెసేజ్ ద్వారా వెలుగు చూసిందని దీంతో తీగలాగితే దొంగ కదలినట్టు చంద్రబాబు నాయుడు బాగోతం బట్టబయలు అయిందని ఆయన అన్నారు. ప్రభుత్వంలో ఉన్నాం కదా తమకేమీ జరగని చంద్రబాబు భావించారని కానీ దర్యాప్తు సంస్థలు బాబు వ్యవహారాన్ని ఒకటి ఒకటిగా బయటికి మిగతా7లో

## సీతంరాజు సుధాకర్‌తో మంత్రి అమర్నాథ్ భేటీ



విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో పరాజయం పాలైనే వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌ను మంగళవారం ఆయన నివాసంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ భేటీ అయ్యారు. ఆ ఎన్నికల్లో ఓటింగ్ జరిగిన తీరు తదితర అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు.

# విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేసిన జెడ్పీటీసీ అనురాధ





మాడుగుల, మార్చి 21 ప్రభాతవార్త

పాఠశాల విద్యార్థులకు వారంలో మూడు రోజులు రాగి జావ అందించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం ఈ కార్యక్రమాన్ని కె.కోటపాడులోని ప్రభుత్వ పాఠశాలలో జెడ్పీటీసీ అనురాధ ప్రారంభించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగనన్న గోరుముద్ద ద్వార చిన్నారులు రుచికరమైన పౌష్టిక ఆహారం అందిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్, ఎంపీటీసీలు స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న గంటా, బండారు





విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణలు పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం సత్యసాయి మిగతా 7లో



## 66వ వార్డులో వేంచేసిన శ్రీ నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య పండుగ





7లో

## నగర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మేయర్, జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



శ్రీ శుభోకృత నామ సంవత్సరంలో నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ పి రాజాబాబు, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ శ్రీ శోభాకృత్ నామసంవత్సరములో ప్రజలకు మంచి చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఉగాది అనగా నక్షత్ర గమనం అని చైత్ర శుద్ధ పాండ్యమినాడు ఉగాది వస్తుందని నూతన సంవత్సరంగా రాశిఫలాలు, గ్రహస్థితులు తెలుసుకోవడం అని అంతేకాకుండా విధాత జగత్‌ను సృష్టించాడని తెలిపారు. మంచి చెడు తెలిపే ఉగాది పచ్చడి తెలుగింట ప్రతిఒక్కరూ తింటారని పేర్కొన్నారు. అలాగే శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో విశాఖ నగరాభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు.

## శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న వంగలపూడి అనిత





విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

పాయకరావుపేట మాజీ శాసనసభ్యులు తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత కొత్త అమావాస్య పండుగ సందర్భంగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో చంద్రశేఖర్ వేద పండితులతో ఆశీర్వదించి సత్కరించారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర మిగతా7లో

## వైఎస్సార్ బీమా పథకం కింద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**-వైసీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్**



7లో

# కిలేడీ దొంగలకు అరదండాలు

**- ఆటో ప్రయాణీకులే టార్గెట్‌గా నేరాలు- ఎయిర్పోర్ట్, పెందుర్తిల పీఎస్‌ల చేతివాటం ప్రదర్శించిన నేరస్తులు ఇద్దరు మహిళా నేరస్తులు అరెస్ట్ - 227 గ్రాముల బంగారు నగలు స్వాధీనం**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

ఆటో ప్రయాణీకులను టార్గెట్ చేసుకొని నేరాలు చేయడంలో ఈ కిలేడీలు సిద్ధహస్తులు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే వారిపై దృష్టి పెట్టి తాళాల చెవులు దాచే ప్రదేశాలను కనిపెట్టి సులువుగా దొంగతనం చేయడంలో ఆరితేరిన వాళ్ళు.. విశాఖలోని మిగతా7లో

## ముత్తంశెట్టి చేతుల మీదుగా విద్యార్థులకు రాగి జావ



పీఎం పాలెం, మార్చి 21 ప్రభాతవార్త

భీమిలీ నియోజకవర్గం మధురవాడ జోన్ చంద్రంపాలెం ఉన్నత పాఠశాల మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న గోరుముద్దలో భాగంగా ఆయన మరో అడుగు ముందుకు వేసి విద్యార్థులకు పౌష్టికాహారంలో ఒకటైన రాగిజావను ఉదయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రాగి మిగతా7లో

## పీఎం పథకం...మాకేంటి సంబంధం

**పీఎం కిసాన్‌కు కెవైసీ చిక్కులు**

నక్కపల్లి, మార్చి 21, (ప్రభాతవార్త)

అరకొర ఆర్థిక సహాయానికి అన్నదాతలు అర్రులు చాస్తున్నారు. వ్యవసాయపెట్టుబడుల కోసంకేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చేసే సాయం కోసం ఎదురు చూస్తున్న రైతులకు నిరాశే మిగులుతోంది. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న రైతు భరోసా పథకం రైతులకు కాస్తంత ఊరటనిస్తుండగా కేంద్రప్రభుత్వం పథకమైన పిఎం కిసాన్ రైతులకు పూర్తిగా నిరాశే మిగులుస్తోంది. కేంద్ర ప్రభుత్వం మిగతా7లో

PM-KISAN
Government of India

## బడిపిల్లలకు ఉదయం పూట రాగిజావ పథకం ప్రారంభించిన దేవన్‌రెడ్డి



7లో

# చింతలవీధిలో ఘనంగా కొత్త అమావాస్య

## - చింతలవీధి శ్రీనూకాలమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి బారులు తీరిన భక్తులు
## - అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన

పాడేరు, మార్చి 21, ప్రభాతవార్త





కొత్త అమావాస్య సందర్భంగా పాడేరు మండలం చింతలవీధి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి అమావాష్య సందర్భంగా శ్రీ నూకాలమ్మతల్లి అమ్మవారిని దర్శించు కోవడానికి మంగళవారం ఉదయం నుంచే భక్తులు ముఖ్యంగా మహిళలు బారులు తీరారు. చింతలవీధి నూకాలమ్మ తల్లి అమ్మవారి ఆయానికి పాడేరు పట్టణం, హుకుంపేట, చింతలవీధి పంచాయితీ చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మ్రొక్కులను తీర్చుకున్నారు. కొత్త అమావాష్య సందర్భంగా చింతలవీధి యూత్ కమిటీ, గ్రామ పెద్దలు అమ్మవారి ఆలయం ప్రాంగణంలో భారీ అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించడానికి వందలాదిగా భక్తులు హాజరైఅమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం రాగిజావ పంపిణీ

గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం అయిన రాగిజావను వారానికి ముడు రోజులు ఉదయం పూట అందించే కార్యక్రమం మంగళవారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా చిట్టినాయుడుకాలనీ, చట్టివానిపాలెం, ఎల్‌బీఎస్ నగర్ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు రాగిజావ పంపిపిణీ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాలఘాట్ కృష్ణ, నీలాతి అచ్చిబాబు, కొణతాల రాము, బాబులునాయుడు, భూషణం, చట్టి అప్పలరాజు, రంగాల పైడిరాజు, చట్టి అప్పలనాయుడు, సీతిన అప్పారావు, సుధాకర్, చట్టిసత్యనారాయణ, చందక గోపి, పంచదార్ల రామచంద్రరావు, వాణి, చట్టి కనక తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని విశాఖ పార్లమెంటరీ టీడీపీ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిశారు. (గాజువాక, ప్రభాతవార్త)

# మూడు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.3.40 లక్షల చెక్కుల పంపిణీ

రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు, వాతంగికి చెందిన ఒక కుటుంబానికి కలిపి రూ.3.40 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిది నుండి రాగా వాటిని చెక్కులు రూపంలో మంగళవారం అడ్డతీగల మండలం ఎల్లవరంలో ఎమ్మెల్సీ అనంత సత్కఉదయ్ బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పంపిణీ చేశారు. జెడ్డంగి గ్రామానికి చెందిన నాగం సూర్యచంద్ర బిందులత, పోకల త్రిమూర్తులు లు ఇరువురు 2021 సం.సెప్టెంబరులో జరిగిన గణేశ్వరుని విగ్రహాలను మడేరు వాగులో నిమజ్జనం చేయడానికి వెళ్ళి వాగులో అకస్మాత్తుగా కొట్టుపోయి మరణించడం జరిగింది. ఇరువురు తల్లిదండ్రులు అయిన నాగం ఐరాజు సత్యనారా యణ, వెంకటలక్ష్మి, పోకల వీరబాబు, అంజలిల ఒక్కో కుటుంబానికి రూ.1.50 లక్షలు వంతున చెక్కులు పంపిణీ చేసారు. వాతంగి గ్రామానికి చెందిన జుర్రా చిన్నబాబు వైద్యసేవలు నిమిత్తం సి.యం రిలీఫ్ పండ్ నుంచి రూ.40 వేలు చెక్కును ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం అందటానికి కృషి చేసిన ఎమ్మెల్సీ అనంత సత్యబాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ప్రజాప్రతినిధులకు మూడు కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల సచివాలయాల కన్వీనర్, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వాతంగి సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, జుర్రా జాన్‌బాబు, అంకం రవికుమార్, ఆవాల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే విద్యార్థుల్లో ఆరోగ్యం, జ్ఞాపకశక్తి

## 'జగనన్నగోరు ముద్ద' పంపిణీలో ఎంపిపి, ఏఎంసిచైర్మన్, తహశీల్దార్

కొయ్యూరు, మార్చి 21, ప్రభాతవార్త



పౌష్టికతతో కూడిన మంచి ఆహారపు అలవాట్లతోనే విద్యార్థులకు ఆరోగ్యంచేకూరి, జ్ఞాపకశక్తి పెంపొందించి బడుతుం దని, తద్వారా విద్యా భ్యాసంలో ఉత్తమ ఫలితాలు సాధించే వీలుంటుందని ఎంపిపి బడుగురమేష్‌బాబు, ఎఎంసి చైర్మన్ కొప్పు రాజబాబు, తహశీల్దార్ తిరుమలరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వేర్వేరు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో అభిప్రాయపడ్డారు. మంగళవారం కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో ఎంపిపి బడుగురమేష్‌బాబు విద్యార్థులకు జగనన్నగోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాగిజావ పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంగా ఉండటేనే విద్యలో రాణిస్తారని గుర్తించి జగనన్నసర్కార్ గోరుముద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మంగళ, గురు, శనివారాల్లో పాఠశాలల్లో విద్యార్థులకు ఈ రాగిజావ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్‌పాఠశాలలకు చెందిన 37,63,698 మంది విద్యార్థులకు ఏడా రూ.86 కోట్ల అదనపువ్యయంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామారావు, ఉపాధ్యాయులు గాంధీ, దేముడు, తిరుపతి, రమణి, నీరజ, అప్పల నరసమ్మ, మణి, పద్మ తదితరులు పాల్గొన్నారు. నల్లగొండ ఎంపియుపిపాఠశాలలో చింతపల్లి ఎఎంసిచైర్మన్ కొప్పు రాజబాబు, సర్పంచ్ జంపాలాకుమారి, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు జోగినాథం, ఎఎంసిడైరెక్టర్ అమ్మిత్ తదితరులు విద్యార్థులకు రాగిజావ పంపిణీచేసి, దీనియొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు థ్యాంక్యూ మామా అంటూ సిఎం జగన్‌ను ఉద్దేశించి నినాదాలుచేసారు. అలాగే శింగవరం ప్రాథమికపాఠశాలలో తహశీల్దార్ తిరుమలరావు, సర్పంచ్ సత్యనారాయణదొర విద్యార్థులకు రాగిజావ అందించారు. విద్యార్థుల ఆరోగ్యపరిరక్షణకు ఈ గోరుముద్ద కార్యక్రమం ఎంతోఉపకరిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రత్యేక 'ఆధార్' క్యాంపుతో తప్పులను సరిచేసుకోండి

## వెంగలపాలెం 'ఆధార్ క్యాంపు' ప్రారంభంలో సిఐ స్వామినాయుడు

కొయ్యూరు, మార్చి 21, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలు, ఇతర బ్యాంకు లావాదేవీలతో అనుసంధానంగల ఆధార్‌లోని తప్పులను సరిచేసుకునేందుకు ఆధార్ క్యాంపును వినియోగించుకోవాలని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు సూచించారు. మంగళవారం మండలంలోని వెంగలపాలెంలో సర్పంచ్ జడబంద రత్నకుమారి ఆధ్వర్యంలో ప్రత్యేకఆధార్ క్యాంపు ఏర్పాటుచేశారు. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐ మాట్లాడుతూ ఆధార్‌లో తప్పులు,పొరపాట్లు, అక్షరదోషాలు దొర్లడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి క్యాంపులను సద్వినియోగపర్చుకోవాలన్నారు. సర్పంచ్ రత్నకుమారి మాట్లాడుతూ ఆధార్ అప్‌డేట్, ఫోన్‌నెంబర్‌లింక్, అక్షరదోషాల సవరణలు చేయించుకునేందుకు ప్రత్యేక ఆధారక్యాంపును వినియోగించుకోవాలని సూచించారు. ఆధార్‌లో తప్పులు దొర్లడంతో ప్రభుత్వపథకాలు పొందలేంలో తీవ్రజాప్యం జరుగుతుందని, ఒక్కోసారి అనర్హులుగా మిగిలిపోవాల్సి వస్తుందని, కావున ఈ క్యాంపుతో సరిచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు కొండబాబు, రాంబాబు, సింహాచలం, జోగిరాజు, సత్యవతి, వెంకటేశ్వర్లు, వైసిపినేతలు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కొత్త అమావాస్య ప్రత్యేక పూజలు

గాజువాక, మార్చి21, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో కొత్త అమావాస్య సందర్భంగా నూకాలమ్మ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమా నికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం(జగన్) పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ప్రజలంతా ఆయురారోగ్య అయిష్వైర్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నామన్నారు. కార్యక్రమంలో సింహాద్రి ఇండస్ట్రీస్ అధినేత సిగిలిపల్లి రవి, డీవీ అప్పారావు, దానయ్య, సిరసపల్లి బాబూరావు, సూరిశెట్టి పెంటారావు, వెంకట్, వెంకటసత్యం, పోలారావు, బి.సోమునాయుడు, వైసీపీ నాయకులు దుగ్గపు దానప్పలు, ప్రగడ వేణుబాబు, ఆడారి శ్రీను, ప్రగడ దానయ్య, మళ్ల రాము, గణేష్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ పంపిణీ



గాజువాక, మార్చి21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పధకము, గోరుముద్దలో భాగంగా నేటి నుంచి రాగి జావ ప్రతీ విద్యాలయంలోనూ ప్రతీ విద్యార్ధికి ఉదయం పూట పోషకాలతో కూడిన రాగిజావ ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని, విద్యార్థులు ఆరోగ్య రిత్యాశ్రద్ద తీసుకొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలని 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ తెలిపారు. మంగళవారం వార్డు పరిధిలోని ప్రకాశ్‌నగర్ హైస్కూల్‌లో పిల్లలకు రాగిజావ పంపినీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డు వైసీపీ ఇంచార్జి సత్యనారాయణ, కొల్లు నూకరెడ్డి, చట్టి నూకరాజు, బాలు, విజయ్, స్వప్న, నాయకులు పాల్గొన్నారు.

# 58వ వార్డులో విద్యార్థులకు రాగిజావ పంపిణీ

గాజువాక, మార్చి21, ప్రభాతవార్త.



శ్రీహరిపురం ఉన్నత పాఠశాల నందు జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాగిజావ పంపిణీ కార్పొరేటర్ గులవిందల లావణ్య చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు అత్యంత పోషకాలు కలిగి రాగిమాల్ట్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు గులవిందల కృష్ణ, ప్రధానో పాధ్యాయురాలు కె.లక్ష్మీ, సీనియర్ ఉపాధ్యాయులు ప్రకాశ్, ఎం.కృష్ణవేణి, ఆర్.రవీంద్ర, పీడీఎం మంగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రామారావు, కోట కృష్ణ పాల్గొన్నారు.

# నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ గోవిందరెడ్డి



గాజువాక, మార్చి21, ప్రభాతవార్త

నూకాలమ్మ పండగ సందర్భంగా కాపు తుంగ్లాం గ్రామంలో ఉన్న నూకాలమ్మ అమ్మవారిని వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, కాకి సునీత దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఉన్న పెద్దలు, మహిళలు, భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గుండు రామారావు, రాపర్తి రామకృష్ణ, అనిల్‌కుమార్, కర్రి అప్పారావు, గోపిశెట్టి సురేష్, కృష్ణ, విరోతు చిన్న, వరహాలు, సంజయ్‌గౌడ్, సలాది అచ్చిబాబు, విరోతు అప్పారావు, మజ్జి రాజు, గంతకురి ప్రసాద్‌రావు, విరోతు భవానిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 69వ వార్డులో రాగిజావ పంపిణీ

గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త



జగనన్న గోరుముద్ద పధకంలో మరో పోషకాహారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలనే మంచి మనస్సుతో నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట రాగిజావ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారని వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాతయ్యపాలెం, హరిజగనజగ్గయ్యపాలెం ప్రాంతాల్లో పాఠశాలల పిల్లలకు రాగిజావను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీనూకాంబికా అమ్మవారిని దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త

కొత్త అమావాస్య పర్వదినం సందర్భంగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీనూకాంబికా అమ్మవారిని మంత్రి గుడివాడ అమర్నాధ్ దర్శించుకుని, అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపిపి గొర్లె సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు శ్రీఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ఉగాది ఆధ్యాత్మిక సేవా పురస్కారాలు నేడు

పాడేరు, మార్చి 21, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం వద్ద శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది-2023 తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా ఆధ్యాత్మిక సేవా పురష్కరాలను ఆధ్యాత్మిక సేవా బృంధం సహకారంతో నిర్వహించనున్నామని పాడేరు శ్రీ ఉమానీలకం ఠేశ్వరస్వామి ఆలయం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు పేర్కొన్నారు. అధ్యాత్మిక సేవా పురష్కారాల కార్యక్రమం 22వతేదీ ఉగాది సాయంత్రం ఐదు గంటల నుంచి 7.30 నిమిషాల వరకూ నిర్వహించనున్నామని సింహాచలంనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుసంప్రదాయ దుస్తులతో కుటుంబ సమేతంగా హాజరుకావాలని ఆయన కోరారు. ఉగాది పురష్కారాల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన, వేధపండితుల చేత పంచాగ శ్రవణం, అధ్యాత్మిక సేవాపురష్కరాలు అవార్డు గ్రహితలకు, అలాగే వేదపండితులకు సత్కారం, చిన్నారులచే నృత్య ప్రదర్శన, ఉగాది పచ్చడి ప్రసాదం పంపిణీ తదితర కార్యక్రమాలు ఉగాది సందర్భంగా శ్రీ ఉమానీలకరంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నామని కావునా పట్టణ ప్రజలు వ్యాపారులు, భక్తులు అన్ని రంగాల ప్రజలు విధిగా హాజరై ఉగాది పర్వదినవేడుకలను విజయవంతం చేయాలని ఆలయం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు కోరారు.

# ఉపాధిహామీ వేతనదారుల సంఖ్యను పెంచాలి : ఏపిఓ సురేష్‌కుమార్



రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ కార్యాలయంలో ఏపిఓ సురేష్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ వేతనదారుల సంఖ్యను పెంచాలని, 100 రోజులు పనిదినాలు పూర్తి అవ్వాలని, కనీస దినసరి వేతనం రూ. 257లు వచ్చేలా పనిని కల్పించాలని సిబ్బందికి సూచించారు. నూతనంగా జీడిమామిడి తోటలు సాగు చేయనున్న రైతులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, పెంటన్నదొర, లక్ష్మమ్మ, బిఎఫ్‌టిలు లోవ కుమారి, తులసి తేజస్విని, రాజబాబు, దుర్గాశ్రీను, కంప్యూటర్ ఆపురేటర్లు వీరారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ప్రభుత్వ చర్యలను ఖండించండి

## ఎ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు ఐ.వి.రమణ



రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాతవార్త

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించా లంటూ చలో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో నిర్భందం, అరెస్టులు, గృహ నిర్భందాలు వంటి చర్యలపై ప్రజాస్వామిక వాధులు, ప్రజాసంఘాలు ఖండించాలని అఖిల భారత రైతు కూలీసంఘం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వి.రమణ అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో మంగళవారం ఐ.వి.రమణ మాట్లాడుతూ 20న విజయవాడ వెళ్తున్న అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మద్యాహ్నా భోజన కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మహాధర్నాను విఛ్చిన్నం చేయడం దారుణమని అన్నారు. మూడు ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానాలను కోల్పోవడంతో ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, అచ్చయ్యదొర, లక్ష్మీనారాయణ, రమణ, పొట్టమ్మ, సత్యవతి, చంద్రమ్మ పాల్గొన్నారు.

# నూకాలమ్మ ఆలయానికి భారీఎత్తున విచ్చేసిన భక్తులు

పాయకరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త



కొత్తఅమావాస్య సంధర్భంగా స్థానిక నూకాలమ్మ తోటలో గల నూకాలమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పెద్దఎత్తున భక్తులు గ్రామదేవత నూకాలమ్మను దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు నారపురెడ్డిపద్మ, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు పోటెత్తడంతో క్యూలైన్ల ద్వారా అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లాగ్రంధలయ సంస్థ మాజీచైర్మన్ తోట నగేష్‌తో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# నూకాలమ్మ ఆలయం వద్ద భక్తులకు పులిహోర పంపిణీ



## వార్డు సభ్యులు పెంకేగోవిందు

పాయకరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త

కొత్తఅమావాస్య సంధర్భంగా స్థానిక నూకాలమ్మ గుడివద్దకు విచ్చేసిన భక్తులకు పట్టణ మేజర్ పంచాయితీ 3వ వార్డు సభ్యులు పెంకేగోవిందు ఆధ్వర్యంలో జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోట నగేష్‌తో పాటుగా మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్ తదితరుల చేతులమీదుగా భక్తులకు పులిహోర, బూందీస్వీట్లు పంపిణీ ప్రారంభించారు. కొత్తఅమావాస్య సంధర్భంగా నూకాలమ్మను దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు విచ్చేశారు. వీరందరికీ 3వ వార్డుసభ్యులు పెంకేగోవిందు తనసొంత ఖర్చులతో పులిహోర, బూందీస్వీట్లు చేయించి భక్తులకు పంపిణీచేసారు. గత దశాబ్ధకాలం క్రితంనుంచి ఆనవాయితీగా గోవిందు నూకాలమ్మ భక్తులకు ప్రసాదం అందచేస్తున్నారు. భక్తులకు పులిహోర పంపిణీ చేయడంపై జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోటనగేష్, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్ వీరంతా గోవింద్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నూకాంబికా యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగపంపిణీ చేసారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వైసిపి నాయకులు జగతాశ్రీను, ధనిశెట్టి బుజ్జి వీరితో పాటు మామిడివెంకటేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ వినయ్‌కుమార్, సర్వేయర్ దినేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

## పంచాయితీ విస్తరణాధికారి చంద్రశేఖర్

పాయకరావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త



గ్రామాలను అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని పాయకరావుపేట మండల పంచాయితీ విస్తరణాధికారి చంద్రశేఖర్ తెలియజేశారు. మంగళవారం మండలంలోని సత్యవరం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఈ సంధర్భంగా జరిగిన ప్రత్యేకసమావేశంలో ఇఒపిఆర్‌డి చంద్రశేఖర్ మాట్లాడారు. గ్రామపంచాయితీలో వందకు వందశాతం ఇంటిపన్నులు త్వరితగతిన సకాలంలో వసూళ్ళుచేయాలని, జగనన్న స్వచ్ఛ సంకల్పంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. గ్రామాల్లో పర్యటించి శానిటేషన్ లోపాలపై వెంటనే పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్, సెక్రటరీలకు సూచించారు. ప్రతిరోజూ ఏపీఎఫ్ఆర్ఎస్ హాజరు వేయడం అలాగే స్పందనలో వచ్చే పిటీషన్‌లు సక్రమమైన రీతిలో సమస్య పరిష్కారం పట్ల చర్చించారు. చెత్తనుండి సంపదతయారుచేసే కేంద్రాలను పరిశీలించారు. చెత్తనుండి సంపదకేంద్రాలలో వర్మీకంఫోస్టు తయారుచేసేందుకు ఈ అలాగే తయారుచేసిన వర్మీకంఫోస్టును రైతులకు విక్రయించే విషయంపై సెక్రటరీలను ఇఒపిఆర్‌డి చంద్రశేఖర్ ఆదేశించారు.

# సృష్టిఅంతా శివమయమే

## హిందువులు ఎంతో భక్తిభావంతో పూజించే
## పరబ్రహ్మస్వరూపం శివుడే : శివభక్తాగ్రేసరులు సత్యనారాయణ

పాయకరావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త



సృష్టి అంతా శివమయమేనని శివుని భక్తిశ్రద్దలతో ఆరాధించడం వలన మనశ్శాంతి కలుగుతుందని అలాగే ద్వాదశజ్యోతిర్లింగాలను భక్తులు దర్శించుకోవడం వల్ల జన్మతరిస్తుందని శివభక్తపరాయణులు పల్నాడు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఈసంధర్భంగా సత్యనారాయణ తెలియచేస్తూ హిందువులు ఎంతో భక్తిభావంతో పూజించే పరబ్రహ్మస్వరూపం శివునిగా తెలిపారు. శివభక్తులు శివుని ఆరాధించడంలో తన్మయత్వం చెందుతారని అన్నారు. శివుడు మూర్తిరూపంలో కంటే లింగరూపంలోనే భక్తులతో విశేషంగా పూజలు అందుకుంటున్నట్లు తెలిపారు. ఓంనమ:శివాయ అనేశివపంచాక్షరీ మంత్రం భక్తులు అనునిత్యం మదిలో నామస్మరణ చేయడం వలన అటువంటి వారికి శివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో తొలిజ్యోతిర్లింగం ప్రభాస్‌పట్నం గుజరాత్ రాష్ట్రంలో సోమనాధ్ ఆలయంలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం మల్లిఖార్జునుడు, ఉజ్జయినీ మధ్యప్రదేశ్‌లో మహాకాళేశ్వర్, మధ్యప్రదేశ్‌లో ఓంకారేశ్వర్, జార్ఖండ్‌లో బైద్యనాద్, మహారాష్ట్రలో భీమశంకర్, తమిళనాడు రామేశ్వర ంలో రామేశ్వర్, ద్వారకావనక్షేత్రం గుజరాత్‌లో నాగేశ్వర్, ఉత్తరప్రదేశ్ వారణాశిలో కాశీవిశ్వనాధ్, నాసిక్‌లో త్రయంభకేశ్వర్, ఉత్తరాఖండ్‌లో కేధార్‌నాద్, మహారాష్ట్రలో ఘృష్ణేశ్వర్‌వంటి విశిష్టమైన జ్యోతిర్లింగాలపేరుతో ద్వాదశజ్యోతిర్లింగాలు ఉన్నట్లు తెలిపారు. అతిపురాతన కాలం నుంచి భక్తులచే ద్వాదశజ్యోతిర్లింగాలు భక్తులచే విశేషంగా పూజలు అందుకుంటున్నట్లు అన్నారు. తాను ఇప్పటికి 12సార్లు శివమాలధరించానని, కాశీక్షేత్రం 16సార్లు, శ్రీశైలం 8మార్లు వెళ్ళి దర్శించు కోవడం జరిగిందన్నారు. ద్వాదశజ్యోతిర్లింగాలలో నేటికి 9 జ్యోతిర్లిం గాలను శివానుగ్రహంతో దర్శించడం జరిగిందని ఇంకా ఉన్న మూడు జ్యోతిర్లింగాలను దర్శించుకోనున్నట్లు శివభక్తాగ్రేసరులు పల్నాడుసత్యనారాయణ తెలియజేశారు.

# నాటుసారాపై జరిపిన దాడుల్లో 3700 లీటర్లు పులుపు ధ్వంసం

## 2 లీటర్లు ఐడి స్వాధీనంతో పాటుగా ఒకరి అరెస్టు



## సిఐ తేజో వెంకటకుమార్

పాయకరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త

గత మూడు రోజుల పాటు ఏకదాటిగా నాటుసారా తయారీపై జరిపిన దాడుల్లో 3700 లీటర్లు వాష్ ద్వంసంతో పాటుగా 2 లీటర్లు ఐడి స్వాధీనం చేసుకుని ఒకవ్యక్తిని అరెస్టుచేసినట్లు ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేసారు. మంగళవారం ఈ సంధర్భంగా సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేస్తూ పాయకరావుపేట, మండలంలో రాజవరం, నక్కపల్లి మండలంలో చినతీనార్ల ఈ మూడుగ్రామాలలో నాటుసారా తయారీలపై దాడులు నిర్వహించి 3700 లీటర్లు సారా తయారీకి వినియోగించే పులుపును గుర్తించి ధ్వంసం చేసినట్లు చెప్పారు. మండలంలో గుంటపల్లి గ్రామంలో 2 లీటర్లు ఐడి స్వాధీనం చేసుకుని ఒకవ్యక్తిని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసినట్టు సిఐ తేజో వెంకటకుమార్ తెలియజేశారు.

# అక్కిరెడ్డిపాలెం పాఠశాలలో రాగిజావ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త



జగనన్న గోరుముద్ద పథకంలో మరో పోషకాహారంలో భాగంఅ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలనే మంచి మనస్సుతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట రాగిజావ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసారని ఎమ్మెల్యే తిప్పల ఆనగిరెడ్డి తెలిపారు. అక్కిరెడ్డిపాలెం పాఠశాలలో ఆయన చేతుల మీదుగా పంపిణీ జరిగింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన కెఎన్‌ఆర్



గాజువాక, మార్చి 21, ప్రభాతవార్త

గాజువాక నడుపూరు నూకాంభిక అమ్మవారి ఆలయంలో కొత్త అమావాస్య సందర్భంగా బిజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కర్ణంరెడ్డి నర్సింగరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శ్రీ శుభకృత నామ ఉగాది సందర్భంగా లోక కళ్యాణార్థం ఆలయ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారని అన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం కమిటీ పెద్దలు నరసింగరావుని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సియ్యాద్రి అప్పలరాజు, ఇందల ఈశ్వరరావు, రౌతు గోవిందు, బొడ్డు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించిన పోలీస్‌లను సస్పెండ్ చేయాలి

జగదాంబ, మార్చి 21,ప్రభాతవార్త



విజయవాడ భవానీనగర్‌లో తనకుమార్తెను రేప్ చేసిన సంఘటనలో తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించి, తప్పుడు కేసులు పెట్టిన పోలీస్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని విశాఖజిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు తమ విధులను బాయ్‌కాట్ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్, పలకాశ్రీరామ్మూర్తి, సనపల మురళీకృష్ణ మాట్లాడుతూ న్యాయంను పరిరక్షించాల్సిన న్యాయవాదులకే ఇటువంటి సంఘటనలు జరిగితే ఇక సమాజం ఎటువైపు వెళ్తుందని ఆవేదనను వ్యక్తం చేసారు.రాజ్యాంగంను ఉల్లంఘించిన పోలీస్‌లను కఠినంగా శిక్షించి సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేసారు. అంతేకాకుండా సంఘటనకు భాధ్యులైన పోలీస్‌లు విశాఖజిల్లా బార్ అసోసియేషన్‌కు వచ్చి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కోర్టుల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కె.వి.రాజశేఖర్, కార్యదర్శి పైలా శ్రీనివాస్,అధ్యక్షుడు చింతపల్లిరాంబాబు, మాజీ కార్యదర్శి సాయిబాబా, జనపరెడ్డి, శివకుమార్,సనపల మురళీమోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాగిజావతో ఆరోగ్యం మరింత మెరుగు

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి 21,ప్రభాతవార్త



ఈరోజు నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేసే రాగిజావ బాలికల ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుందనిజిల్లా కలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి తెలిపారు. జగనన్న గోరుముద్దలో భాగంగా బడిపిల్లలకు రాగిజావ పంపిణి కార్యక్రమాన్ని మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి పై వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. విద్యార్థులనుద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశానిచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేసారు. ఆయన మాట్లాడుతూ రాగిజావాలో ప్రోటీనుల, ఐరన్, కాల్షియం, కొద్దిగా కొవ్వుఓ పాటు మంచి శక్తి ఉంటుందని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగడానికి జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అధిక పోషకాలున్న రాగిజావ పంపిణి ఎంతోమంచి కార్యక్రమం అన్నారు. ముఖ్యంగా బాలికల్లో రక్తహీనంత నివారణకు దోహదపడుతుందన్నారు.దీని ద్వారా జిల్లాలో 1435 పాఠశాలల్లో ఒకలక్షా 24 వేల 747 మంది విద్యార్థులు లబ్దిపొందుతున్నారన్నారు. రోజుమార్చిరోజున రాగిజావ పంపిణీకి ప్రభుత్వం ప్రతినెల రూ.2.8కోట్ల నిధులు వెచ్చించనుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహిస్తామన్నారు.

# రీసర్వేపై అవగాహన కల్గించాలి

## జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



అనకాపల్లి, మార్చి 21,ప్రభాతవార్త

మండలంలో జరుగు తున్న జగనన్న భూహక్కు భూరక్ష రీ సర్వే మూలంగా రైతులకు జరిగే మేలును గురించి వారికి అవగాహన కల్గించాలని జాయంట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. ఆమె మంగళారం మండలంలోని పాటిపల్లిగ్రామంలో జరుగుతున్న సర్వేక్షేత్ర తనిఖీ చేసారు.సర్వే ఎలా జరుగుతున్నది , ఏమైనా సమస్యలు ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెల్సుకున్నారు. వేగంగా ఖశ్చితంగా సర్వేపనులు నిర వ్రహించాలని అధికారులను ఆదేశించారు. సకాలంఒ సర్వే పనులు పూర్తిచేయాలన్నారు. విధి నిర్వహణ సక్రమంగా చేయాలని సచివాలయ సర్వేయర్‌ను మందలించారు. ఈ కార్యక్రమంలో సర్వే డిప్యూటీ తహశీల్దార్ చిన్నయ్య పడాల్,ఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ

అనకాపల్లి, మార్చి 21, ప్రభాతవార్త



కొత్త అమావాస్య పర్వదినం సందర్భంగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీనూకాంబికా అమ్మవారిని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకుని, అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం రాకాసి వీధిలో గల శ్రీనూకాంబికా అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, బిఎస్ఎంకె జోగినాయుడు,కోటిని బాలాజీ, బొలిశెట్టి శ్రీనివాసరావు, సోలారపుత్రినాధ్, శంకర్ల పద్మలత, సబ్బవరపు గణేష్, తలారి లక్ష్మీప్రసాద్, సూరి సతీష్,సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన కేంద్ర కమిటీ సభ్యులు



పరవాడ, మార్చి 21, ప్రభాతవార్త

జాతీయ ఉపాది హామీ పథకంతో చేపట్టె పనుల్లో ఆవినీతి లేకుండా పూర్తి పారదర్శకతతో చేపట్టాలని ఉపాది నిధులతో చేపట్టిన పనుల తనిఖీ సందర్భంగా కే oద్ర కమిటి సభ్యులు అన్నారు. మంగళవారం జాతీయ ఉపాది హాయి పథకం నిధులు ఖర్చు తీరును దేశస్థాయిలో పనుల తీరు, నిధుల ఖర్చు ను పరిశీలించిడానికి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు పరవాడ మండలంలో నిధుల ఖర్చు తీరును పరిశీలించారు. కేంద్ర కమిటీ సభ్యులు వెంట అనకాపల్లి జిల్లా డ్వామా పిడి సందీప్ వెంట రాగా పరవాడ మండలంలో కలపాక, భరిణికం పంచాయితీల్లో చెరువులు, సచివాలయ భవన నిర్మాణం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా 2018-19 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు జాతీయ ఉపాది హామి పథకం నిధులతో చేపట్టిన పనులు, వాటి రికార్డులను వారు ఎంపిక చేసుకుని వాటిని క్షేత్ర స్థాయిలో కేంద్ర కమిటి సభ్యులు పరిశీలించారు.కేంద్ర కమిటీ సభ్యులు హెచ్‌కె ముఖర్జి, సనత్‌భోష్,జెకె భాటియా, తదితరతో ఏర్పడిన కమిటి సభ్యులు పర్యటనలో ఎండిఓ హేమసుందరరావు,మండల పరిషత్ ఇంజనీర్ గండి రామారావు, జాతీయ ఉపాధి హామి పథకం ఉద్యోగులు, పాల్గొనగా కలపాకలో సర్పంచ్ బొండా కనకారావు, భరిణికం సర్పంచ్ పూజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల్లో అట్టహాసంగా ప్రారంభమైన రాగిజావ పథకం

పరవాడ, మార్చి 21, ప్రభాతవార్త



పాఠశాల స్థాయిలో విద్యార్థులు ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి జగనన్న మంచి పథకం ప్రదేశపెట్టారని ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులకు రాగి జావ అందించె కార్యక్రమంలో భాగంగా బాలికల పాఠశాల్లో జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థునులకు రాగి జావ ప oపిణీ చేసారు. ఈకార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు,ఎంఇఓ సునీత, పాఠశాల ఉపాధ్యాయులువైసిపి నాయకులు బండారు రామారావు, రెడ్డి శ్రీనువాసరావు, పైల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### ముత్యాలమ్మపాలెంలో..

జగన్న గోను ముద్దలో భాగంగా విద్యార్థులకు అరోగ్యం కోసం రాగి జావ పథకం ప్రదేశపెట్టడం షంతోషకరమని ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయాల సుజాత ముత్యాలు అన్నారు. ముత్యాలమ్మపాలెం పాఠశాల్లో జరిగిన విద్యార్థులకు రాగి జావ పథకంను సర్పంచ్ సుజాత ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకురాగి జావ అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ చాంభర్ ఉపాద్యక్షులు చింతకాయల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

### పరవాడ బిసి కాలనీలో..

పాఠశాల వ్యవస్థాపక ఛైర్‌మేన్ పైల అప్పారావు ఆద్వర్యంలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగి జావ అందించె కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు, కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి ఎప్పుడు కూడా రియల్ హీరో

5వ పేజీ తరువాయి

సమస్యను పరిష్కరించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గం సమస్యలను సీఎం దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్ళారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ అందజేత

మాడుగుల, మార్చి 21 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల దేవరాపల్లి మండలం తారువ గ్రామానికి చెందిన రాయపురెడ్డి జన్మయ్య కుమారుడు సూరిబాబు (సురేష్) గతనెల 11న స్టీల్‌ప్లాంట్‌లో అగ్ని ప్రమాదానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులలో ఉండడంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఇందు నిమిత్తం అయిన ఖర్చును విరాలతో సహా సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించి ప్రత్యేక చొరవతో సీఎం జగన్ దృష్టికి తీసుకొళ్లి ఈమేరకు సూరిబాబుకి వైద్యానికి అయిన 10 లక్షల రూపాయల పూర్తి నగదు మంజూరు చేశారు. ఈ చెక్‌ను సదరు కుటుంబ సభ్యులకు ఉప ముఖ్యమంత్రి తారువలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు.

# స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు జైలుకు వెళ్లడం ఖాయం

5వ పేజీ తరువాయి

తీస్తున్నాయని మంత్రి అమర్నాధ్ తెలిపారు. ఈ కేసులో ఇప ్పటికే 10 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బాబు ప్రభుత ్వంలో సీమెన్ ్స సంస్థ ఒప్పందం కుదుర్చుకుందా అఏదా అన్న విషయమై దర్యాప్తు సంస్థలు ఆరా తీయగా అటువంటి ఒప్పందం ఏమి తాము కుదిర్చుకోలేదని సీమెన్స్ యాజమాన్యం 2021 మార్చిలోనే లిఖిత పూర్వకంగా తెలియజేసిందని మంత్రి వివరించారు. దీనికి సంబంధించి చంద్రబాబు ప్రభుత్వంతో సీమెన్స్ సంస్థలోని ఒక అధికారి ఈ ఒప్పంద పత్రాలపై సంతకం చేసినట్లు చంద్రబాబు ప్రభుత్వం పత్రాలపై సంతకం చేసినట్టు మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఏలేరు నుంచి హైటెక్ సిటీ టు అమరావతి వరకు చంద్రబాబు హస్తం ఉందని తేలిందని ఆయన అన్నారు. యువతకు నైపుణా ్యభివృద్ధి లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి స్థానంలో ఉన ్న చంద్రబాబునాయుడు ఆ పని చేయకుండా యువతకు అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు బుక్కాడని అమర్నాథ్ అన్నారు. యువతకు ఉన్న అవకాశాలను కాలరాయటమే కాకుండా వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాడని దీన్ని రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యంగా యువకులు గమనించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. కాగా జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత స్కిల్ డెవలప్మెంట్ లో యువతకు శిక్షణ ఇచ్చేందుకు 192 హబ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటికే 90వేల మందికి శిక్షణ ఇప్పించామని ఇందులో 72.5 శాతం మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించామని మంత్రి తెలియజేశారు. దీనిని 90శాతం వరకు తీసుకువెళ ్లడానికి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అని చెప్పారు. ఓటమిని సమీక్షిస్తాం ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను సమీక్షిస్తామని మంత్రి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.తమ ప్రభుత్వం ఈ సెక్టరును ఎందుకు మెప్పించలేక పోయిందన్న కారణాలపై కూడా చర్చిస్తామని చెప్పారు. భారత్ కెనా ్య దేశాల మధ్య పలుసార్లు క్రికెట్ మ్యాచ్ లు జరిగాయి. వీటిలో తరచూ భారత్ జట్టు విజయం సాధించింది. ఎప్పడో ఒకసారి కెన్యా చేతిలో భారత్ ఒకసారి కెన్యా చేతిలో భారత్ ఓడిపోతే భారత్‌జట్టు బలమైనది కాదని చెప్పలేము అలాగే మరుస విజయాలను తమ ఖాతాలో వేసుకుంటున్న వైసీపీ ఈ ఒక ఎన్నికల్లో ఓడినంత మాత్రాన బలహీన పడిందనుకోవడం అవివేకమని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. 2024లో జరిగే సాధారణ ఎన్నికల్లో వైయస్సర్ ఆర్సీపీ విజయఢంక మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# యువగళం పాదయాత్రలో పాల్గొన్న గంటా, బండారు

5వ పేజీ తరువాయి

జిల్లా కదిరికి చేరుకున్న నేపథ్యంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, బొంపా కృష్ణ తదితరులు పాల్గొని లోకేష్‌కి పుష్పగుచ్ఛం ఇచ్చి సంఘీభావం తెలిపారు.

# పీఎం పథకం... మాకేంటి సంబంధం

5వ పేజీ తరువాయి

నుంచి పిఎం కిసాన్ ఆర్థికసాయం కోసం రైతులు కాళ్లరిగేలా గ్రామసచివాలయాలు, వ్యవసాయ కార్యాలయాలు, మీసేవల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి ఒక సారి రైతులకు రు.7,700లు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పథకంలో ఎక్కువ మంది రైతులు లబ్ధిపొందడమేకాకుండా సకాలంలో ఆర్థిక సహాయాన్ని అందుకుంటున్నారు. రైతు భరోసా పథకంలో ఆర్థిక సహాయం అందని రైతుల సమస్యలను సచివాలయ, వ్యవసాయశాఖ సిబ్బంది పరిష్కరిస్తున్నారు. గ్రామ, సచివాలయ వాలంటీర్లు రైతుభరోసా పథకానికి సంబంధించి బాధ్యతాయుతంగా వ్యవరిస్తున్నారు. పిఎం కిసాన్ పథకం విషయంలో మాత్రం తమకెందుకులే అన్నట్లు అన్నదాతలను పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పిఎం కిసాన్‌కు దరఖాస్తుచేసుకున్నలబ్దిదార్లకు పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం అందడంలేదు. పిఎం కిసాన్ పథకం ద్వారా అర్హత ఉన్న అన్నదాతలకు ఏడాదికి 3సార్లురు.2వేల చొప్పున 6వేల రూపాయలు ఆయా రైతుల అకౌంట్‌లకు జమ చేసా ్తమని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 13 పర్యాయాలు పిఎం కిసాన్ ఆర్థికసహాయాన్ని అందించినట్టు ప్రభుత్వ చెబుతోంది. వాస్తవానికి కొద్ది మంది రైతుల మాత్రమే పిఎం కిసాన్ ద్వారా 13 పర్యాయాలు పొందారన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు పూర్తిసాయిలో ఆర్థికసహాయం పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. పిఎం కిసాన్ లబ్దిదార్లఇక్కట్లను పట్టించుకునే వారే కరవయ్యారు. వేలాది మంది రైతులు పిఎం కిసాన్ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. పిఎంపథకంలో ఆర్థిక సహాయం అందడంలేదన్న అన్నదాతలకు స్థానిక అధికార యంత్రాంగం సరైన సమాధానం చెప్పడంలేదు. పదేపదే కార్యాలయాలకు వెళ్తున్న అన్నదాతలపై అధికారులు చిరాకు పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పిఎం పథకం మాకేంటి సంబందంఅన్నట్టు స్థానిక అధికారులు వ్యవరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకటి రెండు పర్యాయాలు ఆర్థిక సహాయం అందుకున్న రైతులు ఆ తర్వాత ఈ పథకం నుంచి ఆర్థిక సహాయం అందలేదన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కెవైసీ ఇక్కట్లు....

వాస్తవానికి ప్రతీ ఏడాది అర్హులైన అన్నదాతలకు పిఎం కిసాన్ పథకం ద్వారా లబ్దికల్పించడానికి కెవైసీ అమలులోకి తీసుకువచ్చింది. ఈ పథకంలో లబ్దిపొందుతున్న రైతులు ప్రతీ ఏడాది పిఎంకిసాన్ వెబ్‌సైట్‌ద్వారా కెవైసీ ధృవీకరించుకోవలసిఉంది. ఈమేరకు ఆధార్ నెంబరుకు లింకైన మొబైల్‌కు ఓటీపీ, వేలిముద్రలద్వారా కెవైసీ చేయిచుకుంటున్నారు. ప్రతీ ఏడాది కెవైసీ చేయించుకున్న రైతులకు కూడా ఆర్థిక అందడంలేదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దరఖాస్తున్న రైతులకు కెవైసీ ఇబ్బందులు ఉండగా పీఎం కిసాన్ వెబ్‌సైట్ సక్రమంగా పనిచేయకపోవడంతో కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అన్నదాతలకు అవకాశం లేకుండాపోయింది.

# ముత్తంశెట్టి చేతుల మీదుగా విద్యార్థులకు రాగి జావ

5వ పేజీ తరువాయి

జావను మాజీ మంత్రి భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా చంద్రంపాలెం హైస్కూల్‌లో విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ బడికి వెళ్లే పిల్లలకు కనీస పౌష్టికాహారం అందించాలనే ఆలోచన గత ప్రభుత్వాలకి లేవని ఎదిగే చిన్నారులకు పౌష్టికాహారం చాలా అవసరమని జగనన్న గోరుముద్ద పేరుతో ఎంతో రుచికరమైన ఆరోగ్య కరమైన నాణ్యమైన పౌష్టికాహారంతో కూడిన రోజుకొక మెనూ తీసుకువచ్చారని అందులో భాగంగా మరో అడుగు వేసి విద్యార్థులకు ఉదయం పూట పోషక విలువలతో కూడిన రాగి జావ అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 44,392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో 37,63,693 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ ఏటా రూ.86 కోట్ల వ్యయంతో రాగి జావ అందించడం జరుగుతుందని నాడు-నేడులో భాగంగా మౌళిక వసతులతో కూడిన విద్యతో పాటు విద్యార్థులకు శారీరక ఆరోగ్యానికి పెద్దపీట వేయాలన్నదే ఆయన ఆకాంక్ష అని విద్యా విధానంలో మనరాష్ట్రం దేశంలో ప్రధమ స్థానంలో ఉందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అవంతి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్‌కుమార్, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు డైరెక్టర్లు జీవీఎంసీ వార్డుల వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# 66వ వార్డులో వేంచేసిన శ్రీ నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య పండుగ

విశాఖపట్నం, మార్చి 21,ప్రభాతవార్త

స్థానిక జీవీఎంసీ 66వ వార్డు పరిధి కణితిరోడ్డు ఇందిరకాలనీలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య సందర్భంగా గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లనిచూపు అందరిపై ఉండాలని అలాగే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్న కమిటీకి అభినందనలు తెలిపారు

# రాష్ట్ర ప్రజలకు బూడి ఉగాది శుభాకాంక్షలు

5వ పేజీ తరువాయి

ఉండాలని, పల్లెలతో పాటు పట్టణాలలో ప్రతీ ఇల్లు కళకళలాడాలని, మన సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శోభకృత్ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆశించారు. ప్రతీ ఒక్కరూ పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

5వ పేజీ తరువాయి

రెడ్డి, మాడుగుల ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం, పంచాయితీ రాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాలనలో మాడుగుల విజయ వర్గం ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ ఉగాదిని కూడా తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు సరిడల్లే విధంగా ఆనందోత్సాహాలతో సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. తెలుగు వారి సంప్రదాయాల ప్రతీక ఉగాదని ఈ సందర్భంగా శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఏడాది అంతా శోచయమానంగా ఉండాలన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా యువత నూతన లక్ష్యాలను ఏర్పరచుకుని వారి ఆలోచనలకు పదునుపెట్టి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని కోరారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. చైత్రమాసంలో వసంత రుతువు ప్రవేశించే రోజైన ఉగాది సకల శుభాలకు నాంది అన్నారు. ఈ ఏడాది కూడా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# వైఎస్సార్ బీమా పథకం కింద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

వైసీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం 11వ వార్డు ఆరిలోవ, బాలాజీనగర్ గ్రామానికి చెందిన గుజరాతి రమేష్ అనే వ్యక్తి మంగళవారం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. వైఎస్సార్ బీమా పథకం కింద మృతుని కుటుంబానికి 10వేల రూపాయలు మట్టి నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ పథకం కింద లక్ష రూపాయలు మృతుని కుటుంబానికి త్వరలో అందజేయనున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ జ్యోస్య, వెల్ఫేర్ సెక్రటరీ వాసంతి, వార్డు సోషల్ మీడియా కన్వీనర్ అగ్ని, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, కనలక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న వంగలపూడి అనిత

5వ పేజీ తరువాయి

కన్వీనర్ మల్ల సురేంద్ర దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు శ్రీనివాసరావు మల్ల సూరిబాబు, ఆళ్ల జగదీష్ బుద్ధ జోగినాయుడు, భానుచంద్ర నంద్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిలేడీ దొంగలకు అరదండాలు

5వ పేజీ తరువాయి

ఎయిర్పోర్ట్ పెందుర్తి పోలీస్ స్టేషన్ల పరిదిలో ఈ తరహానేరాలకు పాల్పడి పోలీసులకు సవాల్ విసిరి తప్పించుకొని తిరుగుతున్న మహిళా దొంగలను నేర విభాగ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం సాయంత్రం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో 6 1/4 తులాల బంగారు ఆభరణాలను సూట్‌కేస్‌లో భద్రపరిచి అనంతరం ఇంటికి తాళం వేసి, తాళం చెవిని షూరాక్ గల షూలో ఉంచి డ్యూటీకి వెళ్లారు. అనంతరం అదేరోజు సాయంత్రం 5.30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి సూట్‌కేస్‌లో చూడగా బంగారు అభరణాలు దొంగిలించబడినట్టు గుర్తించారు. అలాగే సారిపల్లి సత్యనారయణ తల్లి షేక్ హసినాబిలు కూడా ఆటోలో ప్రయాణిస్తున్నాప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు బాగ్ కటింగ్ చేసి ఇద్దరి దగ్గర 5 1/2 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారు. అదేవిధంగా ఈ ఏడాది ఫిబ్రవరి 28న సికింద్రాబాద్‌కు చెందిన జయంతి విజయలక్ష్మి ఆటోలో ప్రయాణం చేస్తుండంగా తన బాగ్‌లో వున్న 8 తులాల బంగారు అభరణాలు దొంగలించబడ్డాయి. ఈమేరకు బాదితులు ఫిర్యాదుల మేరకు ఎయిర్పోర్టు, పెందుర్తి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్రైమ్ డిసిపి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోని దిగి నేరస్తులు న్యూ కరాసకు చెందిన బోండా నాగమణి, మడగల సంధ్యలు గుర్తించారు. నిందితుల నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కిలేడి దొంగలను అరెస్ట్ చేయడంలో చాకచక్యం ప్రదర్శించిన సిబ్బందిని డిసిపి నాగన్న అభినందించారు. ఈ సమావేశంలో క్రైమ్ ఏడిసిపి శ్రావణ్ కుమార్ ఇతర పోలీస్, అధికారులు పాల్గొన్నారు.

# బడిపిల్లలకు ఉదయం పూట రాగిజావ పథకం ప్రారంభించిన దేవన్‌రెడ్డి

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

జగనన్న గోరుముద్ద పథకంలో మరో పోషకాహారంలో భాగంగా రాష్ట టముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలనే మంచి మనసుతో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట రాగిజావ కార్యక్రమంలో భాగంగా గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి పలు వార్డు పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను అందజేశారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య శిబిరం



భీమునిపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

చిప్పాడ దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ప్రతి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించే వార్షిక ఆరోగ్య శిబిరం మంగళవారం టీ.నగరపాలెం పంచాయితీలోని ప్రభుత్వ పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు నిర్వహించారు.ఆర్.తాళ్లవలస ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.మల్లికార్జున్ పంచాయితీ సర్పంచ్ ఛాయా గౌతమి సమక్షంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి అవసరమైన మందులను దివీస్‌చే ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్ చిన్నపిల్లల్లో తరచుగా వస్తున్న అనారోగ్య సమస్యల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు తెలియపరిచారు. అంతేకాకుండా ప్రస్తుతం దేశంలో పెరుగుతున్న హెచ్3ఎన్2 ఇన్ఫ్లూయోంజాకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు. వ్యాధి సమయంలో చేయకూడని పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పల్లా నీలిమ, ఆర్ తాళవలస ఆసుపత్రి సిబ్బంది నాగేశ్వరరావు, రమణ కుమారి దివీస్ అధికారి నాగరాజు, నరసింహారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, సౌదామని తదితరులు పాల్గొన్నారు. హెచ్3ఎన్2 ఇన్ఫ్లూయోంజకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు.

# శాంతి స్వరూపిని శ్రీ నూకాలమ్మ అమ్మవారు : మాజీమంత్రి అప్పలనరసింహారాజు

భీమునిపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



భక్తుల పాలిట కల్పవల్లి, పిలిస్తే పలికే శక్తి స్వరూపిని, చల్లని దీవెనలతో విరజల్లే శాంతమూర్తి భీమిలి ప్రజల ఆరాధ్యదైవం శ్రీ నూకాలమ్మ అమ్మవారు అని తెలుగు దేశం పార్టీ నేత, మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి. అప్పలనరసింహారాజు అన్నారు. భీమిలిలో వెలసిన శ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా అమ్మవారిని అప్పలనరసింహరాజు మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహనాధికారి కీర్తి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు మాజీమంత్రికి స్వాగతం పలికారు. ఈ.ఓ. అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అప్పలనరసింహారాజు మాట్లాడుతూ శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారు ఎంత శాంతమూర్తిగా దర్శనమిస్తారో ఇక్కడ ప్రజలు కూడా అంతటి భక్తి, క్రమ శిక్షణతో ఉంటారని అన్నారు. అందుకే ఏ రాజకీయ నాయకుడు అయినా, అధికారి అయినా తన జీవిత కాలంలో ఈ ప్రాంతంలో ఈ ప్రజలమధ్య కొంత కాలం అయినా పనిచేయాలని కోరుకుంటారని అన్నారు. అదంతా ఇక్కడ అమ్మవారు, ప్రజల మనోభావాలు అలాంటివని అన్నారు. ఈవిధంగా చూసుకుంటే నేను చాలా అదృష్టవంతుడినని అన్నారు. 20 ఏళ్ళు భీమిలి శాసనసభ్యునిగా, మంత్రిగా పనిచేసే సౌభాగ్యం నాకు లభించిందని అన్నారు. ఆతల్లి కటాక్షం అందరికీ కలగాలని అందరూ ఆనందంగా, కుటుంబ సమేతంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, 3వ డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు గండిబోయిన పోలిరాజు, యువ నాయకులు వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో రాగి జావ పంపిణీ కార్యక్రమం ప్రారంభం



మాడుగుల మార్చి 21 ప్రభాతవార్త

పాఠశాల విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించ డమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంపీపీ రామధర్మజ అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు గోరుముద్ద కార్యక్రమం లో భాగంగా స్థానిక ఆర్సిఎం పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రాగి జావా పౌష్టికాహారంతో పాటు విద్యార్థులకు మంచి బలాన్ని చేకూరుస్తుందని చెప్పారు. వారానికి మూడు రోజులపాటు అందించే ఈ రాగి జావను విద్యార్థులు అందరూ పంచుకోవాలని ఉపాధ్యాయులు కూడా ఒక పర్యవేక్షణ జరిపి ప్రతి విద్యార్థికి రాగిజావ అందేటట్టు చూడాలని కోరారు. ఎంఈఓ బి.దేవుడమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి కే.రమణమ్మ, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పార్సల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నూకలమ్మ జాతర

మాడుగుల మార్చి 21 ప్రభాతవార్త



కొత్త అమావాస్య పరిష్కరించుకొని మాడుగులలో గ్రామ దేవత శ్రీ నూకల అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ జాతర సందర్భంగా సోమవారం కొలువు ఏర్పాటు చేసి మంగళవారం ఆలయ కమిటీ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జాతర నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్దఎత్తున ఆలయం చేరుకుని అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తీవ్ర వర్షాభావ కారణంగా అన్నదాన కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సాయంత్రం అమ్మవారు ఆలయం వద్ద కోలాటాలు తప్పుడు గుళ్ళు వంటి వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## శ్రీ నుకాంబికా అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



మాడుగుల, మార్చి 21 ప్రభాతవార్త

కొత్త అమావాస్య సందర్భంగా శ్రీ నుకాంబికా అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం చీకడలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అమ్మవారిని దర్శించుకుని పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జలమే జీవనాధారం.. ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

మాడుగుల, మార్చి 21 ప్రభాతవార్త



జలమే జీవనాధారమని, ప్రతీ నీటి బొట్టును సద్వినియోగ పరచుకోవాలని చోడవరం మండల పరిషత్తు అధికారి శ్యాం సుందర్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామ సచివాలయ ప్రాంగణంలో మంగళవారం గ్రామ సర్పంచ్ భవాని అధ్యక్షతన ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.పి.డి.ఓ. మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో నీటి దినోత్సవం జరుపుకోవడం ద్వారా నీటి విలువ, ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పించడం అవుతుందని తెలిపారు. అదేవిధంగా నీటి ఉపయోగాలు, దుర్వినియోగం వలన నష్టాలు ప్రజలకు, గ్రామస్తులకు వివరిస్తూ వారిచే నీటి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో ముఖ్యంగా మూడు అంశాలు చర్చించి ఆమోదించడం జరిగింది. వాటిలో బహిరంగ మల విసర్జన గ్రామంలో నిషేధించడం జరిగింది కావున ప్రజలంతా సహకరించవలసిందిగా కోరారు. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరుపరచి హరిత రాయబారికి సహకరించవలసిందిగా కోరారు. లక్ష్మీపురం గ్రామం యొక్క స్వచ్ఛతా ప్లానును ప్రజలతో చర్చించి ఆమోదించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ లైట్ హౌస్ ఇనిషియేషన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నందుకు గాను టాటా ట్రస్ట్ విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ టీంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్.ఎం.వాడ్రేవు శేష గిరిరావు, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం., వైస్ సర్పంచ్ గణపతి, ఎంపీటీసీ అబ్బాయి, గ్రామ వాలంటీర్స్, సచివాలయ స్టాఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నూకాంబిక అమ్మవారి జాతర



మాడుగుల మార్చి 21 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం, కె.కోటపాడు మండలం, దాలివలస గ్రామంలో శ్రీ నూకాంబిక అమ్మవారి మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవంలో నూకాంబిక అమ్మవారిని మాడుగుల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తనవంతు సహాయంగా రూ.5వేలు విరాళంగా అందజేశారు. అనకాపల్లి పార్లమెంటు సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు, ఎక్స్ ఎంపీపీ సబ్బవరపు రామునాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇన్చార్జ్ రెడ్డి రాము, క్లస్టర్ ఇన్చార్జ్ లెక్కల మల్లేశ్వరరావు, రామస్వామి, గంగూ నాయుడు నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, శ్రీరాములు, శెట్టి బలిజ సంఘం యువత, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో అన్యాయాన్ని ఎదిరిద్దాం......!

### నేడు అమరవీరుల దినోత్సవం

వి.ఆర్.పురం, మార్చి 22, ప్రభాతవార్త



అన్యాయాన్ని ఎదిరిస్తూ న్యాయపోరాటం చేసేవారు అక్రమార్కులకు శత్రువులుగా మారుతారు. కొన్ని కొన్ని సంఘటనల్లో అక్ర మార్కుల చేతుల్లో న్యాయపోరాటం చేసేవారు అమరులవుతారు. అన్యాయాన్ని ఎదిరించి అసువులు బాసిన అమరులు వీరులుగా కీర్తించబడతారు. అలా చరిత్రలో నిలిచిపోతారు. దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్(23), సుఖ్ దేవ్(24), రాజ్ గురు(23)లు 25ఏళ్ళ యవ్వన ప్రాయం లోనే అసువులు బాసి చరిత్ర పుటలకు ఎక్కారు. పోరాటం అనే పదం పలకాల్సి వస్తే, భగత్‌సింగ్‌ను స్మరించకుండా ఉండలేరు. భగత్ సింగ్ నేటి పాకిస్తాన్ దేశంలోని బంగాలో సెప్టెంబర్ 2,1907సం.లో జన్మించారు. భగత్ సింగ్ పాకిస్తాన్‌లోని లాహోర్ జాతీయ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అక్కడి నుండే భగత్ సింగ్ స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.

**పోరాడేందుకు సోషలిస్టు పార్టీని స్థాపించి......**

పోరాడేందుకే భగత్ సింగ్ సహచర వీరులతో కలిసి సోషలిస్ట్ పార్టీని స్థాపించి, అన్యాయానికి వ్యతిరేకంగా అనేక వీరపోరాటాలు సాగించారు. ఈ క్రమంలోనే 1919 ఏప్రియల్ 13న జరిగిన జలియన్ వాలాబాగ్ మారణకాండ భగత్‌సింగ్‌ను తీవ్రంగా కలచివేసింది. ఆ తరువాత 1928 నవంబర్ 17న జరిగిన లాలా లజ్‌పతి రాయ్ మరణం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లలో ఆవేశం కట్టలు తెంచుకునేలా చేసింది. లాలా లజ్‌పతిరాయ్ మరణానికి కారకుడైన బ్రిటీష్ పోలీస్ జవాన్ శాండర్స్‌ను 1928 డిశంబర్ 17న వీరు కాల్చి చంపారు. 1929 ఏప్రియల్ 8న నేటి లోక్ సభ అయిన ఆనాటి కేంద్ర అసెంబ్లీపై వీరు ముగ్గురు బాంబులు వేసినట్లు అభియోగాలు మోపారు. దీన్ని తీవ్రవాద చర్యగా అభివర్ణించిన బ్రిటీష్ సైన్యం 1931 మార్చి 23 రాత్రి 7గం.లకు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురులను ఉరితీసింది. అడుగడుగున అన్యాయాన్ని ఎదిరించి, న్యాయంకోసం తుదిశ్వాస వరకు పోరాటి, లేత వయస్సులోనే ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్, సుఖ దేవ్, రాజ్ గురు త్యాగమూర్తులు ముగ్గురు పౌరుషం, త్యాగాలకు ప్రతీకగా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆ త్యాగమూర్తుల త్యాగానికి గుర్తుగా మార్చి 23న అమరవీరుల దినంగా పాటిస్తూ ఆ త్యాగమూర్తుల త్యాగాలను దేశ పౌరులు నెమరవేసుకోవటం జరుగుతుంది. నేడు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రభాతవార్త పాఠక దేవుళ్ళకు అందిస్తుంది ఈ ప్రత్యేక కథనం.

## దాతలు.. ఆదుకోండి..

మాధవధార, మార్చి 21 ప్రభాతవార్త



50వ వార్డు తెన్నేటి నగర్ ప్రాంతానికి చెందిన అంపోలు హరీష్ చంద్ర(9) ఆస్టియోడ్ ఆఫ్ టమ అనే ఎముకల వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన తండ్రి అపోలు మాధవరావు దినసరి కూలి పని చేస్తూ జీవిస్తున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన అంపోలు మాధవరావు కుమారునికి ఆపరేషన్‌కు దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇంటర్నేషనల్ రేడియాలజీ ద్వారా ఆపరేషన్ చేయాలని ప్రముఖ ఎముకుల వ్యాధి నిపుణులు డా.భవాని ప్రసాద్ తెలియజేశారని చెప్పారు. ఆపరేషన్ అయ్యే ఖర్చులకు దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నానని ఫోన్ పే నెంబర్ 9393111607, ఎస్‌బిఐ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 30945181783 ద్వారా డబ్బులను పంపించి ఆదుకోవాలని కోరారు.

## నూకాలమ్మ జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన అవంతి కుటుంబం



పీఎం పాలెం, మార్చి 21 ప్రభాతవార్త

మధురవాడ ఆర్‌హెచ్ కోలనీలో పోతిన ప్రసాద్, కొండపల్లి వరలక్ష్మిలు ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన నూకాలమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందుకున్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగి జావ పంపిణీ



దేవీపట్నం, మార్చి 21 ప్రభాతవార్త

జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేయడం జరిగిందని డిఎన్ పాలెం సర్పంచ్ పోసి రత్నారెడ్డి, పాము గండి సర్పంచ్ కోసు బుచ్చన్న దొర తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, డిఎన్ పాలెం గ్రామ పంచాయితీ డిఎన్ పాలెం గ్రామంలోని ఎం.పీ.యూ.పీ పాఠశాలలో జరిగింది. డిఎన్.పాలెం సర్పంచ్ ఎం.పోసి రత్నారెడ్డి, పాముగండి సర్పంచ్ కోసు బుచ్చన్నదొర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు కాల్షియం, ఐరన్ మెగ్నీషియంతో కూడిన రాగి జావా విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. హెచ్ఎం కొమరం వెంకటలక్ష్మి, పి.ఎం.సి చైర్మన్ కోండ్ల చైతన్య, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మిర్తివాడ కృష్ణారెడ్డి, మిర్తివాడ వెంకటరెడ్డి(రాయుడు), కుండ్ల సన్యాసిరెడ్డి, పల్లా కృష్ణార్జున్ పాల్గొన్నారు.

## కుమ్మరపుట్‌లో రూ.10లక్షలతో డ్రైనేజీ నిర్మాణం

### అంచనా పనులను పరిశీలించిన వైఎస్ఆర్సీపీ నేత జల్లిపల్లి మూర్తి

ముంచంగిపుట్టు, మార్చి 21 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయితీ కుమ్మరపుట్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షల మంజూరయ్యాయి. గ్రామ సర్పంచ్ రమేష్ వినతి మేరకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఈ నిధులను జిల్లా పరిషత్ నుంచి విడుదల చేశారు. నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న అంచనా పనులను మంగళవారం వైఎస్ఆర్సీపీ నేత జల్లిపల్లి మూర్తి పరిశీలించారు. ఆ గ్రామంలో మంగళవారం డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదిత అంచనా పనులు స్థానిక సర్పంచ్ రమేష్‌తో కలిసి మూర్తి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. కుమ్మరపుట్‌లో డ్రైనేజీ నిర్మాణం అవసరాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర దృష్టికి సర్పంచ్ రమేష్ తీసుకెళ్లిన నేపథ్యంలో రూ.10లక్షల మంజూరు చేసిన విషయాన్ని వెల్లడించారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని సంక్షేమ పాలనను ఈ ప్రభుత్వంలో చూడగలుగుతున్నామంటే అది కేవలం జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమైందని తెలిపారు. వైఎస్ఆర్సిపి నేతలు దామోదరం, గురువు, సహదేవ్, వాలంటీర్ గుండమ్మ, విఆర్పీ పాధురం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కర్రిముఖిపుట్ ఎంపీ యూపీ పాఠశాలలో రాగి జావ ప్రారంభం



ముంచంగిపుట్టు, మార్చి 21 ప్రభాతవార్త

విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన ఆహారం అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్దల్లో భాగంగా రాగిమాల్ట్ ప్రారంభోత్సవాన్ని అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం కర్రిముఖిపుట్ ఎంపీ యూపీ పాఠశాలలో మంగళవారం ఎంపీపీ అరిసెల సీతమ్మ వైస్ ఎంపీపీలు భాగ్యవతి, సత్యనారాయణ మండల విద్యాశాఖ అధికారి చెల్లయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్దల్లో భాగంగా విద్యార్థులకు రాగి మాల్ట్ అందించడం చాలా ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి చెల్లయ్య మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలలలో నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రాగి మాల్ట్ ప్రారంభోత్సవం జరుగుతుందని, ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని రకాల చర్యలు చేపడతామని అన్నారు. కరిముఖి పుట్ ఎంపీ యూపీ పాఠశాల హైస్కూల్ కాబోతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, స్థానిక సర్పంచ్, సీఆర్పీలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు రాగిజావ

### ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నేతలు

ముంచంగిపుట్టు, మార్చి 21 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల కరీముఖిపుట్టు పంచాయితీ క్రరీముఖిపుట్టు ఎంపీ యుపి పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో నాడు నేడు నిధులను మంజూరు చేసి పాఠశాలలో రూపురేఖలు మార్చి నూతన విద్యా విధానాన్ని అమలు చేసి విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించాలని చదువుకోడానికి పేదరికం అడ్డు రాకూడదని అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, అనేక పథకాలను ప్రవేశపెట్టి పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే దిశగా జగనన్న గోరుముద్ద అనే పథకాన్ని ప్రవేశపెట్టి అందులో భాగంగా వారానికి మూడు రోజులపాటు రాగిజావను అందించాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ చేతుల మీదగా ప్రారంభించి రాగి జావ విద్యార్థులకు అందించారు. ఎంపీపీ సీతమ్మ సర్పంచ్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, భాగ్యవతి, వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, అర్జున్, విద్యాకమిటీ చైర్మన్, గ్రామ సచివాలయ కన్వీనర్ రాంప్రసాద్, దేవ మండల ఎంపీడీవో కిరణ్‌కుమార్ బిఎంఈవో మల్లయ్య పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన నవతరం కోసమే జగనన్న గోరుముద్ద

### జగనన్న గోరుముద్దలో భాగంగా రాగి జావ పంపిణీ కార్యక్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, మార్చి 21 ప్రభాతవార్త

ఏ మనిషి చూసినా వయసుతో సంబంధం లేకుండా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని భవిష్యత్ తరాలు ఇటువంటి సమస్యలను ఎదుర్కొకూడదనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం పని చేస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు అందించే పౌష్టికాహార పథకం జగనన్న గోరుముద్దులో భాగంగా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం విశాఖపట్నం కలెక్టరేట్‌లో ప్రారంభించారు. అంతకముందు సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి జగన్‌మోహన్ రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ముందు తరాల వారు నిత్యం రాగిజావను తీసుకోవడం వలనే అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండేవారన్నది జగమెరిగిన సత్యమని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్ తరాలను అద్భుతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో పాఠశాల స్థాయి నుంచే వారికి పౌష్టిక ఆహారం అందిస్తే మంచిదన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని శ్రీకారం చుట్టారని అన్నారు.

**గిరిజన ప్రాంతంలో సికిల్ సెల్ ఎనీమియాకు చెక్**

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు అందించే 15 రకాల పౌష్టికాహారాలతో పాటు నేడు ప్రారంభించిన రాగిజావతో గిరిజన ప్రాంతంలో సికిల్ సెల్ ఎనేమియాకు చెక్ పడే అవకాశం ఉందని జల్లిపల్లి సుభద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో వందలాదిమంది రక్తహీనతతో కూడిన సికిల్ సెల్ అనేమియాతో బాధపడుతున్నారని చిన్నప్పటి నుంచే పౌష్టికాహారం అందిస్తే ఆ సమస్య నుంచి బయట పడేందుకు అవకాశం ఉంటుందని సికిల్ సెల్ ఎనేమియా బాధితులకు నెలకు రూ.10వేల పెన్షన్ రూపంలో అందిస్తున్న ఈ ప్రభుత్వం ఆ ప్రమాదకర వ్యాధి నుంచి బయటపడేందుకు రేపు రాబోయే నవతరం ఆరోగ్యవంతంగా ఉన్నందుకు ఈ జగనన్న గోరుముద్ద పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పేందుకు సంతోషపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు అందరూ తరపున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## దళిత టిడిపి ఎమ్మెల్యేలపై దాడికి నిరసనగా డా.అంబేద్కర్ విగ్రహానికి వినతి

హుకుంపేట, మార్చి 21 ప్రభాతవార్త

దళిత టిడిపి ఎమ్మెల్యేలపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడానికి నిరసనగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంగళవారం దాదా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అరకు పార్లమెంటరీ అధికార ప్రతినిధి బాకుర వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ వైసిపి ఎమ్మెల్యేలు గుండాల మాదిరిగా దాడి చేయడం తగదని అన్నారు. ప్రజాస్వామ్యానికి కళంకం తెచ్చే ఈదాడి మాయని మచ్చని దేవాలయం లాంటి శాసనసభలో వీధి కుక్కల్లాగా దాడి చేయడం వైసీపీ ప్రభుత్వానికి నిదర్శనమన్నారు. వైసిపి ఫ్యాక్షన్ మూకలు అసెంబ్లీలోని దాడి చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్యని విమర్శించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి దళిత ఎమ్మెల్యే బాలవిబాల వీరాంజనేయస్వామిని వైసిపి గుండాలు కంటె అతి దారుణంగా ప్రవర్తించిన అంబటి రాంబాబు మంత్రి పదవికి కళంకం తెచ్చారని దయ్యబట్టారు. మూడు ప్రాంతాల్లో పట్టభద్రులు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి విమోగించడంపై వైసీపీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారని అందుకే తెలుగుదేశం ఎమ్మెల్యేలపై దాడి చేయడానికి కంకణం కట్టుకున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు సాగర సుబ్బారావు పాండురంగ స్వామి జ్ఞాన ప్రకాష్ పాడి అచ్చులమ్మ బాలన్న వెంకట్ నాగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాగి జావా ప్రారంభించిన వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు

హుకుంపేట, మార్చి 21 ప్రభాతవార్త



హుకుంపేట మండలంలోని గన్నేరుపుట్టు పంచాయితీ, డొంకిన వలస ఎంపీపీ స్కూల్‌లో మధ్యాహ్నం భోజనం(ఎండీఎం)లో విద్యార్థులకు రాగి జావను వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, హెచ్ఎం బాకూరు రాజుబాబుతో కలిసి ప్రారంభించారు. జగనన్న గోరుముద్దలో భాగంగా మార్చి 21-2023 నుండి జగనన్న రాగి జావ పథకం ప్రారంభించారు. ముఖ్యంగా విద్యార్థులకు రక్త హీనత నివారణ, ఇతర ఆరోగ్య సమస్యల నుండి దూరం చేయడానికి రాగి జావా ఎంతో దోహదం చేస్తుందని వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు తెలిపారు. హెచ్ఎం బాకూరు రాజుబాబు, డొంకిన వలస వార్డ్ మెంబర్ మజ్జి రాజారావు, వీఆర్ఓ కళ, సచివాలయం సెక్రెటరీ ప్రశాంత్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ కొర్ర లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ అనూషదేవి

చింతపల్లి, మార్చి 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో ఎన్నో కీలకమైన మార్పులు తీసుకువచ్చిందని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా పాఠశాలలు అభివృద్ధికి మౌళిక వసతులు కల్పనే లక్ష్యంగా నాడు నేడు కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. సకాలంలో విద్యార్థులకు పుస్తకాలు బ్యాగు బెల్టు సాక్స్ అందించారు. మధ్యాహ్నం భోజనంలో వారానికి ఆరు రోజులు గుడ్లు, మూడు రోజులకి చిక్కీలు, ఆరోగ్యవంతమైన మెనూ పక్కగా అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం 8వ తరగతి పైబడిన విద్యార్థులందరికీ వేల కోట్లు ఖర్చు చేసి ఉచితంగా ట్యాబులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీపీ అనుషాదేవి మాట్లాడుతూ విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యార్థులందరికీ రాగి జావా పంపిణీ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఎంపీటీసీ దాసరి దారలక్ష్మి, కో-ఆప్షన్ మెం బర్ నాజర్ వల్లి, షేక్ అమీర్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ... ఇరువురికి గాయాలు

చింతపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

చింతపల్లి, అంతర్ల గ్రామాల మధ్య జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న అంతర్ల గ్రామ సమీపాన రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో చింతపల్లి నుండి జడుమూరు వెళున్న నాత వరం మండలం సరుకుడు గ్రామానికి చెందిన నువ్వా దుర్గ ముఖానికి గాయాలయ్యాయి. మండల కేంద్రంకు చెందిన అల్లంకి మనోజ్ తలకు బలమైన గాయాలయ్యాయి. వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. క్షతగాత్రులు ఇరువురు పరిస్థితి నిలకడగా ఉండడంతో వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## వైఎస్ఆర్ బీమా... మరణించిన కుటుంబాలకు ధీమా : చౌడుపల్లి సర్పంచ్ లలిత

చింతపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

వైఎస్ఆర్ బీమా మరణించిన ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా అని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మేల లలిత అన్నారు. మండలంలోని చౌడుపల్లి పంచాయితీ బౌర్తి గ్రామానికి చెందిన గెమ్మేలి సుబ్బమ్మ అనారోగ్యంతో ఈ నెల 14న మరణించింది. ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా రూ.10వేలను ఆ పంచాయితీ కార్యదర్శి కే.పూర్ణచంద్రరావుతో కలసి సర్పంచ్ లలిత, మరణించిన సుబ్బమ్మ భర్త లక్ష్మణరావుకు అందజేశారు. సర్పంచ్ లలిత మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో వైఎస్సార్ బీమా సదుపాయం మరణించిన కుటుంబాలకు ఆర్థిక ధీమా అని, ఇటువంటి ప్రభుత్వంలో ప్రజలందరికీ అన్ని విధాల మేలు జరుగుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ తిరుపతి రావు పడాల్, వైకాపా నాయకుడు సింహాచలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రొక్లైనర్‌ను తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

చింతపల్లి, మార్చి 21ప్రభాతవార్త

మావోయిస్టు ప్రాబల్య ప్రాంతమైన బలపం పంచాయితీ కోరుకొండ సమీపంలో ఎర్రగుప్ప వద్ద మంగళవారం చైన్ ప్రోక్లైనర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న ఈ ప్రాంతంలో మంగళవారం చోటు చేసుకున్న ఈ సంఘటనతో ఈ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సంఘటనపై అన్నవరం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. త్వరలోనే బాధ్యులను గుర్తిస్తామని అన్నవరం ఎస్సై సాయికుమార్ తెలిపారు.

## జగనన్న గోరుముద్దలో భాగంగా పిల్లలకు రాగిజావ పంపిణీ

యలమంచిలి, మార్చి 21 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో కోర్టు పేట ప్రభుత్వ పాఠశాల యందు మంగళవారం జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి బోదుపు గోవింద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా నేటి నుండి ఈ రాగిజావ పంపిణీ కార్యక్రమం జరుగు తుందని పిల్లలకు ప్రతిరోజు ఉదయం రాగిజావ పంపిణీ చేస్తారని తెలిపారు. ఎంఈఓ విశ్వనాథం మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యలమంచిలి మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు త్రినాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ పంపిణీ

యలమంచిలి, మార్చి 21 ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు జగనన్న గోరుముద్దలో భాగంగా రాగి జావా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి సంధ్యారాం గ్రామ సర్పంచ్ బజంత్రీ లక్ష్మి ఎంపీటీసీ అచ్చినాయుడు గ్రామ అధ్యక్షుడు కర్నూల్ రవి వైసిపి నాయకులు రమణబాబు వీసం బంగారు బాబు వై.రమణ కొండబాబు ప్రభాకర్ రావు సత్యనారాయణ హై స్కూల్ చైర్మన్ దేవరపల్లి రమణ ఎంపీపీ స్కూల్ చైర్మన్ మల్లేది ప్రసాద్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, హైస్కూల్ ఉపాధ్యాయులు గణపతి రావు బోర్డు స్కూల్ ఉపాధ్యాయులు హైస్కూల్ బోధన సిబ్బంది హైస్కూల్ ఉపాధ్యాయులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తలి గ్రామంలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ



యలమంచిలి, మార్చి 21 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో కొత్తలి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మంగళవారం రాగిజావని సర్పంచ్ మర్రి రామలక్ష్మి రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాఠశాలలోని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న గోరుముద్దలు ఇప్పటికే విద్యార్థులకు పౌష్టిక ఆహారం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందులో భాగంగానే నేటి నుండి రాగిజావ ఉదయం పూట పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసి చైర్మన్ ఎస్ ఆదిలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య పండుగ

యలమంచిలి, మార్చి 21 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న శ్రీ నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య పండుగను మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు అమ్మవారిని దర్శించుకున్న వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామాకుమారి ఎంపీపీ బోదుపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసహ్య కార్యం గురు కాకుండా కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణ పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## ఇంటి పన్నులు వసూలుపై దిశానిర్ధేశం

యలమంచిలి, మార్చి 21 ప్రభాతవార్త

గ్రామపంచాయితీల్లో శతశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయితీ అధికారి శిరీష రాణి సెక్రటరీలకు దిశా నిర్దేశం చేశారు. యలమంచిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో పన్నులు వసూలు చేసి 100% పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయితీల్లో పన్నులను ఈ నెల 31వ తారీకు లోపు వసూలు చేయాలని అందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. పంచాయితీ పరిధిలో విద్యుత్‌శాఖకు బకాయిలను చెల్లించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే అర్జీలపై సత్వరం స్పందించాలన్నారు. అనంతరం లైన్ కొత్తూరు పంచాయితీలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ సత్యనారాయణ, ఎంపీడీవో పాల్గొన్నారు.

## రాగి జావతో ఆరోగ్యం.. చక్కటి విద్యాభ్యాసం

### పద్మాపురం మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత

అరకులోయ, మార్చి 21, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాగిజావ పంపిణీ కార్యక్రమంతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని, అలాగే చక్కగా విద్యనభ్యసిస్తారని మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత అన్నారు. మంగళ వారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన రాగి జావ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పద్మా పురం మేజర్ పంచాయితీ పరిధిలోని ఎండపల్లివలస గ్రామంలోని పాఠశాలలో రాగి జావ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, వైసిపి సీనియర్ నాయకుడు సుక్ర మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం లో భాగంగా భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గోరు ముద్ద పథకంలో రాగి జావని చేర్చి పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులను చదువు కోవాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని చెప్పారు. సీఎం నిర్ణయాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు భరోసానిస్తున్నాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని అంచనా వేయండి

**జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్**



**శృంగవరపుకోట, మార్చి 21 ప్రభాతవార్త :** ఇటీవల వర్షాలు కారణంగా జరిగిన పంటనష్టాన్ని అంచనా వేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్అశోక్ తెలిపారు. మంగళవారం మండలంలోని సీతరాంపురం గ్రామంలో వర్షాలుతో దెబ్బతిన్న అరటిపంటలను అయన పరిశీలించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ రైతులుతో మాట్లాడి వారి ఇబ్బందులును తెలుసుకున్నారు. అరటితోటలకు వెదురు స్టేకింగ్ చేయాలని దీనివల్ల ఈదురుగాలులు వలన నష్టం వాటిల్లదని ఆయన రైతులకు సూచించారు. అలాగే పంట నష్టాన్ని త్వరగతిన అంచనా వేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ధర్మవరం గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను జేసీ మయూర్ అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు పూర్తి చేసిన ప్రక్రియపై ఆరాతీశారు. రీసర్వేను మరింత వేగవంతం చేయాలని రికార్డులలో నమోదు ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖాధికారి జమదగ్ని, సహయ సంచాలకులు విజయ, తహశీల్దార్ శ్రీనువాసరావు, డిప్యూటీ తహశీల్దార్ కీర్తన, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న గోరు ముద్దలో రాగి జావ పంపిణీ



**కొత్తవలస, మార్చి 21 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న గోరు ముద్దలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గోరు ముద్ధలో మరో పౌష్టి కాహారం గాను రాష్ట్రవ్యాప్తంగా 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ ఏటా 86 కోట్ల రూపాయలు అదనపు వ్యయంతో రాగిజావ అందించే కార్యక్రమాన్ని మంగళవారం లాంఛనంగా ప్రారంభించారన్నారు. ఇప్పటికే వారానికి 15 వెరైటీలు, ఐదు రోజుల పాటు గుడ్డు, 3 రోజులు చిక్కీ, ఇకపై 3 రోజులు రాగిజావ కూడా.. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కింద పెట్టిన ఖర్చు ఏటా 450 కోట్లయితే 'జగనన్న గోరుముద్ద' కింద ఏడాదికి మన ప్రభుత్వం చేస్తున్న ఖర్చు 1,910 కోట్లు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, పిఎసిఎస్ చైర్మన్ గొరపల్లి శివ, జెసిఎస్ ఇన్‌ఛార్జి బొంతల వెంకటరావు, కొత్తవలస మేజర్ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, గొరపల్లి రవి, పల్లా భీష్మ, ఎంపిడిఓ పద్మజ, ఎంఈఓ శ్రీదేవి, హెడ్ మాస్టర్, స్కూల్ కమిటీ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిపుత్రులకు క్షయవ్యాధిపై అవగాహన



**సాలూరు, మార్చి 21 ప్రభాతవార్త :** సాలూరు మండలం నేరళ్ల వలస గ్రామంలో మంగళవారం ఉదయం ప్రపంచ క్షయవ్యాధి మార్చ్ వారోత్స వాల్లో భాగంగా క్షయవ్యాధిపై టీబీ సూపర్‌వైజర్ నరేష్ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతు అంటువ్యాధులు రాకుండా మంచి పోషకాహారం తీసుకోవాలి, మరి వేడి నీళ్ల తీసుకోవాలని చెప్పారు. అలాగే లక్షణాలపైరెండు వారలకు మించి దగ్గు, జ్వరం ఉండడం, దగ్గేటప్పుడు కఫం ద్వారా రక్తపు జీరలు పడటం, బరువు తగ్గటం, ఆకలి మందగించటం, టీబి లక్షణాలుగా గుర్తించాలన్నారు. టీబీ రోగులతో సన్నిహితంగా వుండేవాళ్ళు ఇలాంటి క్షయ వ్యాధి లక్షణాలతో ఎవరైనా వుంటే వెంటేనే సంబంధిత ప్రభుత్వ హసుపత్రి కి వెళ్లి కఫము పరీక్షలు చేయించుకోవాల్సినదిగా పలు సూచనలు చేసారు. మెడికల్ సిబ్బంది స్వప్న, మంగ, ఆశా, ఎఎన్ఎం సుశీల తదితరులు పాల్గొన్నారు.

# రాగి మాల్ట్‌తో విద్యార్థులకు పోషకాహారం



**కురుపాం, మార్చి 21 ప్రభాతవార్త :** బడి పిల్లలకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద పోషకాహారంతో పాటు రాగి జావను అందివ్వటంతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్త శుద్ధి ఉందో తెలుస్తుందని కురుపాం మండలాధ్యక్షురాలు శెట్టి పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కురుపాంలో జగనన్న గోరుముద్దలో భాగంగా వారానికి 3 రోజులు (మంగళవారం, గురువారం, శనివారం) రాగి మాల్ట్‌ను విద్యార్థులు కు అందించే కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు టి.శంకరరావు అధ్యక్షతన ప్రారంభోత్సవం కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగి జావ విద్యార్థులకు ఇవ్వటం వలన పోషకాహారం అందడంతో చదువుకోవటాని ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీపీటీసీ గొర్ల సుజాత, సర్పంచ్ సుజాత, వైస్ సర్పంచ్ ఆదిల్, ఎంపీటీసీలు బంగారునాయుడు, స్వామియాజులు, మండల, జిల్లా కోఆప్షన్ సభ్యులు, షేక్ నిషార్, జిలానీల, ఉప సర్పంచ్ షేక్ అదిల్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాగి జావ పంపిణీ



**గజపతినగరం మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జగనన్న గోరు ముద్దలో భాగంగా రాగి జావ పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రతి పాఠశాలలో గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా విద్యార్థులకు రాగిజావా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాగి జావా పంపిణీ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, తుమ్మకాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, గ్రామ సర్పంచ్ లంక రామలక్ష్మి పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. గజపతినగరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి.గౌర్నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి తౌడు మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని అందివ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఐరన్, కాల్షియం కలిగిన రాగిజావ విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని ఎస్.విమలమ్మ, ప్రధానోపాధ్యాయులు యశోద పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆలోచనలకు ప్రతి రూపం శాస్త్రీయ ప్రదర్శన



**పార్వతీపురం, మార్చి 21 ప్రభాతవార్త :** విద్యార్థుల అద్భుత ఆలోచనలకు ప్రతిరూపం శాస్త్రీయ ప్రదర్శన అని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్.డి.వి రమణ అన్నారు. మంగళవారం వ్యవ స్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమము జిల్లాస్థాయి జిల్లా విద్యాశాఖ కార్యాల యం ఆవరణలో జరిగింది. జిల్లాలో 140 పాఠశాలల నుండి 140 ప్రాజెక్టులు అందగా వివిధ స్థాయిలలో పరిశీలన చేసి జిల్లా స్థాయిలో 10 ప్రాజెక్టులను ఎంపిక చేసి ప్రదర్శించారు. మొదటి రెండు స్థానాలలో నిలిచిన ప్రాజెక్టులను ఈ నెల 28న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయికి పంపించనున్నామని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్‌డివి రమణ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులకు సంబంధించి సమాచారాన్ని అడిగి తెలుసుకోవడమే కాకుండా ప్రశ్నలు వేసి విద్యార్థుల ఆలోచనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులను ఉత్సా హపరిచారు. విద్యార్థుల అద్భుతమైన ఆలోచనలతో పారిశ్రామిక రంగంలో వినూత్న ఆవిష్కరణలు తీర్చిదిద్దడానికి ఉపకరిస్తాయని అన్నారు. విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడానికి ఇటువంటి ఎక్స్పోలు తోడ్పడతాయని జిల్లా విద్యా శాఖ అధికారి అన్నారు. అలాగే విద్యార్థులు మంచి ఆలోచనతో చేసిన ఇటువంటి ప్రాజెక్టులు జిల్లా స్థాయిలో మరిన్ని రావాలని కోరారు. విద్యార్థులకు మార్గదర్శత్వం వహించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ రావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రాజేశ్వరి, డిసిబి సెక్రటరీ పిసిహెచ్ శ్రీనివాస్ రావు, ఈఎండిపి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనూష, జిల్లా సైన్స్ అధికారి జి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం పార్కు అభివృద్ధి పనులపై

# ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆరా?





**విజయనగరం కార్పొరేషన్, మార్చి 21 ప్రభాతవార్త :** నగరంలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రకాశం పార్కులో అభివృద్ధి పనులపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఆరా తీసినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. నగరం నడిబొడ్డులో ఎకరా 80 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కును రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు. కేవలం మహిళలకు స్విమ్మింగ్‌పూల్ కోసం నిర్మించడం పట్ల నగర ప్రజలు పెదవివిరుస్తున్నారు. పిల్లలకు ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేసినప్పటికీ వృద్ధులు, ఇతర వర్గాలకు ఆటవిడపు కలిగే విధంగా సౌకర్యాలను కల్పించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరానికి చెందిన ఒక కీలక నాయకుడు సూచనలు, సలహాలు మేరకు ప్రకాశంపార్కును మహిళా పార్కుగా అభివృద్ధి చేశారు. పార్కులో పనులు పూర్తయినప్పటికీ ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ఎంతో ప్రాధాన్యత, చరిత్ర కలిగిన ప్రకాశం పార్కును నగర ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయకపోవడం పట్ల అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ వాతావరణం కలిగిన విజయనగరంలో స్విమ్మింగ్ పూల్‌కు మహిళలు వస్తారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్కు చుట్టుపక్కల వ్యాపార, వాణిజ్యసంస్థలు ఉన్నాయి. అలాగే ప్రతి నిత్యం ఈ ప్రాంతం జనంతో రద్దీగా ఉంటుంది. రోడ్లుకూడా వాహనాల రాకపోకలతో కిటకిటలాడుతుంటాయి. ఈ నేపథ్యంలో మహిళాపార్కు ఎంత మేరకు ఉపయోగపడుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ నిధులు నుంచి 90 లక్షలు, అమృతం పథకం కింద కోటి పది లక్షల రూపాయలు ఈ పార్కు అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. ఇప్పటికే నగరంలో కోట్లాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన పౌంటెన్‌లు సరైన నిర్వహణ లేకపోవడం వల్ల మసకబారుతున్నాయి. ఈ నేపథ్యంలో మహిళపార్కు ఎంతమేరకు ఉపయోగపడుతుందనే విషయంపై నగరప్రజలు చర్చించుకుంటున్నారు. దీనిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి ఆరా తీసినట్లు సమాచారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం జాయింట్ కలెక్టర్‌గా శ్రీలక్ష్మి పనిచేశారు.

# పోషకాహారంతో విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యం



**రామభద్రపురం, మార్చి 21 ప్రభాతవార్త :** జగనన్న గోరుముద్ద"లో మరో పోషకాహారం నేటి నుండి బడి పిల్లలకు ఉదయం పూట రాగి జావ రాష్ట్ర వ్యాప్తంగా 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ ఏటా రూ. 86 కోట్ల అదనపు వ్యయంతో రాగిజావ అందించే కార్యక్రమాన్ని నేడు లాంఛనంగా ప్రారంభించిన సీఎం జగన్ రామభద్రపురం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న గోరుముద్ద రాగిజావ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ ఎ. సూర్య కుమారి, ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పిటిసి అప్పికొండ సరస్వతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంతోనే విద్యాభివృద్ధి సాకారం ఎంపిపి ప్రమీల



**గుర్ల, మార్చి 21 ప్రభాతవార్త :** ఆరోగ్యంతోనే విద్యాభివృద్ధికి సహ కారమవుతుందని సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు రాగి జావ సరఫరాకు శ్రీకారం చుట్టారని ఎంపిపి పొట్నూరు ప్రమీల అన్నారు. మండలంలో పాలవలస గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో మంగళవారం రాగి జావ పంపిణిలోప్రమీల నడుపూరు పాఠశాల లో ,జడ్పీటీసి శీర అప్పలనాయుడు తదితరులు వేర్వేరుగా పాల్గొని రాగి జావపంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి విద్యా పరంగా అనేక పథకాలు ప్రవేశపెడుతూ కోట్లాది రూపాయలు కేటాయించడం ప్రతి తల్లిదండ్రి గర్వించదగ్గ విషయమన్నారు. ప్రజాహిత పాలన అందిస్తున్న సీఎం జగన్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. సీఎం విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాగి జావ నాలుగు రోజుల పాటు చిక్కీలు విద్యార్థులకు అందించడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటే విద్యలో రాణిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 5900మంది విద్యార్దులకు విజయ వంతంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి ప్రతినిది పొట్నూరు సన్యాసి నాయుడు అయా గ్రామ సర్పంచ్ ఏంఇఓ బానుప్రకాష్, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రలో వేపాడ యువనేత



**వేపాడ, మార్చి21,( ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర లో మంగళవారం వేపాడ మండలానికి చెందిన శృంగవరపుకోట నియోజకవర్గ యువ నాయకుడు గొంప కృష్ణ పాల్గొని లోకేష్ ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రభాత వార్త 'తో మాట్లాడుతూ 49 వ రోజు కదిరిలో జరిగిన లోకేష్ పాదయాత్ర కు ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారని తెలిపారు. అధికార పార్టీలో కీలక నాయకురాలిగా, మంత్రిగా వ్యవహరిస్తున్న రోతజా నియోజకవర్గంలో కుడా లోకేష్ పాద యాత్రకు వస్తున్న ఆదరణ వర్ణించలేమని అన్నారు. రహదారి పొడవునా జన సందోహంతో విజయవంతంగా పాదయాత్ర సాగుతుందని అడుగడుగునా ప్రజలు వారి కష్టాలను చెప్పుకోవడానికి పోటీ పడుతున్నారని తెలిపారు. మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ, టిడిపి నాయకులు పల్లా శ్రినివాసరరావు, లాలం భాస్కర్ రావు, పైలా ప్రసాదరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి తదితర నాయకులు మేము సైతం అంటూ లోకేష్ అడుగులో అడుగు వేసి పాదయాత్రలో పాల్గొన్నారని తెలిపారు.

# అకాల వర్షాల వల్ల 198 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం



**గజపతినగరం మార్చి 21 ప్రభాతవార్త :** అకాల వర్షాల కారణంగా మండలంలో 198 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారిణి ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మండలం లోని సీతారాంపురం, పిడిశీల గ్రామాల్లో మొక్కజొన్న పంట నష్టాన్ని తన బృందంతో పరిశీలించారు. మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాలు నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా పట్ట నష్టాన్ని అంచనా వేయడం జరిగిందన్నారు. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# త్వరితగతిన కాలువ పనుల పూర్తి చేయాలి



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 21 ప్రభాతవార్త :** నగరంలోని 11వ డివిజన్‌లో పరిధిలో నల్లచెరువు శిల్పారామం వద్ద ప్రజలకు ఇబ్బందిగా మారిన కాలువ నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఆదేశించారు. మంగళవారం కాలువ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నిర్మాణపనులు పూర్తి కాకపోవడంతో శిల్పారామానికి వెళ్ళే సందర్శకులతో పాటు చుట్టుపక్కల ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కాలువ నిర్మాణపనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ నాయకులు వెంపడాపు శ్రీనివాసరావు, రాజారావు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 22 మార్చి 2023

# నత్త నడకన జాతీయ రహదారి విస్తరణ పనులు



**గజపతినగరం, మార్చి 21 ప్రభాతవార్త :** గజపతినగరం 26వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లుకు గురవుతున్నారు. నిరంతరం ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో పోలీసులకు ఈ సమస్య తలనొప్పిగా మారింది. గత ఏడాది నవంబర్‌లో ప్రారంభమైన విస్తరణ పనులు తొలిత వేగంగా చేపట్టిన ,ఆ తరువాత పనులు మందగమనంతో గజపతినగరం ,పురిటిపెంట పంచాయతీ ప్రజలతో పాటు వ్యాపారులు ,వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారికి ఇరువైపులా చేపడుతున్న కాలువ నిర్మాణ పనులలో కూడా మరింత జాప్యం చోటు చేసుకోవడం అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలు కారణంగా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండడంతోపాటు, వీధుల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు వర్ణాతీతంగా మారాయి .అలాగే విస్తరణ పనుల్లో భాగంగా ఇరువైపులా గ్రావెల్ పరుపు వేయడంతో వర్షాల కారణముగా రోడ్లు బురదమయంగా మారాయి. దీంతో వాహన చోదకులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయడానికి హడలిపోతున్నారు. ఇటీవల చాలామంది వాహన దారులు జారిపడే సంఘటనలు చోటు చేసుకున్నాయి. గుత్తేదారు ప్రజల సమస్యలను గుర్తించి ,విస్తరణ పనులను వేగవంతం చేయాలని గజపతినగరం, పురిటిపెంట ప్రజలు కోరుతున్నారు.

**డిఈ వివరణ :** ఈ సమస్యపై డిఈ నరసింహమూర్తి వద్ద" ప్రభాతవార్త "మంగళవారం ప్రస్తావించగా, వర్షాల కారణంగా పనుల్లో జాప్యం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరికి గుత్తేదారు పనులు పూర్తి చేయవలసి ఉంటుందని అన్నారు.

# ఘనంగా పాచిపెంటలో లోకాలమ్మ జాతర



**పాచిపెంట, మార్చి 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంట బైపాస్ రోడ్డులో వెలసిన నూకాలమ్మ జాతరకు భక్తులు వేలాది మంది అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ జాతర అమావాస్య నుంచి కొత్త అమా వాస్య వరకు ప్రారంభమై మూడు రోజులు పాటు నిర్వహిస్తారు. సాలూరు నియోజక వర్గం నుంచి భక్తులు తండోపతండాలుగా విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదం స్వీకరిస్తారు. పాచిపెంట గ్రామ ప్రజలు ఆరాధ దైవమైన శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద గత దశాబ్దాలు కాలంగా మూడురోజుల పాటు జాతర నిర్వహించబడుతుంది. ఆలయం వద్ద మూడు రోజులు పాటు అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు భక్తులకు ఏర్పాటు చేశారు. ఆలయం ప్రాంగణంలో సంస్కృతి కార్యక్రమాలు తినుబండారాలను ఏర్పాటు చేశారు.

# పౌష్టికాహరంతో విద్యార్థులలో ఆరోగ్యం పెంపు



**బొబ్బిలి, మార్చి 21 ప్రభాతవార్త :** పౌష్టికాహరంతో విదార్థులలో ఆరోగ్యం పెంపుదంప జేయవచ్చునని ఎంపిపి శంబంగి లక్ష్మి తెలియజేసారు. మంగళవారం జగనన్న గోరుముద్దలో బాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాగి జావ పథకాన్ని మండలంలో అమలు చేసారు. ఈసందర్భంగా పక్కిగ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. విద్యార్దులకు రాగి జావను అందించి ఆమె మాట్లాడారు .పూర్వీకులు ప్రతిరోజు రాగిజావను తాగేవారు అన్నారు. అందుకే వృద్దాప్యంలోకూడా సంపూర్ణఆరోగ్యంతో ఉన్నారని అన్నారు. విద్యార్దులు కూడ చదవు ఒత్తిడి అధికమించడానికి శరీరంలో పోషక విలువలు పెంపొందే విధంగా ఉపయోగపడతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సంకిలి శాంతికుమారి, ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, ఎంఇఓ చెల్లాలక్ష్మణరావు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్టు



**వేపాడ మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలో బోద్దం గ్రామంలో మంగళవారం నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేసినట్టు వల్లంపూడి ఎస్ఐ కె.రాజేష్ తెలిపారు. కొత్త అమావాస్య పండగను పురస్కరించుకుని, గ్రామ సమీపంలో పేకాట నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఆరుగురు పేకాట రాయుళ్లను, 17,800 నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా సామాజిక ముందుండాలి



**కురుపాం, మార్చి 21 ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా, సమాజికంగా ముందుండాలి అనేదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశ్యం అని అందుకే మహిళలకు అన్నింటా ప్రాధా న్యత ఇస్తున్నారు అని మండలాధ్యక్షు రాలు శెట్టి పద్మావతి అన్నారు. మంగళ వారం వైఎస్ఆర్ ఆసరా మూడవ విడతకి సంబంధించి గ్రామ సంఘం స్థాయిలో గుమ్మడి గూడ, బియ్యాలవలస పంచాయతీకి సంబంధించి దండుసూర గూడలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపీపీ శెట్టి పద్మావతి, జెడ్పీటీసీ గొర్లి సుజాత, వైఎస్ఆర్సీపీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలని ఉద్దేశించి ఎంపీపీ శెట్టి పద్మావతి మాట్లాడుతూ మహిళలు ఆర్ధికంగా సామాజికంగా అన్ని రంగాలలో ముందు ఉండాలిలని ప్రభుత్వము మహిళలకి అన్ని పథకాలు ఇవ్వడం జరుగుతుందని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మిడుగుడా సర్పంచ్ శెట్టి సురేష్, కురుపాం పంచాయతి ప్రెసిడెంట్ గార్ల సుజాత, ఏపీఎం ఇ.వెంకట కిషోర్, సీసీలు నాగేశ్వరరావు, తిరుపతి, లక్ష్మణ్, విఓఏలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# పౌష్టికాహర లోపాన్ని అధిగమించడమే లక్ష్యంగా జగనన్న గోరుముద్ద



**గంట్యాడ, మార్చి 21 ప్రభాతవార్త :** పౌష్టికాహార లోపాన్ని అధిగమించడమే జగనన్న గోరుముద్ద పథకం లక్ష్యమని ఎంపీపీ హైమావతి అన్నారు. మండలం లోని రామవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళ వారం రాగిజావా పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగిజావా ఇవ్వడం వలన విద్యార్థులకు ఐరన్, కాల్షియం, లభించి ఆరోగ్యంగా ఉండేందుకు దాతపడుతుందని అందువలన ఖర్చుకు వెనకాడకున్నా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యంపై విజిలెన్స్ అధికారులు దాడి



**వంగర, మార్చి 21 ప్రభాతవార్త :** వంగర మండలం లక్ష్మింపేట గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ బియ్యం 210 బస్తాలను శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ ఎన్‌పోర్సు మెంట్ అధికారులు దాడి చేశారు. మంగళవారం విజిలెన్స్ ఎఎస్పీ సురేష్ బాబుకు అందిన సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ సిఐ అప్పల నాయుడు, హెచ్‌సి రామ్మోహన్‌రావు లతో కూడిన బృందం లక్ష్మింపేటలో చిన్నంనాయుడు ఇంట్లో అక్రమ నిల్వలపై దాడులు చేసే పిడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నాలుగు లక్షల రూపాయల విలువ చేసే ఈ 210 బస్తాలు బియ్యాన్ని చిన్నం నాయుడు ఇంట్లో నిల్వ చేసినట్లు సమాచారం మేరకు మంగళవారం ఈ అక్రమ నిల్వలపై దాడి చేసి సీజ్ చేసి స్వాదీనం చేసుకుని బియ్యాన్ని స్థానిక విఆర్వోకు అప్పగించారు. దాడులు చేసిన బియ్యాన్ని సీజ్ చేసి లక్ష్మింపేట వీఆర్వోకు అప్పగించారు. ముందుగా బియ్యం అక్రమ నిల్వలున్నట్లు సమాచారం మేరకు వారు వంగర సిఎస్‌డిటి బలివాడ గోవిందరావు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ సిఐ అప్పలనాయుడు, హెచ్‌సి రామ్మోహన్, పిసిలు శేషగిరి, లక్ష్మీ నారాయణ, వీఆర్వోలు కృష్ణ, సచివాలయం వీఆర్వో బలరాంలు వీరి వెంట ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కొత్తవలస, మార్చి 21 ప్రభాతవార్త :** కొత్తవలస-విజయనగరం రోడ్డులో ఉన్న పిఎం ఎల్ కాంప్లెక్స్ దగ్గరలో బైక్ పై వస్తున్న యువకుడిని లారీ ఢీ కొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందాడు,వివరాలు మండలం లో కంటకాపల్లి గ్రామానికి చెందిన శానపతి గణేష్ (30) అనే యువకుడు కొత్తవలసలో ఏసీ మెకానిక్‌గా షాప్ పెట్టి పనిచేస్తూ ఉంటాడు. ఎప్పటిలాగే ఉదయం 10 గంటలకు షాప్‌కి వస్తుండగా షాపుకి 20మీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. మృతునికి భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే కొత్తవలస సిఐ బాల సూర్యారావు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని బంధువులకు సమాచారం అందించి మృతదేహాన్ని ఎస్.కోట సామాజిక ఆసుపత్రికి పోస్ట్‌మార్టంకు పంపించి, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా నూకాలమ్మతల్లి పండుగ



**శృంగవరపుకోట, మార్చి 21 ప్రభాతవార్త :** శ్రీ నూకాలమ్మతల్లి అమ్మవారి పండుగ మహోత్సవం కార్యక్రమం మండలంలోని గౌరీపురం గ్రామంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక అమ్మవారిని దర్శించుకు నేందుకు మండలం తోపాటు విజయనగరం, విశాఖ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి చీర జాకెట్టు, పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయం వద్ద సాయంత్రం పెద్ద ఎత్తున అగ్నిగుండం కార్యక్రమం నిర్వహించారు. ఇక ఈపండుగ మహోత్సవం కార్యక్రమంలో బాగంగా జిల్లా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో మొత్తం16జట్లు పాల్గొన్నాయి. ఇందులో విజయనగరం జట్టు ప్రధమ, పెంటశ్రీరాంపురం జట్టు ద్వితీయ,వెంకటరమణపేట జట్టు తృతీయ స్థానాలు గెలుచుకున్నాయి. ఇక ఈపోటీలలో గెలుపొందిన జట్లుకు ఎమ్మెల్సీ రఘురాజు ప్రధమ బహుమతి కింద 9వేలు, ఇందుకూరి రామరాజు(బుల్లి)ద్వితీయ బహుమతి 6 వేలు, ఆడారి సూరప్పారావు తృతీయ బహుమతి కింద 3 వేలరూపాయల నగదు బహుమతులును అందజేశారు. ఈపండుగ మహోత్సవం కార్యక్రమంలో రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తం మీద నూకాలమ్మతల్లి అమ్మవారి పండుగ మహోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.

## విద్యార్థులకు రాగి జావ పంపిణీ ప్రారంభం



**విజయనగరం రూరల్ మార్చి 21 ప్రభాత వార్త :** జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాగి జావ పంపిణీ కార్యక్రమం మంగళవారం పట్టణ పరిధిలోని శాంతినగర్ పాఠశాలలో ప్రారంభించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు ఆచంట మణి ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ ఉత్సాహం రాగిజావ తాగారు. వారానికి మూడు రోజుల పాటు రాగి జావ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు ఆచంట మణి తెలిపారు. విద్యార్థులు కు బలం తో పాటు పోషకాలు తీసుకోవడం వలన పిల్లలు రోజంతా ఆహ్లాదంగా ఉండి మెదడు చురుగ్గ పనిచేయడం తద్వారా చదువు మీద ఎక్కువ దృష్టి కేటాయించి మంచి ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మధ్యాహ్న భోజన పథకం ఇన్‌ఛార్జి మబ్బులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బాబోయ్ ఇక్కడ పెట్టొద్దు ఈ మద్యం దుకాణం



**రాజాం, మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలోని రాజీపేట కూడలి వద్ద కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ అధికారులు నిర్ణయం తీసుకోవడంతో, ఈ మద్యం దుకాణం మాకు వద్దు బాబాయ్ అంటూ నినాదాలు చేశారు. చాలా ఏళ్లుగా ఈ గ్రామంలో మద్యపానం ఊసే లేదు కానీ ఇప్పుడు ఈ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే యువత చెడు అలవాట్లకు బానిస అవుతారని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ కూడలి వద్ద ఎటువంటి మద్యం దుకాణం పెట్టవద్దని మహిళలు, గ్రామస్తులు కోరుతున్నారు. లేకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘు మండల. గణపతి, జై రామ్, యువత, మహిళలు, పాల్గొన్నారు.

## రాగి జావతో విద్యార్థులకు మరింత ఆరోగ్యం



**వేపాడ, మార్చి 21 (ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా రాగిజావ అందించడంతో విద్యార్థులకు మరింత ఆరోగ్యకరంగా ఉంటుందని విజయనగరం డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు తెలిపారు. మంగళవారం బడి పిల్లలకు రాగిజావ కార్యక్రమాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించిన అనంతరం వేపాడ మండలంలోని పలు పాఠశాలల్లో లాంఛనంగా ప్రారంభించారు. బక్కునాయుడుపేట గ్రామంలోని విద్యార్థులకు చినరామునాయుడు, నీలకంఠరాజపురం హైస్కూల్లో సర్పంచులు గొటివాడదేవి, బోజంకి రామునాయుడులు రాగిజావను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మెనూలో మార్పులు చేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో అభినందనీయుడని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపం లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశయం నెరవేరుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



**కురుపాం, మార్చి 21 ప్రభాతవార్త :** కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్ష కేంద్రాన్ని సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు.పరీక్ష కేంద్రంలో పరీక్షలు జరుగుతున్న గదులను పరిశీలించారు. ఆయనతో పాటు తహశీల్దార్ ఆర్.రమేష్ కుమార్, అర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు. కురుపాం గ్రంధాలయం, రాష్టకుంటుబాయ్ సచివాలయంను పరిశీలించారు.

## వచ్చే నెల 6 నుంచి అభివృద్ధి పనుల ప్రారంభవారోత్సవాలు

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 21 ప్రభాతవార్త :** నగరంలో వచ్చేనెల 6వ తేదీ నుంచి అభివృద్ధి పనులు ప్రారంభ వారోత్సవాలను నిర్వహిస్తామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. ఈ మేరకు అభివృద్ధి పనుల ప్రగతిపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రారంభదశలో ఉన్న పనులు శంకుస్థాపన చేపట్టాల్సిన పనులపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నగరంలో ప్రజసమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. నగరంలో గత మూడు వేసవిల్లో ఎక్కడా మంచినీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికలతో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈ సమావేశంలో నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతీదేవి, నగరపాలక సంస్థ ఈఈ కె.శ్రీనివాసరావు, డిఈ అప్పారావు, టౌన్‌సర్వేయర్ రెడ్డి సింహాచలం, కోఆప్షన్ సభ్యుడు వేణు, తదితరులు పాల్గొన్నారు.

## రాగిజావ పంపిణీ



**మక్కువ, మార్చి 21 ప్రభాతవార్త :** గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాగిజావను మండల జిల్లా పరిషత్ హైస్కూల్లో జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, మండల వైయస్ఆర్సీపీ అధ్యక్షులు మావుడి రంగు నాయుడు ప్రారంభించారు. రాగిజావ తాగటం వల్ల పిల్లలకు పౌష్టికాహార లోపం రాదని రాగిజావని తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా ఎంతో మేలు అవుతుందని జెడ్పీటీసీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు, మండల తహసీల్దార్ ఎ.సూర్యనారాయణ, ఎంపీడీవో దేవకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపియుపి స్కూల్‌ను పరిశీలించిన ఎంపిడిఓ



**సంతకవిటి, మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలో తాలాడ గ్రామంలో గల ఎంపియుపి స్కూల్‌ని ఎంపీడీవో రఘునాథచారి సందర్శించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులు చదువు తీరు పరిశీలించడం జరిగింది. పిల్లలకు పంపిణీ చేసిన డిక్షనరీలో ఇంగ్లీష్ పదాలను చెప్పమన్నారు. మిడ్ డే మిల్ జగనన్న గోరుముద్దలో భాగంగా రాగి జావా పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. పిల్లలందరికీ పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వ ధ్యేయంగా ఈ రాగి సంకటిని పిల్లలకు ఇస్తే ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు.

## నగర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### – మేయర్, కమీషనర్





**విజయనగరం కార్పొరేషన్, మార్చి 21 ప్రభాతవార్త :** నగర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలను నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు తెలియజేశారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలకు మంచి జరగాలని వారు కోరారు. ఉగాది పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాలతో, సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సంవత్సరంలో ప్రజలందరూ రాగద్వేషాలకు అతీతంగా ఉండాలని ప్రతీఒక్కరూ స్నేహభావంతో మెలిగి సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని వారు పేర్కొన్నారు. ఈ శోభకృత్ నామ సంవత్సరంలో విజయనగరం అభివృద్ధి మరింత జరగాలని కోరుకుంటున్నామని వారు పేర్కొన్నారు.

## వారేం పాపం చేశారు.. ముసుగు తొలగించరూ!



**రాజాం, మార్చి 21 ప్రభాతవార్త :** గత నెలలో ఎమ్మెల్సీ ఎన్నికలు నైపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. ఎన్నికల ముగిసి రెండు రోజులు కావస్తున్న ఇంతవరకు రాజాంలో మాధవ్ బజార్ ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహానికి ముసుగు తీయలేదు. అధికారుల నిర్లక్ష్యమని అంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రాజకీయనాయకుల విగ్రహాలపై ఉన్న ముసుగులు తీయాలని పార్టీనేతలు, కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు.

## చిల్లపేటలో అవగాహన ర్యాలీ

**విజయనగరం రూరల్, మార్చి 21 ప్రభాతవార్త :** ఈ నెల 24న ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయనగరం మండలం చిల్లపేటలో ఫ్యామిలీ పిజిషియన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. రాకోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జగదీష్ ఆధ్వర్యంలో క్షయ(టిబి) వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో వైద్యులు శ్రావణి, సిహెచ్ఓ మాణిక్యం, ఎంపిహెచ్ఇఓ రాజు, పిహెచ్ఎన్ రాముడమ్మ, పర్యవేక్షకులు శ్రీరామమూర్తి, శ్రీనువాసరావు, జయ, కళావతి, సత్యవతి, టిబి సూపర్‌వైజర్లు పైడిరాజు, వీరాస్వామి, ఆరోగ్య సహాయకులు చిన్నారావు, కృష్ణ, శ్రీనువాసరావు పాల్గొన్నారు.

## విద్యార్థులపై సీఎం ప్రేమ అమోఘం

### – ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, మార్చి 21 ప్రభాతవార్త :** విద్యార్థులపై సీఎం జగన్ కురుపిస్తున్న ప్రేమ అమోఘమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. మంగళవారం మండలంలోని బొడ్డవర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రాగిజావ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులకు మరింత పౌష్టికాహారం అందించేందుకు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో జగనన్న గోరుముద్ద భోజనం పథకంలో ఈ రాగిజావను చేర్పించడం జరిగిందన్నారు.వారానికి మూడు రోజులు పాటు విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇక విధ్యార్థుల విద్య, ఆరోగ్యం పట్ల సీఎం జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.అలాగే ఈ విద్యాసంవత్సరంలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రాగిజావను శ్రీ సత్యసాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీడీవో శేషుబాబు, ఇఓపీఆర్డీ శ్రీనువాసరావు, ఎంపీపీ సోమేశ్వరరావు, మూలబొడ్డవర పంచాయతీ సర్పంచ్ దేవాపురపు మీన, ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ సంతోషికుమారి, ఎస్.కోట పంచాయతీ ఈఓ పాత్రో, వైస్ సర్పంచ్ అప్పారావు, వైసీపీ నాయకులు బి.మురళీరాజు, డి.దేముడు, కే.వీరన్న, శ్రీరాములు, పి.రామకృష్ణ, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బుజ్జి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగి జావ పంపిణీ : ఎంఇవో



**వంగర, మార్చి 21 ప్రభాతవార్త :** జగనన్న గోరుముద్ద లో భాగంగా వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. మండల విధాశాఖాదికారి వై.దుర్గారావు ఈకార్యక్రమాన్ని ప్రారంభించన అనంతరం రాగి జావవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రుచికరమైన రాగిజావను విద్యార్థులకు అందించడం మంచి ఆరోగ్యానికి నాందిగా అభివర్ణించారు. దీనివలన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు 250 క్యాలరీల శక్తి 12 గ్రాముల ప్రోటీన్స్, హైస్కూల్ విద్యార్థులకు 700 క్యాలరీల శక్తి ,20 గ్రాముల ప్రోటీన్స్ అందుతాయన్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే వివిధ సమస్యలతో బాధపడేవారు కూడా దీనిని హ్యాపీగా లాగించవచ్చన్నారు. రాగి జావ అద్భుతమైన పోషకాహార ప్రొఫైల్‌ను కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానో పాధ్యాయులు ఎం.రమణమ్మ, కె.పారినాయుడు, ఎస్ఎంసి చైర్మన్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాగి జావతోనే పోషకాహారం



**వీరఘట్టం, మార్చి 21 ప్రభాతవార్త :** రాగి జావతోనే చక్కని పోషకాహారం అందుతుందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటిసి జంపు కన్నతల్లి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పప్రి విజయ కుమారిలు అన్నారు. మంగళవారం జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పిల్లలకు తగినంత ఐరన్, కాల్షియం అందించి రక్తహీనతను నివారించేందుకు వీలుగా జగనన్న గోరుముద్దలో భాగంగా రాగి జావను చేర్చడం జరిగిందన్నారు. ఈ పథకం 1 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అమలు అవుతుందన్నారు. ఎంఇఓ పప్రి కృష్ణమూర్తి మాట్లాడుతూ పరీక్షల సమయంలో మంచి ఆహారం మరింత ప్రాధాన్యత కలిగి ఉంటుందని చెబుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు దూసి నాగమణి, సుధీర్, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## పోషక విలువల త్రోవ...రాగి జావ..



**రేగిడి, మార్చి 21 ప్రభాతవార్త :** విద్యార్థులంతా పోషకాహారం భుజించి, సంపూర్ణ ఆరోగ్యవంతులై శారీరక, మానసిక వికాసాన్ని పొందాలని రేగిడి మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు అన్నారు. మండలంలో గల బూరాడ ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు రాగి జావను అందజేసే కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంనకు వైస్ ఎంపీపీ వావిలపల్లి జగన్మోహనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక విలువలను ఈ రాగి సంకటి పెంపొందిస్తుందని అన్నారు. పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా భోజనంతో పాటు సోమవారం, బుధవారం, శుక్రవారం వేరుశనగ చిక్కిలను అందజేస్తుండగా, మిగిలిన మంగళవారం, గురువారం, శనివారం ఈ రాగి జావను భోజనానికి ముందుగా అందజేయనున్నట్లు తెలిపారు. ఒక్కో విద్యార్థికి పది గ్రాముల రాగి పొడరు, పది గ్రాముల బెల్ల పొడర్లను కేటాయిస్తుండగా ఒక గ్లాసు రాగి జావను వండించి అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం రాగిజావను ఎలా వండాలో తెలిపేలా పంపిన వీడియోను ఎండిఎం నిర్వాహకులకు చూపించి తర్ఫీదునిచ్చామని, ఆ ప్రకారమే సిద్ధం చేశారని ఎంఇఓ వరప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్ట భద్రులు గెలుపు వైసిపికి ఇచ్చిన తీర్పు : బేబినాయన



**బొబ్బిలి, మార్చి 21 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఇచ్చిన తీర్పు వైసిపికి ఇచ్చిన ప్రధమ తీర్పుఅని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు అన్నారు. మంగళవారం స్థానిక దర్బార్ మహాల్లో విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు ఇది వైసిపి ప్రభుత్వానికి మొదటగా ఇచ్చిన బహుమతి అన్నారు. తెలుగుదేశం అభ్యర్థికి ఓటువేసి గెలిపించిన ప్రతీ ఒక్కరూ నా ధన్యావాదాలన్నారు. ఈ తీర్పుతో వైసిపి నాయకులు నిస్పృహతో ఉన్నారో అర్థకానుంది. వచ్చే ఎన్నికల్లో ఇంతకు రెండింతలు ఉత్సాహంతో ముందుకొచ్చి ఓటువేసి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు.ఓడి పోతారని భయంతోనే అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీధళిత ఎమ్మెల్యేపై వైసిపి ఎమ్మెల్యేలు చేసినదాడికి కండిస్తున్నామని అన్నారు. ఇలాంటి దాడులు మానుకోకపోతే ప్రజల ఆగ్రహాన్ని చవి చూడక తప్పదన్నారు.

## ఆకాల వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్నా మొక్క జొన్న రైతు



**గుర్ల, మార్చి 21 ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా వాతావరణ మార్పులుతో అకాల వర్షాలు కారణంగా మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం కలిగించిందని మండలంలో గుజ్జంగివలస, పల్లిగండ్రేడు, పాలవలస, పకీరుకిత్తాలి, జమ్ము, పల్లి గండ్రేడు, తెట్టంగి తదితర గ్రామాలలో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆదివారం, సోమవారం సాయంత్రం వర్షంతో పాటు తీవ్ర ఈదురు గాలులు విలయ తాండవం చేయడం తో మొక్కజొన్న పంట మొత్తం నేలమట్టం అయ్యింది. పంట మరో 20 రోజులలో చేతికి అందిన పంట నెలకొరగడం తో తీవ్రంగా నష్టపోయిమని రైతులు అంటున్నారు.ఎకరా మొక్కజొన్న సాగు చేయడానికి 20 వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట చేతికి అందే సమయం లో ప్రకృతి కన్నెర్ర చేయడంతో నష్ట పోయామని రైతులు అంటున్నారు.ఆరుగాలం కష్ట పడి పండించిన పంట పోవడం తో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని అన్నదాతలు కోరుచున్నారు. మండలం మొత్తం మీద 2250 ఎకరాల లో రైతులు మొక్క జొన్న సాగు చేసి నట్లు వ్యవసాయశాఖ అధికారి తిరుపతి రావు తెలిపారు.మండలం లో ప్రతి ఆర్బికె పరిధి లో ఎంత మేరకు మొక్కజొన్న పంట నష్టం వాటిల్లిందని పరిశీలించమన్నారు.ప్రాధమికంగా మండలం లో 650 ఎకరాల లో పంట నష్టం జరిగి నట్లు గుర్తించమన్నారు.ఈ నివేదికను జిల్లా అధికారులకు అందచేస్తామని తెలిపారు.

## ఆస్తి, ఖాళీస్థలాలపై పన్నులు చెల్లించండి

### – వడ్డీ మినహాయింపు రాయితీ పొందండి!



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 21 ప్రభాతవార్త :** ఆస్తిపన్ను, ఖాళీస్థలాల పన్నులను ఏకమొత్తంలో చెల్లించి వడ్డీ మినహాయింపు రాయితీలు పొందాలని నగర పాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు కోరారు. మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో వడ్డీమాఫీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పన్ను బకాయిలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం మాఫీ చేసిందని చెప్పారు. ఈ నెలాఖరులోగా ఏకమొత్తంలో ఎటువంటి బకాయిలు లేకుండా పన్నులు చెల్లించినట్లయితే వడ్డీ మాఫీ జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యాపారులను కోరారు. ఇందుకోసం నగరపాలక సంస్థలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాశం, కార్యదర్శి రవ్వా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 40వ వార్డులో శ్రీనూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవం

## పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



40వ వార్డు ఏకెసి కాలనీ నందు అమావాస్య పుర్వదినాన శ్రీ నూకంబిక అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త, వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంఎస్‌ఎంఈ డిసి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ అమావాస్య పర్వదినాన నూకాంబిక అమ్మవారిని ప్రజలందరు దర్శించుకొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని నూకాంబిక అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా బ్లేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రినాద్, వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పివి సురేష్, నమ్మి శ్రీను, వార్డు ప్రెసిడెంట్ సోమాదుల సురేష్‌కుమార్ స్థానిక సభ్యులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదో వార్డులో 'జగనన్న గోరుముద్ద'



ఆరిలోవ, మార్చి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'జగనన్న గోరుముద్ద' పథకంలో భాగంగా పిల్లలకు రాగి జావ పంపిణీ చేసే కార్య క్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారం భించారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక 10వ వార్డు ఎస్‌జి నగర్‌లో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు రాగి జావ పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎడ్యుకేషన్ వెల్ఫర్ డెవలప్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి హాజరై పిల్లలకు రాగి జావ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, పి.శ్రీహరిరావు, వైఎ జామువా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ రాజు, చింత శ్రీను, హెచ్‌ఎం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపిత బ్రహ్మకుమారీస్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ సంయుక్తంగా ఉగాది సంబరాలు

## -జర్నలిస్టులకు ఉగాది కిట్ల పంపిణీ - పలువురు సత్కారాలు

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



శ్రీ శుభకృత్ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు సిరిసంపదలు, ఆనందాలు నిండాలని జీవీఎంసి అదనపు కమిషనర్ డా. వై.శ్రీనివాసరావు కోరారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ వైజాగ్ జర్నలిస్టు ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది శోభకృత నామ సంవత్సర ఉత్సవాలను మంగళవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు. బ్రహ్మకుమారి రామేశ్వరి మాట్లాడుతూ ఉగాది అనేది ప్రత్యేక సమయం సందర్భం బట్టి నిర్వహించుకుంటామని చెప్పారు. కర్ణాటక మహారాష్ట్రలో కూడా మన తెలుగు వాళ్ళతో కలిసి ఒకే సారి నిర్వహిస్తారని అన్నారు. ఈ నేపధ్యంలో వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సమాజానికి సేవలందించే మీడియా మిత్రులందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ ఉగాది నుంచి అందరికీ అంతా బాగుంటుందని అన్నారు. 8సార్లు మెడికల్ క్యాంప్‌లు విజెఎఫ్ తరుపున నిర్వహించడం జరిగిందన్నారు. విజెఎఫ్ ప్రతినిధులు నాగరాజ్ పట్నాయక్, దాడి రవికుమార్, ఇతర కమిటీ సభ్యుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. అనంతరం డా.వై.శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు విశాఖ సమాచారం వ్యవస్థాపకులు ఎస్ వీరభద్రరావు, వైజాగ్ జర న్లిస్టు ఫోరం కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజు పట్నాయక్ కమిటీ సభ్యులు ఎంఎస్ఆర్ ప్రసాద్, ఈరోతి ఈశ్వరావు, బ్రహ్మకుమారి సత్యవతి, ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులకు ఉగాది కిట్‌లను అందజేశారు.

# క్రైస్తవుల సమస్యల పట్ల సిఎం జగన్ ప్రత్యేక దృష్టి

## చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ



జగదాంబ, మార్చి 21,ప్రభాతవార్త

తూర్పు గోదావరి, జగ్గంపేట యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సభకు అధ్యక్షత వహించిన యుపిఎ అధ్యక్షుడు కె.జాన్‌వెస్లీ మాట్లాడుతూ క్రైస్తవులంతా ఐకమత్యంగా ఉండాలని, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను శాంతియుతంగా అరికట్టాలని, ఎదుర్కొవాలని చెప్పారు. ముఖ్యఅతిథి జాన్‌వెస్లీ మాట్లాడుతూ నిన్ను వలే నీ పొరుగువారినీ ప్రేమించుము అనే యేసుక్రీస్తు చెప్పిన మాటలను మనందరం ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందనిచెప్పడం జరిగింది. క్రైస్తవ్యం అంటేనే శాంతి, సహనం, ప్రేమ, నమ్మకం, దయ, కలిగి ఉండడమేనన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవుల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగాఐదు వేల రూపాయలు గైరవ వేతనాన్ని అర్హులైన సంఘకాపరులకు అందించడం జరుగుతుందన్నారు. అధేవిధంగా జెరూసలేం వెళ్ళే యాత్రికులకు 60 వేల రూపాయలు రాయితీని దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవారికి ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో సిఎల్ఎఫ్ నాయకులు జైకుమార్, జాషువా, జగ్గంపేట మండలం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ క్రిస్టియన్ సెల్ నాయకులు అధిక సంఖ్యలో సభ్యులు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# డిజిట్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కింద మూడు కొత్త హెల్త్ ప్లాన్‌లు

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

ఇండియాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ తన హెల్త్ ఇన్సూరెన్స పోర్ట్‌ఫోలియోనున మరింత బలోపేతం చేసుకునేందుకు డిజిట్ హెల్ కింద మూడ కొత్త ఆరోగ్య పాలసీలను ప్రారంభించింది. డిజిట్ డబుల్ వాలెట్స్ ప్లాన్, డిజిట్ ఇన్ఫినిటీ వాలెట్ ప్లాన్ డిజిట్ వరల్డ్‌వైడ్ ట్రీట్‌మెంట్ ప్లాన్, ఈ పాలసీ హోల్డర్లకు డబుల్ బ్యాకప్ సమ్ ఇన్సూర్డ్ ను అందిస్తుంది. ఇది ఎన్ఫై రూపంలో అదే సంవత్సరంలో వారు ఎంచుకున్న సమ్ ఇన్సూర్డ్‌కు డబుల్ యాక్సెస్ ను అందిస్తుంది. డిజిట్ వరల్డ్ వైడ్ ట్రీట్‌మెంట్‌తో ప్రపంచంలోని ఏ మూలైనా మీరు చిక్సిత చేయంచుకునే అవకాశం వుంది. డిజిట్ వరల్డ్ వైడ్ ట్రీట్‌మెంట్ ప్లాన్ పాలసీదారులు భారతదేశంలోనే కాక ఏ దేశంలోనైనా చికిత్స చేయించుకునే సౌలభ్యన్ని అందిస్తుంది.

# దక్షిణ నియోజకవర్గంలో రైతుబజార్ ఏర్పాటుపై ఎమ్మెల్యే వాసుపల్లికి వినతి

జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్‌ను కలిసి దక్షిణ నియోజకవర్గంలో రైతుబజార్ ఏర్పాటు చేయాలని కోరుతూ సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు సారథ్యంలో ఎమ్మెల్యేకు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రంను అందచేసారు. దక్షిణ నియోజకవర్గంలో ప్రజలకు సబ్సిడీ ధరలకు కూరగాయలు లభించే విధంగా ఒక రైతుబజార్ ఏర్పాటు చేయాలని, సబ్సిడీ ధరలకు కాయగూరలు కొనాలంటే ప్రజలు దూరప్రాంతాల్లో గల రైతుబజార్లకు వెళ్ళవలసి వస్తుందని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ రైతుబజార్ ఏర్పాటు చేస్తానని సంస్థ సభ్యులకు హామీ ఇచ్చారు. ఉగాదిని పురస్కరించుకుని సంస్థ సభ్యులు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా సభ్యులు నాగమణి, సుజాత, రత్న, ఉమాదేవి, రమారపియ, ఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాది దిల్ సే హాలీం సెంటర్ ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త



విశాఖపట్నం జగదాంబ జంక్షన్లో 42వ వార్డు అధ్యక్షులు షేఖ్, యాసిన్ హైదరాబాది దిల్ సే హాలీం సెంటర్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జీయ్యాని శ్రీధర్, కార్పొరేటర్లు, ఉరుకూటి నారాయణరావు, కె అనిల్‌కుమార్‌రాజు, జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.



# యోగ సిద్ధాంజనేయ స్వామికి సింధూర అర్చన

జగదాంబ, మార్చి 21,ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యనగర్లో వేంచేసిఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామికి ఆలయ అర్చకులు ఎ.శ్రీకాంత్‌ఆచార్యలు శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో సంధూర అర్చన ప్రత్యేకపూజలు నిర్వహించారు. సన్నిధిలో భక్తులచే సామూమికంగా సుందరకాండ పారాయణం జరిగింది. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవ స్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖరక్, ఎస్.సోమరాజు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# స్టార్టప్‌ల ప్రోత్సాహంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

## గీతంలో ఎస్‌టిపిఐ అదనపు డైరెక్టర్ డా.సురేష్



రుషికొండ, మార్చి 21, ప్రభాతవార్త

దేశంలో సాఫ్ట్‌వేర్ ఎగుమతులను ప్రోత్సహించడంతో పాటు 2025 సంవత్సరం నాటికి 10వేల స్టార్టప్ లను ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యం అని దీనికి గాను సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిపిఐ) ప్రత్యేకంగా యువత పై దృష్టి సారించందని ఎస్‌టిపిఐ డిప్యూట ఈడైరెక్టర్ డా.బి సురేష్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిదా ్యలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం మరియు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశంలో ప్రతి 29 రోజులకు ఒక యూనికార్న్ స్టార్టప్ ఏర్పాటు అవుతోందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు అయ్యే స్టార్టప్‌లలో ప్రస్తుతం అధిక శాతం దక్షిణ భారత దేశంలోనే ఏర్పాటవుతున్నాయని ఆయన తెలిపారు. యువతలో నూతన ఆలోచనలు ఇంక్యుబేషన్ కేంద్రాల నుంచి స్టార్టప్ లుగా మారే క్రమంలో కేవలం 10నుంచి 15శాతం మాత్రమే విజయవంతం అవుతున్నాయని దీనిని 30నుంచి 35శాతం వరకు పెంచేందుకు ఎస్‌టిపిఐ ప్రత్యేక ప్రణాళికలను సిద్ధంచేసిందన్నారు. ప్రధాన ఐటి కంపెనీలు కీలకమైన నగరాలకు మాత్రమే పరిమితం అవుతున్నందున ద్వితీయ తృతీయ శ్రేణి నగరాలలో స్టాఫ్ట్‌వేర్ సంబంధ కంపెనీల ఏర్పాటుకు తాము కృషి చేస్తున్నట్లు వెల్లడించారు సరికొత్త ఐటి టెక్నాలజీ పై పరిశ్రమలు ఏర్పాటుకు దేశవ్యాప్తంగా 22కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కృత్రిమ మేధ, ఫిన్‌టెక్, వ్యవసాయ రంగం, బ్లాక్‌చైన్‌లలో స్టార్టప్ లను ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విశాఖతో పాటు కాకినాడ, విజయవాడ, తిరుపతి పట్టటణాలలో ఎస్‌టిపిఐ విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన తెలిపారు విద ఆయర్ధులు నూతన అలోచనలతో ముందుకు వస్తే వారిని స్టార్టప్‌ల ఏర్పాటు దిశగా నడిపించేందుకు దేశ ప్రగతిలో భాగాస్వామ్యలను చేసేందుకు ఎస్‌టిపిఐ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరీష అధ్యక్షత వహించగా ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శ్రీనివాస్, కంప్యూటర్ సొసైటీ ఆప్ ఇండియా విద్యార్థి విభాగం అద్యక్షుడు అభిజీత్ తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతి పరీక్ష కేంద్రాలకు విద్యుత్ అంతరాయం కల్గకుండా చూడాలి

## సిఎండి సంతోష్‌రావుతో భేటీయైన సీతారాం



జగదాంబ, మార్చి 21, ప్రభాతవార్త

వచ్చేనెల మూడో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలకు అనుబంధంగా ఉన్న ప్రాంతాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్సీపిసిఆర్) సభ్యులు డా.గొండు సీతారాం సూచించారు. మంగళవారం సీతమ్మధారలోని ఎపిఇపిడిసిఎల్ కార్యాలయంలో సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్‌రావుతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ సంస్థ పరిధిలో ఉన్న అన్ని జిల్లాలల్లో పదోతరగతి పరీక్ష సమయంలోఆయా కేంద్రాల ప్రాంతాల్లో విద్యుత్‌రఫరాలో ఇబ్బందులు తలెత్తితే యుద్ధప్రాతిపదికన ఎటువంటి చర్యలు తీసుకోనున్నారని, ఎంత మంది సిబ్బందిని సంసిద్ధంగా అందుబాటులో ఉంచుతున్నారని అడిగి తెల్సుకున్నారు. అంతేకాకుండా పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే యుద్ధప్రాతిపదికన ఎటువంటి చర్యలు తీసుకోనున్నారని పరీక్ష కేంద్రాల ప్రభుత్వ,ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల యాజమాన్యాలపై విద్యుత్ పెండింగ్ బిల్లులపై తాత్కాలిక ఒత్తిడి పెంచడం, విద్యుత్ సరఫరా నిలిపివేయడ వంటి విషయాలపై ఈ భేటిలో సిఎండితో చర్చించారు. ఎపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్రంలో ఏఒక్క పదోతరగతి పరీక్ష రాసే విద్యార్థి ఇబ్బందులు పడకూడదన్నది ఉద్దేశ్యంతో కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సమన్వయంతో ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి సంస్థల ఉన్నతాధికారులకు ఆదేశించడమైనదని డా.గొండు సీతారాం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణాధికారి రమేష్, ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి శ్రీలత, లావన్య, సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శులు రజని, కనకలక్ష్మి, శిరీష, సిఆర్పీఎఫ్ ప్రతినిదులు డాక్టర్ బి.శకుంతల, పి.శేఖర్, డాక్టర్ జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# విమ్స్‌లో ప్రత్యేక వైద్య సేవలు

## - ఏడాదిలో 486 న్యూరో సర్జరీలు - త్వరలో సిటీ డయాగ్నోస్టిక్ భర్తీకి రంగం సిద్ధం - ఆరోగ్యశ్రీ పథకంలో ఎన్నో రకాల ఉచిత వైద్య సేవలు

## : విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు

ఆరిలోవ, మార్చి 21, ప్రభాతవార్త



విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో ఏడాది వ్యవధిలో 486 సర్జరీలు చేశామని విమ్స్ డైరెక్టర్ కె. రాంబాబు అన్నారు. ఈమేరకు మంగళవారం విమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ సంబంధిత చికిత్సలెన్నో జరిపించామని, ఆర్థో సేవలు, 70 మందికి సీఆర్‌డీ థెరపీ, హెడ్, నీ ట్రాన్సప్లాంటేషన్, స్పైనల్ లాప్రోస్కోపీ వంటి సేవలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. నిత్యం విమ్స్‌కు కనీసం 600 నుంచి 700 ఓపీలుంటాయని, 200లకు తక్కువ లేకుండా ఇన్‌పేషంట్లు ఉంటున్నారని గుర్తు చేశారు. తమ వద్ద ఐసీయూ, వెంటిలేటర్, ప్రత్యేక వైద్యుల సహాయం అందుబాట్లోనే ఉంటాయని, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గడ్ ప్రాంతాల నుంచి రోగులొస్తున్నారన్నారు. త్వరలో స్పెషల్ రిహాబిలిటేషన్ సెంటర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో త్వరలో విమ్స్‌లో స్పెషల్




రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు కానుందని, ఇప్పటికే టెండర్లు పూర్తియ్యాయని, ఆ సెంటర్ కనుక విశాఖలో ఏర్పాటైతే అది తొలి సెంటర్ అవుతుందని డైరెక్టర్ రాంబాబు స్పష్టం చేశారు. వైద్య పరికరాలు వస్తే వైద్యం చేసేందుకు వైద్యులు సిద్ధంగా ఉన్నారన్నారు. అందుకోసం ఓ హాలుతో పాటు 20 బెడ్లు, గ్రౌండ్, క్రీడా పరికరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశామన్నారు. విమ్స్‌లో పనిచేసేందుకు వైద్య సిబ్బంది ఆశక్తి చూపిస్తుంటారని, ఇక్కడన్ని రకాల వసతులుండడంతో పాటు ప్రభుత్వ సహాకారం కూడా కారణమన్నారు. సిబ్బంది లంచం తీసుకుంటే పిర్యాదివ్వచ్చని, సమయపాలన ఇక్కడ కచ్చితంగా పాటిస్తున్నామన్నారు. అదే విధంగా ఇక్కడ త్వరలో సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ కూడా రానుందని, నగరంలో మరే ఆసుప్రతిలోనూ లేనంతగా ఉచితంగా సేవలు అందుబాటులోనే ఉంటాయన్నారు. కేథల్యాబ్ సేవలు కూడా రానున్నాయన్నారు. రోగులు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. త్వరలో 35 స్పెషల్ వైద్యుల పోస్టుల్ని భర్తీ చేస్తున్నట్లు తెలిపారు.

### ఆరోగ్యశ్రీ పథకానికి స్పెషల్ టీమ్

విమ్స్‌లో మరెక్కడా లేని విధంగా ఆరోగ్య శ్రీ పథకం పరిశీలనకు 15 నుంచి 20 మందితో కూడిన ప్రత్యేక వైద్యుల బృందాన్ని ఏర్పాటు చేశామని డైరెక్టర్ తెలిపారు. ఆరోగ్య శ్రీలో పూర్తి ఉచితంగానే వైద్య సేవలుంటా యన్నారు. పల్మనాలజీ, చెస్ట్. ఫిజీషయన్, ఈఎన్‌టీలో కాక్లియర్ ఇంప్లాంటేషన్, జనరల్ మెడిసిన్, వైరల్ జ్వరాలైన మలేరియా, టైఫాయిడ్ తదితర వాటికి ఆత్మ సాక్షిగా సిబ్బంది వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. విమ్స్‌లో 33 మంది వైద్యులు, 212 మంది నర్సులు, 200 మంది వైద్య సిబ్బంది, 70 మంది కార్యాలయ సిబ్బంది, 40 మంది టెక్నీషియన్లు, నలుగురు ఫిజియో థెరపిస్టులు, 70 మంది పారిశుద్ధ్య సిబ్బంది, 50 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. విమ్స్‌లో ప్రభుత్వ సహాకారంతో మరింత మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రయత్నిస్తున్నామని, అందరూ సహకరించాలని డైరెక్టర్ రాంబాబు స్పష్టం చేశారు.

# గీతంలో ప్రపంచ నీటి దినోత్సవం




రుషికొండ, మార్చి 21, ప్రభాతవార్త

ప్రపంచ నీటి దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గీతం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా.ఎ శ్రీనివాస్ ప్రత్యేక ర్యాలీని ప్రారంబించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షిత జలవనరుల లభించకపోవడం వల్ల ఏటా ప్రపంచంలో 1.4 మిలియన్ల జనాభా మరణిస్తున్నారని 74మిలియన్ల మంది వివిధ రకాల రోగాలతో జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతి నలుగురిలో ఒకరు మాత్రమే రక్షిత నీటిని వినివయోగిస్తున్నారని తెలిపారు. సోగానికి పైగా ప్రపంచ జనాభ పరిశుభ్రతలేని వాతావరణలో తాగు నీటిని ఉపయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2050 నాటికి ప్రపంచ నీటి అవసరాలు 55శాతం మేర పెరుగనున్నాయని ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లుతో పాటు గీతం స్కూల్ ఆప్ సైన్స్ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన ఆనరు. గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి లక్ష్మమ్మ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు డాక్టర్ సురేష్ కుమార్, టి మాలతి తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థుల షిప్‌యార్డ్ సందర్శన



రుషికొండ, మార్చి 21, ప్రభాతవార్త

యువతలో నాయకత్వ లక్షణాలను, వివిధ అంశాలపై లోతైన అవగాహన పెంచడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం యంగ్ లీడర్స్ ప్రోగ్రామ్ ను ప్రారంభించిందని కార్యక్రమ మార్గదర్శిగా వ్యవహరిస్తున్న బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొ.ఖాశింబీబి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వివిధ విభాగాల నుంచి 30మంది ఔత్సాహికులను యంగ్ లీడర్స్ ప్రోగ్రామ్‌కు ఎంపిక చేసినట్లు తెలిపారు వివిధ వర్క్‌షాప్ లు వ్యక్తిత్వ వికాసం తరగతులతో పాటు స్థానిక పరిశ్రమలను సందర్శించడం అక్కడి నిపుణలతో ముఖాముఖి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ను గీతం విద్యార్థులు సందర్శించారు పరిశ్రమలో భద్రత అంశాలు నౌకా నిర్మాణ విశేషాలను ఆయా విభాగాల నిపుణులు, వివరించారు. జాతి నిర్మాణంలో షిప్‌యార్డ్ పాత్ర ప్రస్తుత ప్రాజెక్టుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. షిప్‌యార్డ్ ప్రస్తుత సీనియర్ ఇంజనీర్ గీతం పూర్వ విద్యార్థి శాంతి కుమార్ గీతంతో తన అనుబంధాన్ని విద్యార్థులకు వివరించారు.


**PUBLIC NOTICE**

**POWER TECHNOLOGIES PARTNERSHIP FIRM**

executed by partners (1) Ketha Lakshmi Narayana S/o Nageswara Rao (Late) and (2) Kandula Nageswara Rao S/o Appala RAju (Late) from April 11th 2020 to Jan 25th 2022.

ఈ Firm నుండి Sri Kandula Nageswara Rao గారు తేది. 25-01-2023న రిటైర్ అయ్యారు. సదరు తేదీ నుండి Kandula Nageswara Rao గారికి Power Technologies Firmకి సంబంధించిన ఏవిధమైన లావాదేవీలు సంబంధించబడవు మరియు ఎవ్వరును ఆయనతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. ఈ విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు, ఇబ్బందులు ఉన్నయెడల **ఫోన్ నెం. 9492820668** కు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

**MANAGING PARTNER**
**POWER TECHNOLOGIES**



यूनियन बैंक యూనియన్ బ్యాంక్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**పెందుర్తి బ్రాంచ్-14261**
**బిఆర్‌టిఎస్ రోడ్డు, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016, ఫోన్: 0891-2719535**

**[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 10/11/2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 21,18,549.78 (అక్షరాల ఇరవై ఒక్క లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు డబ్బై ఎనిమిది పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): శ్రీమతి మానెల్లి లక్ష్మి కుమారి మరియు శ్రీ మానెల్లి గురుప్రసాద్** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **20-03-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెందుర్తి బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 21,18,549.78 (అక్షరాల ఇరవై ఒక్క లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు డబ్బై ఎనిమిది పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(గాజువాక జాయింట్ ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 5975/1987 ప్రకారం శ్రీమతి మానెల్లి లక్ష్మి కుమారి పేరున గల ఆస్తి).** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గాజువాక సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గాజువాక, మింది గ్రామం, సర్వే నెం.10/4 నందు 368 చ॥గ॥ లేదా 307.697 చ॥మీ॥ ఖాళీ స్థలం యావత్తు. **1వ ఐటమ్ 208 చ॥గ॥లకు హద్దులు:** తూర్పు: ఏటి అమ్మలు స్థలం, దక్షిణం: శిగటపు కృష్ణారావు యొక్క స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ఐటమ్ నెం. 02. **2వ ఐటమ్ 160 చ॥గ॥లకు హద్దులు:** తూర్పు: శేషు జగన్నాధం స్థలం, దక్షిణం: ఐటమ్ నెం.01, పడమర: ఏటి అమ్మన్నమ్మ స్థలం, ఉత్తరం: రోడ్డు.

**తేది: 20.03.2023**
**ప్రదేశం: విశాఖపట్నం**

**సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



यूनियन बैंक యూనియన్ బ్యాంక్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**Dr. ఎల్ బి కాలేజ్ బ్రాంచ్**
**రామాటాకీస్ రోడ్డు, రేసపువానిపాలెం, విశాఖపట్నం-530013, ఫోన్: 0891-2546767**

**[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 21/11/2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 5,83,009.57 (అక్షరాల ఐదు లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది రూపాయలు మరియు యాభై ఏడు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ దిక్కల సుధాకర రావు మరియు శ్రీమతి దిక్కల సుమతి** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **20-03-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ బి కాలేజ్ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 5,83,009.57 (అక్షరాల ఐదు లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది రూపాయలు మరియు యాభై ఏడు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(గోపాలపట్నం ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 1784/2009 ప్రకారం దిక్కల సుధాకరరావుకి చెందిన ఆస్తి).** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం సబ్-రిజిస్ట్రార్, వెంకటాపురం గ్రామం, "D.A.R. నగర్", సర్వే నెం.168/1, ప్లాట్ నెం. 58 నందు మొత్తం 266.00 చదరపు గజాల విస్తీర్ణం స్థలం మరియు అందులోని ఆర్‌సిసి (G+1) బిల్డింగ్. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 59 లోని డి.నెం:5-61/3 కలిగిన ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు గున్న అమ్మాయి, భర్త: మాదన్నకు చెందినది, దక్షిణం: ప్లాట్ నెం.63, పశ్చిమం: ప్లాట్ నెం.56 & 57, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు.

**తేది: 20.03.2023**
**ప్రదేశం: విశాఖపట్నం**

**సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## సీతంలో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌పై ఒకరోజు కార్యశాల



మాధవధార, మార్చి 21 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యశాఖ, భూగర్భ జలాలశాఖ ద్వారా జలదినోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక రోజు కార్యశాల భూగర్భ జలశాఖ ఉప సంచాలకులు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖలలోని పలువురు ప్రముఖులు జలవనరుల గూర్చి, జల సరఫరా వనరుల పునరుద్ధరణ గూర్చి, జలం ప్రాముఖ్యత గూర్చి ప్రసంగించారు. జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్, విటి రామారావు, చిరుధాన్యాలు ఆరోగ్యపరంగా అత్యుత్తమైనవేకాక, అతి తక్కువ నీటితో పండించవచ్చని సోదాహరణంగా వివరించారు. తోటపల్లిలో ఇంజనీరు రామచంద్రరావు ప్రభుత్వ ప్రాజెక్టుల గురించి, ఆయా ప్రాజెక్టుల వలన నీటి సరఫరా పొందుతున్న పంటల వివరాల గురించి వివరించారు. లక్ష్మీనారాయణ, ప్రాజెక్ట్ డైరెక్టర్, సూక్ష్మ నీటి పారు దలశాఖ, ప్రసంగిస్తూ వినూత్న నీటి పారుదల పథకాల ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ సూపరిండెంటింగ్ ఇంజనీర్ బి.ఉమాశంకర్ గత కొద్ది సంవత్సరాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గ్రామీణ ప్రాంతాల్లో సాధించిన ప్రగతిని కొనియాడుతూ వివరాలను తెలిపారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు వైవి రమణ మనుష్యులకు వృక్ష సంతతికే కాక పాలనూ మాంస కృత్తు లనూ ప్రసాదించు జంతు సంతతి అభివృద్ధికి నీటి వనరులు ముఖ్యమని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు అవగాహన వలన నీటికొరతను నివారించ వచ్చు నని, చిన్న చిన్న ప్రయత్నాలైనా సమష్టి కృషితో పెద్ద పెద్ద ఫలితాలను సాధించవచ్చునని తెలిపారు. తేనె పిట్ట ప్రయత్నం అనే పిట్ట కథ ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకొన్నారు. శశిభూషణరావు సభికులందరి చేత జల సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సభలో ప్రభుత్వోద్యోగులు సీతం కళాశాల అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగానూ అభినందిసూ బొత్స ఝాన్సీలక్ష్మి, బొత్సనారాయణ సందేశాలు పంపించారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న బోదపు గోవింద్



యలమంచిలి, మార్చి 21 ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి కృష్ణాపురం గ్రామాల్లో నూకాంబిక అమ్మవారిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీ రాజ్ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ ఎంపీపీ బోదుపు గోవింద్ దర్శించుకున్నారు. మంగళవారం కొత్త అమావాస్య సందర్భంగా యలమంచిలి మండలంలో గల నూకాంబిక అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యలమంచిలి మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా జగనన్న గోరుముద్ద- రాగిజావ ప్రారంభం



అరకులోయ, మార్చి21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం రాష్ట్రంలో గోరుముద్దలో భాగంగా ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసిన రాగిజావ కార్యక్రమం అరకులోయ మండలంలో ఘనంగా ప్రారంభమయ్యింది. దీనిలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి భారతీరత్నం నేతృత్వంలో జగనన్న గోరు ముద్ద రాగి జావ పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ రంజిపల్లి ఉషారాణి, మండల జడ్పిటిసి శెట్టి రోషిని, తహశీల్దార్ వేణుగోపాల్, ఇన్‌చార్జి ఎంపీడీవో రాంబాబు, ఎంపిటీసీలు దురియా ఆనంద్ ఎల్బి భీమరాజులు ఎంఈఓ భారతీయ రత్నంతో కలిసి విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నిర్ణయాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు రక్త హీనతపై చర్చా గోష్టి



గొలుగొండ, మార్చి 21 ప్రభాతవార్త

పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గొలుగొండ కెజిబివిలో కిషోర బాలికలకు రక్తహీనత, బాల్య వివాహాలపై చర్చా గోష్టి నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గొలు గొండ సిడిపిఓ గౌరి, కేజీబీవీ ప్రిన్సిపల్ సుధ, బిపిఎ కిరణ్ హెల్త్ డిపార్ట్‌మెంట్, గొలుగొండ అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారమే లక్ష్యంగా జగనన్న గోరుముద్ద

గొలుగొండ, మార్చి 21 ప్రభాతవార్త

మండలం జగనన్న గోరుముద్ద కార్యక్రమం వైభవంగా ఆయా పాఠశాలల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఏఎల్ పురం, చీడిగుమ్మల, జోగంపేట హైస్కూల్‌తో పాటు మండలంలో అన్ని ప్రధాన పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలలో జగనన్న గోరుముద్ద ప్రారంభించారు. జెడ్‌పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, మేజర్ పంచాయితీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, ఎంపీపీ గజ్జల పు మణికుమారి, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోజల సుజాత ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్దలో భాగంగా నూతనంగా ప్రవేశపెట్టిన రాగిజావను అట్టహాసంగా ప్రారంభించిన అనంతరం పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు, జీవీఎల్ నాగేంద్ర, బోస్ భారతి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఇంత శ్రద్ధ వహించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఒక్కరే అని అలాగే అనేక పథకాల ద్వారా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని దీనిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తడి గైరంపేట సర్పంచ్ పత్తి రమణ, విద్యా కమిటీ చైర్మన్ రామలక్ష్మి కమిటీ సభ్యులు తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్వీనగర్ వీధుల్లో ఊరేగిన నుకాంబిక అమ్మవారి ఘటాలు

### భక్తుల శోభతో సంతరించుకున్న సంబరాలు, ఘటలా ఊరేగింపులో పాల్గొన్న సీఐ అశోక్ కుమార్ దంపతులు



గూడెంకొత్తవీధి, మార్చి 21 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో ఆర్వి నగర్ గ్రామంలో కొత్త అమావాస్య ఉగాది దినం పురస్కరించుకొని గ్రామంలో కొలువై ఉన్న నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుంది. ప్రత్యేక ఆకర్షణగా తీన్మార్ డబ్బులు విద్యుత్ అలంకరణలు బాణాసంచా పేలుళ్లతో మంగళవారం నూకాంబిక అమ్మవారి ఘటాలు ఆర్వి నగర్ వీధుల్లో ఊరేగుతూ గ్రామస్తుల దీవెనలు పొందుతూ ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ దంపతులు ఘటాలు మోసుకుంటూ వీధుల్లో నడిచి దేవుళ్ళుపై ఉన్న భక్తిని చాటారు. అనంతరం ఆర్వినగర్ గ్రామస్తులతో సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర మహో త్సవాలు నిర్వహించాలని గ్రామస్తులకు తెలిపారు. గ్రామ ఆరాధ్య దైవంగా భావించే నూకాంబిక అమ్మ వారి ఘటాలు ఎత్తుకొని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ దంపతులు తమ భక్తిని చాటుకోవడం ఎంతో సంతోషకరమని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అంజి గ్రామ పెద్దలు జగన్నాథం నాయుడు అప్పలస్వామి రామకృష్ణ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిరిబాల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఎంపీటీసీ చేతుల మీదుగా రాగిజావ పంపిణీ

గూడెంకొత్తవీధి, మార్చి 21 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం వంచులా పంచాయితీ సిరిబాల గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఎంపీటీసీ జోరంగి సరస్వతి చేతుల మీదుగా విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు జోరంగి ప్రసాద్, గృహ సారథులు బత్తుల బంగార్రాజు, చల్లంగి సుదర్శన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.సత్యనారాయణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూకాలమ్మ తల్లి పండుగ

నర్సీపట్నం, మార్చి 21 ప్రభాతవార్త

నూకాలమ్మ తల్లి పండగ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అబీద్ సెంటర్‌లోని ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం కోసం సరస్వతీ కూడలి వరకు భారీగా క్యూ కట్టారు. ఇందిరా మార్కెట్లోని మరిడిమాంబ అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించుకున్నారు. దేవదాయశాఖ, ఆలయ కమిటీ ఏర్పాట్లు పర్యవేక్షించారు. సన్యాసిపాత్రుడు, మునిసిపల్ వైస్‌చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ దనిమిరెడ్డి నాగు,తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్ కుమార్, రూరల్ సిఐ రమణయ్యలు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. డిఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. నర్సీపట్నం అర్బన్ ఓఎల్.పురం, వేములపూడి, ధర్మసాగరం, మెట్టపాలెం, చెట్టుపల్లి, అమలాపురం నీలంపేట గ్రామాల్లో పండుగ ఘనంగా జరిగింది.

## అనుమానస్పదంగా ఉరి పోసుకొని వివాహిత మృతి

ఆనందపురం, మార్చి 21, ప్రభాతవార్త

ఆనందపురం గ్రామపంచాయితీ మీసాల వారి వీధిలో వివాహిత మీసాల సత్యవతి (37) అనుమానాస్పద ఉరిపోసుకుని మృతి చెందింది. ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల సత్యం పాలవలస గ్రామానికి చెందిన సత్యవతితో 2006లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. మృతురాలు భర్త వివాహమైన వేరే గ్రామానికి చెందిన మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉండడం వల్ల తరచు విభేదాలు వస్తుండేవి. అప్పటినుంచి ఆమెను వేధిస్తూ ఉండడంతో 2018 సం.లో ఆనందపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. తర్వాత భార్యతో మంచిగా నడుచుకుంటూ వివాహేతర సంబంధం మాత్రం కొనసాగించడం వల్ల మళ్లీ గొడవలు మొదలయ్యాయి. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమ యంలో సత్యవతి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు తల్లి పాలవలస సత్యం తమ కుమార్తెను భర్త వేధింపులు కారణంగానే మృతి చెందిందని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించి ఆనందపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలలో రాగిజావ పంపిణీ

### చిన్నారులు ఆరోగ్యం ఉండాలి : మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణ రాజు



కోటవురట్ల, మార్చి 21 ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలోని పలు పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన పాఠశాలలకు అంగన్వాడీ కేంద్రాలకు రాగిజావ పంపిణీ మంగళవారం ఆయా చోట్ల ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని కైలాసపట్నం అనుబంధ గ్రామం రాజగోపాలపురం ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ పంపిణీ ఎంఇఓ అప్పారావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణ రాజు ప్రారంభించారు. పిల్లల ఆరోగ్యమే మహాభాగ్యం అని నమ్మి వారికి చిన్నతనం నుండి మంచి పోషకాలు కలిగిన ఆహారం అందించాలని, పేదలకు మంచి ఆహారం ఇవ్వాలనే సంకల్పంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహరెడ్డి ప్రవేశపెట్టారని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చబాబు, జడ్పీటీసీ సభ్యురాలు సిద్ధబత్తుల సత్తిబాబు ఉమాదేవి, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు వంతర వెంకటలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెన్నాడ రాంబాబు, పెన్నాడ అప్పలరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ సతీష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దతీనార్ల పాఠశాలలో రాగి జావ పంపిణీ



నక్కపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని పెద్దతీనార్ల ఎలిమెంటరీ, అంగన్వాడీ పాఠ శాలలో రాగిజావను విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సర్పంచ్ మైలపల్లి శ్రీను, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావుల చేతుల మీదుగా చిన్నారులకు రాగిజావను తాగించారు. చిన్నారులతోపాటు వారు కూడా రాగిజావ తీసుకుని ఇది మంచి కార్యక్రమా న్ని చిన్నారులకు ఆరోగ్యం ఉండటానికి ఉపయోగపడుతుందని అన్నారు.

## పాఠశాలలో రాగిజావ పంపిణీ



నక్కపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు ఎలిమెంటరీ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రాగిజావను అల్పాహారంగా మంగళవారం పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం మాట్లాడుతూ వారానికి మూడు రోజులు (మంగళ, గురు, శని) అందించుటకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దీనిలో భాగంగా ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నక్కపల్లి, ఉద్దండపురం, గుడిచెర్ల పాఠశాల ఆవరణలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా సీఎం జగన్ ప్రత్యక్ష ప్రచార కార్యక్రమాన్ని అందరూ వీక్షించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ రాగిజావ చక్కటి పౌష్టికాహారం అని, విద్యార్థిని, విద్యార్థులంతా దీనిని తీసుకోవడం ద్వారా రక్తం ఉత్పత్తి పెరిగి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకోవాలని, ప్రభుత్వం వారు విద్యకు పెద్దపీట వేస్తున్నారని అన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మాట్లాడారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎంపిటీసీలు కొల్నాటి బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ బచ్చలరాజు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, నక్కపల్లి ఉప సర్పంచ్ వీసం అచ్చిరాజు పాఠశాల చైర్మన్లు కర్రి పద్మ, అమల కంటి దేవి వార్డ్ మెంబర్లు, పాఠశాల, వైస్ చైర్మన్ లోవకన్నబాబు, దేవుళ్ళు కమిటీ మెంబర్లు,కొల్నాటి నానాజీ, గొడుగులు బంగారురాజు, ఎల్లేటి సత్యనారాయణ, కోమర్తి బాబురావు సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు అప్పారావు, బాబూజీ, పీడీ కుందూరు రాజు, విశ్వనాథ్, సత్యవతి, రమణ, సుమబిందు ముందుగా ఉద్దండపురం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఉగాది సంబరాల్లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలతోపాటు వీరు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## న్యాయంపూడి, గొడిచర్ల పాఠశాలలో రాగి జావ పంపిణీ



నక్కపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని న్యాయంపూడి ఎలిమెంటరీ, అంగన్వాడీ పాఠశాలలో రాగిజావను విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు, వైకాపా నాయకులు పళ్ళు చంటిల చేతుల మీదుగా చిన్నారులకు రాగిజావను తాగించారు. చిన్నారులతోపాటు వారు కూడా రాగిజావ తీసుకుని ఇది మంచి కార్యక్రమాన్ని చిన్నారులకు ఆరోగ్యం ఉండటానికి ఉపయోగపడుతుందని అన్నారు.

## అనకాపల్లి నూకాలమ్మను దర్శించుకున్న టిడిపి రాష్ట్ర మహిళా నేత అనిత



నక్కపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

పాయకరావుపేట మాజీ శాసన సభ్యురాలు, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత కొత్త అమావాస్య పండుగ సందర్భంగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి నూకాంబికా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో చంద్రశేఖర్ వేద పండితులతో ఆశీర్వదించి సత్కరించారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు శ్రీనివాసరావు, మల్ల సూరిబాబు, ఆళ్ల జగదీష్, బుద్ధ జోగినాయుడు, భాను చంద్ర, నంద్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

### బ్యాంక్ అధికారులకు ఎస్ఐ శిరీష నోటీస్



నక్కపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

బ్యాంకుల వద్ద చోటు చేసుకుంటున్న దొంగతనాలను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై జి.శిరీష మండలంలో ఉన్న బ్యాంక్ అధికారులకు నోటీసులు జారీ చేశారు. మంగళవారం నక్కపల్లి వేంపాడు, ఉపమాక, గుడిచర్ల తదితర ప్రాంతాల్లో ఉన్న బ్యాంకులను సందర్శించారు. అక్కడున్న మేనేజర్లతో భద్రత చర్యలపై చర్చించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని ఏటీఎంలో వద్ద సీసీ కెమెరాలు గార్డులను ఏర్పాటు చేయాలని ఆ నోటీసులో తెలిపారు.

## ఉపమాక ఆలయంలో పంచాంగ శ్రవణం



నక్కపల్లి, మార్చి 21 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేయించేసియున్న కలికి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం సాయంత్రం ఉగాది ఆస్థానంలో భాగంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. నూతన తెలుగు సంవత్సరాది, ఉగాది పర్వ దినోత్సవంలో భాగంగా బుధవారం తెల్లవారుజామున గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్కు తెల్లవారు జామున 5గం.కు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం భక్తులందరికీ సర్వదర్శనాలు ఉంటాయని ఆయన చెప్పారు. నూతన సంవత్సర సందర్భంగా ఆలయ క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాల స్వామి వారి సన్నిధిలో తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం ఆలయ శుద్ధి అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక తిరుమంజన కార్యక్రమాలు, నూతన వస్త్ర అలంకరణలు తరువాత స్వామివారికి, ఉపాలయాలలోనూ నిత్య ఆరాధనాధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సాయంత్రం ఉగాది ఆస్థానంలో భాగంగా ప్రముఖ వేద పండితురాలు గొట్టుముక్కల గాయత్రీ దేవిచే పంచాంగ శ్రవణం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం తీర్థగోష్టి ప్రసాద వినియోగం నిత్య కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. నూతన తెలుగు సంవత్సరం సందర్భంగా ఉదయం బాలభోగ నివేదనల తర్వాత తీర్థ గోష్టి కార్యక్రమం నుండి భక్తులందరికీ ఉగాది పచ్చడి ప్రసాదంగా మధ్యాహ్నం వరకు అందజేయడం జరుగుతుందని చెప్పారు.

## విద్యార్థులకు రాగి జావ పంపిణీ



నర్సీపట్నం, మార్చి 21 ప్రభాతవార్త

రాగిజావతో ఆరోగ్యం పరంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, జగనన్న గోరుముద్ద-రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి సుర్ల రాజేశ్వరి ప్రారంభించారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాల యం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వర్చువల్‌గా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనం తరం రాజేశ్వరి మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రతి మంగళ, గురు, శని వారాల్లో విద్యార్థులకు రాగి జావ అందించానలి తెలిపారు. ఈ రాగిజావతో పిల్లలకు ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు అందుతాయని తద్వారా విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ఆరో గ్యం సొంతమవుతుందన్నారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు, రక్తహీనతను నివారించేందుకు ఈ జావ ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు పోషకా హారం తోడ్పడుతుందన్నారు. విద్యార్థులకు మరిన్ని పోషక విలువలతో కూడిన ఆహారం అందించే లక్ష్యం తో జగనన్న గోరుముద్దలో భాగంగా రుచికరమైన, ఆరోగ్యకరమైన రాగిజావను అందించడం జరుగు తుందని తెలిపారు. ఓ మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాగిజావ పంపిణీ కార్యక్ర మాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయ ణమ్మ, హెచ్ఎం వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూనవరం మండలం పంద్రాజు పల్లిలో పోలవరం నిర్వాసితుల గ్రామసభ

### నిర్వాసితులు, మధ్యవర్తులు మాటలు నమ్మవద్దు -నిర్వాసితులకు చట్ట ప్రకారం అన్ని అమలవుతాయి : స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బారావు



కూనవరం, మార్చి 21, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామమైన కూనవరం మండలం పంద్రాజుపల్లి గ్రామంలో మంగళవారం అధికారులు గ్రామసభను నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం పోలవరం ముంపుకు గురయ్యే గ్రామాల్లో తొలి ప్రాధాన్యత క్రింద మండలంలో ఏడు గ్రామాల్లో సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. నిర్వాసితులు, మధ్యవర్తులు మాటలు నమ్మవద్దని, అన్ని చట్టబద్ధంగా జరుగుతాయని ఆయన అన్నారు. తర్వాత వీఆర్పురం తహల్దార్ శ్రీధర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకు సంబంధించిన అన్ని విషయాలను నిర్వాసితులకు వివరించారు. గృహాలకు సంబంధించి కొన్ని పేర్లు నమోదు కాలేదని ఫిర్యాదులు వచ్చాయని వాటిని కూడా గ్రామ సభలో తీర్మానం చేసి తహశీల్దార్‌కు ఇస్తే వాటిని కూడా పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు నిర్వాసితులకు ప్రభుత్వం ఇల్లు కట్టి ఇస్తుందని వివరించారు. గిరిజనులకు మాత్రమే స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేసి ఇస్తుందని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(2) వెంకటరమణ, కూనవరం తహశీల్దార్ అనసూయ, ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జా విజయ, గ్రామ కార్యదర్శి, వీఆర్వో ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా రుణ మాఫీలపై అవగాహన కార్యక్రమం



పద్మనాభం మార్చి 21 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో మూడవ విడత డ్వాక్రా రుణమాఫీపై జరిగిన సమీక్షలో పద్మనాభం ఏపిఎం వి.ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డ్వాక్రా సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఏ సంఘానికి ఏ సభ్యురాలికు ఎంత రుణమాఫీ వచ్చిందో గడపకు వెళ్లి వివరించడం జరిగిందని రెండవ విడత రుణమాఫీ కార్యక్రమంలో రూ.22 కోట్లు 1186 సంఘాలకు గాను 15,575 మంది సభ్యులకు ఇవ్వ డం జరిగిందని ఈనెల 25న మూడో విడత రుణమాఫీ 1186 సంఘాలకు గాను రూ.10.99కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా లాంచింగ్ కార్యక్రమం జరుగుతుందని ఈ విషయంలో ప్రతి సభ్యురాలికి ఈ విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారని మండల స్థాయిలో నియో జకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుచే భారీ బహిరంగ సభ నిర్వహించి అనంతరం సభ్యులు ఖాతాలకు నేరుగా బదిలీ చేయడం జరుగుతుందని పద్మనాభం ఏపీఎం వి ప్రభాకర్ తెలిపారు. ఈ ఆసరా మొత్తాన్ని ఉపయోగించుకొని అవసరం మేరకు బ్యాంకుల ద్వారా అదనంగా రుణాన్ని తీసుకొని సభ్యుల జీవనోపాదులను పెంపొందించుటకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ సమైక్య సభ్యులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## తీపి రాగి జావ పంపిణీ ప్రారంభం



భీమునిపట్నం, మార్చి 21, ప్రభాతవార్త

భీమునిపట్నం సెంటాన్స్ ఎలిమెంటరీ స్కూల్‌లో పిల్లలకు సుమారు 300 మందికి బెల్లంతో తయారు చేసిన తీపి రాగి జావా పంపిణీ ప్రారంభ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా వైస్సాఆర్ 3వ వార్డు ఇన్ చార్జ్ షణ్ముఖరావుచే ప్రారంభించి పంపిణీ కార్యక్రమం చేశారు. కోఆర్డినేటర్ రెవ.సర్. థెరిసా, హెచ్.ఎం.పుష్పలత, ఉపాధ్యాయ సిబ్బంది పాలొన్నారు. షణ్ముఖరావు మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవం తంగా ఉండాలనే ఆలోచనతో, సీఎం జగన్ వారానికి మూడురోజులు తీపిరాగిజావా ఇవ్వాలని, ఇది ఎంతో ఆరోగ్యకరమైనదని తాగాలని చెప్పారు. పిల్లలకి స్టీల్ గ్లాసులు ఏప్రిల్ నెలలో బహుకరిస్తానని షణ్ముఖరావు తెలిపారు. సీఎం జగన్‌కి, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ

పాడేరు,మార్చి 21, ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉగాది అనగా నక్షత్ర గమనమని చైత్ర శుద్ధ పాడ్యమినాడు ఉగాది వస్తుందన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### జగనన్న గోరుముద్దలో మరొక పోషకాహారం



పాడేరు మార్చి21,ప్రభాతవార్త

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టంగా అమలు చేస్తున్న గోరుముద్ద మెనూకి మరో పోషకాహారం రాగి జావను చేర్చడం జరిగిందన్నారు. వారానికి మూడు రోజులు రాగి జావను అందిస్తామని అన్నారు. మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయం నుండి వర్చు వల్ విధానంలో రాగి జావ పంపిణీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని 44,392 పాఠశాలల్లో 38 లక్షల మంది విద్యార్థులకు లబ్ది కలుగుతోందన్నారు. ప్రతీ అడుగులోను విద్యార్థులను చేయి పట్టి నడిపిస్తున్నామని చెప్పారు. గోరుముద్ద మెరుగు పరచడానికి భావి ప్రపంచంలో విద్యార్థులు పోటీ పడేలా విద్యాదీవెన, వసతి దీవెన అమలు చేస్తున్నామన్నారు. బడులలో సౌకర్యాలు మెరుగుపరిచి, విద్యార్థుల మేధో వికాసానికి, పెద్ద చదువులు చదవడానికి ప్రోత్సహిస్తున్నామన్నారు.

### 91,412 మంది విద్యార్థులకు లబ్ది

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 2704 పాఠశాలల్లోని 91,412 మంది విద్యార్థులకు లబ్ధిచేకూరుతుందన్నారు. వంశపారపర్యంగా, భౌగోళిక పరిస్థితులు కారణంగా రక్తహీనత సమస్యలు ఉంటాయని చెప్పారు. విద్యార్థుల హెచ్‌బి స్థాయిలను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ టీచర్ ఉన్నారా, ఇంగ్లీషు టీచరు ఉన్నారాఅని ఆరా తీశారు. పాఠ్య పుస్తకాలు, డిక్షనరీలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. డిఇఓ ఎస్‌కె సలీం భాషా, డిఆర్‌ఓ పి.అంబేద్కర్, విద్యాశాఖ సహాయ సంచాలకులు ఉదయ భాస్కర్, డిఎస్ఓ ఆర్.శివ ప్రసాద్, డిఎం బి.గణేష్ కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

పాడేరు,మార్చి21,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టు, బోటనీ జువాలజీ ఆర్టి కల్చర్ వారు సంయుక్తంగా అంతర్జాతీయ అటవీ దినోత్స వం ఘనంగా మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టిఎన్ రసూల్ కళా శాల సిబ్బంది వాలంటీర్లు ముందుగా కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రసూల్ మాట్లాడుతూ యువత పర్యావరణాన్ని పరీక్షించాలని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సూచించారు. బోటనీ విభాగధిపతి డా.ఎస్ చంద్రకళ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో మనం తీసుకునే ఆహారంలో కూడా మొక్కలు, వృక్ష సంపద పాత్ర ఉందని విద్యార్థులు కళాశాలలో మెడిసిన్ ప్లాంటేషన్ అభివృద్ధి చేయాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్, కుమార్, జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాలలో కొంత ప్రాంతాన్ని దత్త తీసుకొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. అలాగే కళాశాల క్యాంపస్‌ను జాతీయ నాయకుల స్మృతి వనంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుచే తీర్చిదిద్దుతామని తెలిపారు. కళాశాల ఐక్యూఎస్సీ కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వర రావు అధ్యాపకులు వి శంకర్రావు, కె ధర్మారావు, మత్య రాజు, అర్చుత, టీ.కొత్తంనాయుడు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యేపై వైసిపి ఎమ్మెల్యేల దాడిని నిరసిస్తూ డా.బిఆర్.అంబేద్కర్‌ల వినతిపత్రం

పాడేరు,మార్చి21,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ దళిత ఎమ్మెల్యే అయిన డోల, బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడిని, అసెంబ్లీ సాక్షిగా దాడి జరగడం చాలా దురదృష్టకరమని దీనికి తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగు దేశం పార్టీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి పేర్కొన్నారు. మంగళవారం మాజీ మంత్రి కిడారి పాడేరు క్యాంప్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతుంటే అధికార వైసిపి ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని ప్రజల గొంతు ప్రతిపక్షమని సమస్యలు వినే ఓపిక కూడా వైసీపీ ప్రభుత్వానికి లేదని అధికార వైసిపి ప్రభుత్వ అరాచకాలు ఆగడాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు టిడిపి నాయకులు కర్జ అచ్చిబాబు, త్రినాథ్, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి 2 యేళ్లు జైలు శిక్ష.. జరిమాన

### చోడవరం కోర్టు జడ్జి అరుణశ్రీ తీర్పు

పాడేరు,మార్చి21, ప్రభాతవార్త

పాడేరు పోలీస్ సర్కిల్ స్టేషన్ పరిధిలో పాడేరు మండలం అడారిమెట్ట గ్రామంలో నివసిస్తున్న సేదరి బాలన్న తన తమ్ముడైన సీదరి రామారావు అడారిమెట్ట గ్రామం ఆంజనేయస్వామి గుడి దగ్గర సర్వే నెంబర్ 1/బిలో 52 సెంట్లుభూమి విషయమై గొడవ పడి తన తమ్ముడు సీదరి రామారావుపై సదరు భూమి వద్ద కత్తితో తలపై నరికి హత్యా ప్రయత్నం బాలన్న చేశాడు. దీంతో రామారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి ఆస్పత్రిలో వైద్యం నిమిత్తం చేరారు. దీనిపై పాడేరు ఎస్ఐ ఎల్.లక్ష్మణరావు కేసు నమోదు చేసి పాడేరు సిఐ బి.సుధాకర్ పర్యవేక్షణలో పోలీసులు దర్యాప్తు పూర్తిచేసి హత్యాయ్నానికి పాల్పడిన సేదరి బాలన్నపై సెక్షన్ 307 ఐపిసి ప్రకారం కోర్టులో కేసు నమోదు చేశారు. దీంతో చోడవరం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.అరుణశ్రీ ఈ కేసులో సాక్షులను విచారణ చేసి ముద్దాయి నేరం చేసినట్లు రుజువు కావడంతో ముద్దాయి సీదరీ బాలన్నకు 2సం.ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్టు పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ కేసును ప్రభుత్వ తరపున అడిషినల్ పబ్లిక్ ప్రాసక్యూటర్ వేసలపు వెంకటరావు వాదించి నట్టు ఎస్ఐ పేర్కొన్నారు. గత ఏడాది ఆగస్టు నెలలో ఈ సంఘటన జరిగిందని ఎస్ఐ తెలిపారు.

22-03Pg5:Layout 1 3/22/23 12:48 AM Page 1



# రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం లక్ష్యం

## నింగికి గురిపెట్టిన భారత్ బాహుబలి రాకెట్
## షార్ సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ప్రయోగానికి సిద్ధం
## 36 వన్‌వెబ్ ఉపగ్రహాల అమరిక పూర్తి



**శ్రీహరికోట (తడ), మార్చి 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం లక్ష్యంగా రెండవ వన్‌వెబ్ ఉపగ్రహాల శ్రేణి ప్రయోగానికి సిద్ధమైంది. గత ఏడాది అక్టోబర్ 23న శ్రీహరికోట నుంచి యాలకి చెందిన ప్రైవేటు సంస్థ వన్ వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో క్షేమంగా చేర్చారు. శ్రీహరికోట నుంచి బాహు బలి రాకెట్‌గా పేరుపొందిన జిఎస్ ఎల్వి మార్క్3 అనబడే ఎల్వీఎం3 రాకెట్ ఈ గగన విజయానికి కారణమైంది. ఇదే తరహా రాకెట్ మళ్లీ ఇస్రో రూపొందించి అదే వన్‌వెబ్ సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను ఈ నెల 26న శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఈ రెండు ప్రయోగాల అనంతరం ఇస్రోకు వన్‌వెబ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం సమకూరనుంది. భవిష్యత్‌లో మన భారీ రాకెట్లు మరిన్ని విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించడానికి, తద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జించడానికి ఈ ప్రయోగ విజయం ఉపయోగపడనుంది. ఇప్పటికే షార్‌లో విదేశీ ఉపగ్రహాల శ్రేణిని మన రాకెట్‌లో అనుసంధానం చేశారు. ఎల్‌విఎం3 లోని మూడు దశలను విజయవంతంగా అనుసంధానం చేసి ప్రయోగ వేదికకు తరలించారు. ఇందులో మొదటి దశ రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు కాగా, రెండవ దశలో ద్రవ ఇంధనం నింపుతారు. మూడవ దశ అతిశీతల ఇంధనంతో కూడిన క్రయోజనిక్ దశను ఏర్పాటు చేశారు. పైభాగంలో అతిపెద్ద హీట్‌షీల్డ్ మధ్య 36 ఉపగ్రహాలను భద్రంగా అమర్చారు. ప్రస్తుతం రాకెట్‌కు సంబంధించిన తుది పరీక్షలు జరుపుతున్నారు. బుధవారం మరిన్ని తనిఖీల అనంతరం ఈ నెల 23న లాంచ్ రిహార్సల్స్ జరుపుతారు. 24న లాంచ్ ఆథరైజేషన్ బోర్డ్, మిషన్ రెడినెస్ రివ్యూ సమావేశాలు పూర్తి చేస్తారు.

25న ఉదయం 9 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. 24 గంటల కౌంట్‌డౌన్‌లో ముఖ్యంగా రెండో దశ ద్రవ ఇంధనాన్ని నింపి అన్ని వ్యవస్థలను పరిశీలనకు గురిచేసుకుంటారు. 26న ఉదయం 9 గంటలకు ఈ రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు, వన్‌వెబ్ సంస్థ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఇప్పటికే షార్‌ను చేరుకొని రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు.



# థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుపై ఒడిశా బెంగాల్ సిఎంల భేటీ

## ఒడిశాలో మమతా బెనర్జీ మూడు రోజుల పర్యటన

**న్యూఢిల్లీ, మార్చి 21:** బిజెపి, కాంగ్రెస్సేతర మూడోకూటమి ఏర్పాటుపై కీలక ప్రతిపక్షాలు చకచకా పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే యుపి సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ కోల్‌కత్తాపర్యటించి మమతా బెనర్జీని కలిసి చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఒడిశాలో మూడురోజుల పర్యటనకు వస్తున్న బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒడిశా ముఖ్యమంత్రి బిజూజనతాదళ్ అధినేత నవీన్‌పట్నాయక్‌తో మూడో కూటమిపరంగా విస్తృత చర్చలుజరపనున్నారు. అలాగే ఈ నెలాఖరులోనే మమతా బెనర్జీ ఢిల్లీకి వెళతారని అంచనా. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే మమతా ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్, బిజెపియేతర కూటమి ఏర్పాటుచేసి 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి దూకుడును కట్టడిచేయాలన్నదే ప్రధాన లక్ష్యంతోనే మమతా టూర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మమతా బెనర్జీ కనీసం ఎనిమిది మంది ప్రతిపక్ష పార్టీల నాయకులను కలుసుకుని చర్చలు జరపాలని నిర్ణయించుకున్నారు. వీరంతా గతంలో ప్రధానిమోడికి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపై ప్రయోగించి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని లేఖలు రాసిన వారే కావడం విశేషం. వీరిలో బిఆర్ఎస్ చీఫ్ కె చంద్రశేఖర్‌రావు, ఎన్‌సిపి చీఫ్ ఫరూక్ అబ్దుల్లా, ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్, శివసేన నేత ఉద్ధవ్‌థాకరే, ఆప్‌నేత అరవింద్‌కేజ్రీవాల్, ఆర్జెడినేత తేజస్వియాదవ్ తదితరులున్నారు. అయితే కాంగ్రెస్, జెడిఎస్, జెడియు, సిపిఎం వంటివి ఈలిస్టులో లేవు. కేరళ సిఎం పినరయి విజయన్ వేరుగా ప్రధానిమోడికి లేఖలురాశారు. సిపిఎం నాయకుడు ఒకరు మాట్లాడుతూ తమ పార్టీ మూడోఫ్రంట్ ఏర్పాటుపై అంత ఆసక్తిచూపించడంలేదని, దీనివల్ల విపక్ష కూటమి మొత్తంగా బీటి నష్టపడుతుందని అన్నారు. అయితే థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుపై టిఎంసిఎంపి సుదీప్ బంధోపాధ్యాయ్ గత వారంలో అదేమీ లేదని కొట్టిపారేశారు. మమతా బెనర్జీ ప్రాంతీయ పార్టీలతో చర్చలు జరుపుతారని, అయితే ఇవన్నీ బిజెపిని ఓడించగలిగిన దమ్మున్నపార్టీలు మాత్రమే నన్నారు. అయితే ప్రాంతీయ పార్టీలన్నీ కలిసి పొత్తులు ఏర్పాటుచేసుకుని వాటి పట్టును పెంపొందించుకోవాలని బిజెపి కూడా మూడో ఫ్రంట్‌ఏర్పాటును స్వాగతిస్తుందని రాజకీయ నిపుణులు చెపుతున్నారు. ఒడిశా, తెలంగాణ, యుపి, ఇతర నాయకులను కలిసి చర్చలు జరుపుతున్న మమతా బెనర్జీ ప్రయత్నాలు మంచిదేనని అయితే బిజెపికి లాభం కలుగుతుందన్న విశ్లేషణలు కూడా లేకపోలేదు. వీటిలో మమతా బెనర్జీ ప్రధాన లక్ష్యం రాష్ట్రాల్లో ఉన్న పార్టీల కూటమిని ఏర్పాటుచేయడంద్వారా బిజెపిని పూర్తిస్థాయిలో కట్టడిచేయడమేనని రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న సమావేశాలకు టిఎంసి ప్రతినిధులు హాజరుకావడం లేదు. బడ్జెట్ సమావేశాల్లోనే ఖర్గే ఏర్పాటుచేసిన సమావేశాలకు టిఎంసి దుమ్మూకొట్టింది. తరువాత ఈ రెండుపార్టీల ప్రతినిధులు చేస్తున్న విమర్శలవల్లనైనా రెండింటిమధ్య అంతరాలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే పార్టీ అంతర్గత సమావేశంలో మమతా బెనర్జీ ప్రసంగిస్తూ రాహుల్ గాంధిని హీరోగా చూపిస్తూ పార్లమెంటు సమావేశాల్లో బిజెపి ప్రధాన సమస్యలను పక్కదారిపట్టిస్తోందని వెల్లడించారు. అంతే కాకుండా ఆమె శతాధిక వర్ష పార్టీకి బిజెపితో తెరవెనుక ఒప్పందం ఉందని, కాంగ్రెస్ లోక్‌సభా పక్షనేత అధిర్‌రంజన్‌చౌదరి తరచూ బెనర్జీపై చేస్తున్న విమర్శలు కూడా ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. అధిర్‌రంజన్‌చౌదరి ఇటీవలే షాకింగ్ వ్యాఖ్యలుచేశారు. టిఎంసి మోడీతో ఒప్పందంచేసుకుందని, రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీల ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఈ ఒప్పందం జరిగిందని ఆరోపించారు. మోడీ మార్గ దర్శకత్వంలోనే మమతా మాట్లాడుతున్నారని చెప్పారు. ఇడి, సిబిఐ దాడులనుంచి తప్పించు కునేందుకు ఆమె కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. అయితే కాంగ్రెస్‌పార్టీ మాత్రం ఇవేమీ పట్టించుకోవడంలేదు. కాంగ్రెస్‌ను కాదని ఆవిర్భవించే యాంటిబిజెపి కూటమి భారత్‌లో చెలామణీ కావడం కష్టమేనన్న భావనలో ఉంది.

# కొవిడ్ మూలాలు బహిర్గతం చేసే బిల్లుపై బైడెన్ సంతకం

**వాషింగ్టన్, మార్చి 21:** కొవిడ్ మూలాలకు సంబంధించి వుహాన్ ల్యాబ్‌పై సేకరించిన ఇంటెలిజెన్స్ సమాచారాన్ని బహిర్గతం చేసే బైపార్టేషన్ బిల్లుపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకం చేశారు. దీంతో కొవిడ్ మూలాలకు సంబంధించి అమెరికా ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వర్గాలు సేకరించిన రహస్య సమాచారం బయటపెట్టేందుకు అవకాశం లభించింది. ఇప్పటికే ఈ బిల్లును అమెరికా కాంగ్రెస్‌లోని సెనెట్, రిపబ్లికన్లు, ఆమోదించారు. చైనాలోని వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీపై సేకరించిన సమాచారాన్ని బహిర్గతం చేయాలని ఈ బిల్లు సూచిస్తోంది. అక్కడ జరిగిన పరిశోధనలతో కొవిడ్ వ్యాప్తికి ఉన్నసంబంధాలను ఈ ఇంటెలిజెన్స్ వెల్లడించే అవకాశం ఉంది. కాకపోతే వీటి వివరాలను వెల్లడించే క్రమంలో సున్నితమైన సోర్సులను, ఇంటెలిజెన్స్ సంస్థ అనుసరించిన పద్ధతులను బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఇప్పటికే అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కొవిడ్ మూలాలపై భిన్నాభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. చాలా సంస్థలు ల్యాబ్‌నుంచి లీకైనట్లు చెబుతుంటే, మరికొన్ని మాత్రం జంతువుల నుంచి పాకినట్లు పేర్కొంటున్నాయి. ఇప్పటికే అమెరికాలో కొవిడ్ కారణంగా 11 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో తాజా బిల్లుపై బైడెన్‌సంతకం చేస్తూ,'కొవిడ్ మూలాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని మా ఇంటెలిజెన్స్ సంస్థలు సమీక్షిస్తాయి. వీటిల్లో వుహాన్ ల్యాబ్‌కు సంబంధించినవి కూడా ఉన్నాయి. ఈ బిల్లును అనుసరించి మార కార్యవర్గం వీలైనంత ఎక్కువ సమాచారాన్ని బహిర్గతం చేస్తుంది. జాతీయ భద్రతకు ప్రమాదకరంగా మారే సమాచారం మాత్రమే మా ప్రభుత్వం రహస్యంగా ఉంచుతుంది' అని పేర్కొన్నారు. కరోనా వైరస్ పుట్టిన స్థానం చైనాలో ఓ ల్యాబ్ నుంచే జరిగిందని అమెరికాకు చెందిన ఎనర్జీ డిపార్ట్‌మెంట్ ఓ నివేదికలో పేర్కొంది. గతంలో అమెరికాకు చెందిన వివిధ డిపార్ట్‌మెంట్లు కొవిడ్ పుట్టుకపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేశాయి. ఎనర్జీ డిపార్ట్‌మెంట్ కూడా గతంలో నిర్దిష్టంగా చెప్పలేకపోయింది. కానీ తాజాగా ఇచ్చిన 5 పేజీల నివేదికతో ఎనర్జీ డిపార్ట్‌మెంట్ కూడా చైనా వైపే వేలెత్తి చూపింది. తన నెట్‌వర్క్‌లోని ల్యాబ్‌ల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా దీనిని తయారు చేసింది. గతంలో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ కూడా చైనాలో ల్యాబ్ నుంచి ప్రమాదవశాత్తు వైరస్ లీకై ఉంటుందని అభిప్రాయపడింది. మరోవైపు అమెరికా కాంగ్రెస్‌లోని రిబప్లికన్లు కొవిడ్ పుట్టుకపై మరింత సమాచారం తెప్పించేందుకు బైడెన్ కార్యవర్గం మరిన్ని వనరులను మోహరించాలని డిమాండ్ చేస్తున్నాయి.

# అమృతాఫడ్నవీస్‌ను బెదిరించిన వ్యక్తి అరెస్ట్

## 72 గంటలు..750 కిలోమీటర్ల ఛేజింగ్!

**ముంబయి, మార్చి 21:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృతాఫడ్నవీస్‌ను బ్లాక్‌మెయిల్ చేయడానికి యత్నించిన కేసులో ప్రధాన నిందితుడు అనిల్ జైసింఘానీని పోలీసులు అరెస్ట్ చేశారు. సినీఫక్కీలో జైసింఘానీ తప్పించుకునేందుకు యత్నించగా..చివరికి అతడిని వడోదర సమీపంలోని కోలాల్ వద్ద ఆదివారం రాత్రి అరెస్ట్ చేశారు. ఆపరేషన్ ఎజ్ఞె పేరుతో పోలీసులు చేపట్టిన ఛేజింగ్‌కు 72 గంటల సమయం పట్టింది. 750 కిలోమీటర్లమేర అతణ్ని వెంటాడారు. ఈ ఆపరేషన్ సందర్భంగా జైసింఘానీ తన వద్ద ఉన్న ఫోన్లను మారుస్తూ రెండుసార్లు మస్కాకొట్టి తప్పించుకోగలిగాడని సైబర్‌పోలీస్ డిసిపి బాలాసింగ్ రాజ్‌పుత్ పేర్కొన్నారు. మహారాష్ట్రలోనే అతిపెద్ద క్రికెట్ బుకీగా పేరున్న జైసింఘానీపై 15



కేసులున్నాయి. జైసింఘానీ మొబైల్ లొకేషన్‌ను తొలిసారి గుజరాత్‌లో శుక్రవారం గర్తించారు. మరుసటిరోజు అతడు సూరత్‌లో ఉన్నట్లు గుర్తించారు. చివరికి కొలాల్ సమీపంలో అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. జైసింఘానీ సిమ్‌కార్డుల నుంచి ఫోన్లు చేయడు. ఇంటర్నెట్ ఆధారిత విఒఐపి కాల్స్ మాత్రమే చేస్తాడని పోలీసులు తెలిపారు. జైసింఘానీ కుమార్తె అనిక్ష తన తండ్రిని కేసుల నుంచి బయటపడేయాలని అమృతాను కోరింది. అందుకు రూ.కోటి ఇస్తానని చెప్పింది. అమృత నిరాకరించారు. దాంతో, కొన్ని మార్ఫింగ్ వీడియోలతో అమృతను బెదిరించేందుకు యత్నించింది. తనకు రూ.10 కోట్లు ఇవ్వాలని అనిక్ష డిమాండ్ చేసింది. బ్లాక్‌మెయిల్, బెదిరింపులకు సంబంధించి అనిక్షపై అమృత కేసు పెట్టారు. అనిక్షను గురువారమే పోలీసులు అరెస్ట్ చేశారు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు బుకీగా పని చేసే జైసింఘానీ..తాను కేసుల్లో చిక్కుకోకుండా పోలీసులకు భారీగా లంచాలు ఇస్తాడు. లంచాలు తీసుకున్న వీడియోలు చూపించి పోలీసులను కూడా బెదిరించేవాడని చెబుతున్నారు. ఎన్‌సిపి తరఫున కార్పొరేటర్‌గా కూడా పని చేశాడు. అతడి వద్ద ఖరీదైన పెంపుడు కుక్కలు ఉన్నాయి. పోలీసులు అతని ఇంటికి వెళ్తే..వాటిని వారిపైకి వదిలి భయపెట్టేవాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 917, మృతి ముగ్గురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,96,338

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 917 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,96,338కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,59,182 మంది కోలుకోగా 6350మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,806కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,39,737కి చేరగా,79,90,001 మంది వరకు కోలుకున్నారు. 1,48,428మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,422కి చేరింది.అందులో 67,59,031మంది కోలుకున్నారు.71,595మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,453కి చేరింది.అందులో 40,34,519 మంది కోలుకున్నారు.40,318మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,601కి చేరింది.అందులో 35,57,188 మంది కోలుకున్నారు.

# జపాన్ ప్రధానికి పానీపూరీ రుచి చూపించిన మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 21:** భారత పర్యటనకు వచ్చిన జపాన్ ప్రధాని ఫుమియో కిషిదకు మన దేశ వంటకాలను రుచి చూపించారు ప్రధాని నరేంద్ర మోడీ. భారత్‌లో ఫేమస్ స్ట్రీట్ ఫుడ్ అయిన పానీపూరీని కిషిదకు తినిపించారు. మన పానీపూరీ రుచి జపాన్ ప్రధానికి ఎంతగానో నచ్చిం దంటున్నారు. ఇరు దేశాల ప్రధానులు ఢిల్లీలోని బుద్ధ జయంతి పార్క్‌ను సందర్శిం చినపుడు ఈ ఘటన జరిగింది. ఇరువురు ప్రధానులు ఉద్యానవనమంతా కలియదిరుగుతూ ముచ్చటించారు. అనంతరం అక్కడి ఫుడ్ స్టాల్ల వద్దకు వెళ్లి భారతీయ అల్పాహార వంటకాలు, పానీయాలను రుచి చూశారు. ఆ సందర్భంగా కిషిదకు పానీ పూరీ గురించి చెప్పి దాని రుచి చూపించారు. అది ఇష్టపడిన కిషిద ఇంకోటి కావాలని అడిగారు. పానీపూరీతోపాటు ఫ్రైడ్ ఇడ్లీ, మామిడితో చేసిన షర్బత్‌ను కిషిద రుచి చూశారు. అందకు సంబంధించిన వీడియో, ఫోటోలను ప్రధాని తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# దయచేసి బడ్జెట్ ఆపొద్దు మోడీజీ

## ప్రధానికి కేజ్రీవాల్ లేఖ



**న్యూఢిల్లీ, మార్చి 21:** ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం, కేంద్రం మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ సారి ఢిల్లీ బడ్జెట్‌రెండు వర్గాల మధ్య తాజా ప్రతిష్టంభనకు కారణమైంది. దీనిపై ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు. బడ్జెట్‌ను ఆపొద్దని అందులో కోరారు. 75యేళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఇలా ఒక రాష్ట్రస్థాయి బడ్జెట్‌ను ఆపడం ఇదే మొదటిసారి. మీరెందుకు ఢిల్లీ ప్రజల పట్ల ఆగ్రహంతో ఉన్నారు. బడ్జెట్‌ను అడ్డుకోవద్దని ఢిల్లీ ప్రజలు రెండు చేతులు జోడించి కోరుతున్నారు అని ఆ లేఖలో పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం లేదని కేజ్రీవాల్ వెల్లడించారు. అందుకు కేంద్రప్రభుత్వ వైఖరే కారణమని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజా లేఖను రాశారు. ప్రస్తుతం ఢిల్లీ బడ్జెట్ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా వద్ద నిలిచిపోయింది. ఆప్ ప్రభుత్వం ప్రకటనలపై చేసిన ఖర్చు, ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయకపోవడం, దేశ రాజధాని నగరంలో అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు తక్కువగా ఉండడం వంటి పలు అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కోరామని కేంద్ర హోం శాఖ వెల్లడించింది. వీటికి సమాధానం ఇస్తూ బడ్జెట్ ప్రతులను మళ్లీ పంపాలని కోరినట్లు చెప్పింది. నాలుగు రోజులుగా సమాధానాల కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించింది. కేంద్రం వద్ద బడ్జెట్ నిలిచిపోయిందని, మంగళవారం దానిని ప్రవేశ పెట్టడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఉండ వని కేజ్రీవాల్ ప్రక టించారు. దాంతో కేంద్రం నుంచి ఈ స్పందన వచ్చింది. ఇదిలా ఉండగా, కేంద్రం లెవనెత్తిన ప్రశ్నలు అసంబద్ధ మైనవని, తమను ఇబ్బంది ఎట్టేందుకే ఈ విధంగా వ్యవహ రిస్తు న్నారని ఢిల్లీ ఆర్థిక మంత్రి కైలాశ్ గహ్లోత్ ఆరోపి స్తున్నారు.

# అమెరికా ప్రభుత్వంలో మరో భారత సంతతి మహిళకు కీలక బాధ్యతలు



**వాషింగ్టన్, మార్చి 21:** అమెరికా ప్రభుత్వంలో మరో భారత సంతతి మహిళకి కీలక పదవి దక్కింది. యుఎస్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కమిషన్ డిప్యూటీ చీఫ్‌గా నిషా దేశాయ్ బిస్వాల్‌ను ఎంపిక చేస్తూ బైడెన్ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఒబామా హయాంలోనూ బిస్వాల్ కీలక బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో ఆమె దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాలకు సంబంధించి అసిస్టెంట్ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా పనిచేశారు. విదేశాంగ విధానం, అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ఆమె 30 యేళ్లకుపైగా అనుభవం గడించారు. ప్రస్తుతం బిస్వాల్, అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతృత్వంలోని ఇంటర్నేషనల్ స్ట్రాటజీర, గ్లోబల్ ఇనిషియేటివ్స్ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు.

# విపక్షాలన్నీ ఏకమైనా బిజెపిని ఓడించలేవు

## ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్

**న్యూఢిల్లీ, మార్చి 21:** వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిదే విజయం ఖాయమని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ తన అభిప్రాయం స్పష్టంచేసారు. విపక్షాల ఐక్యత బిజెపిని ఏమీ చేయలేదన్నారు. విపక్షాలు అన్నీ ఏకమైనా వాటిమధ్య సిద్ధాంతపరమైన తేడాలున్నాయని, వాట ఇఐక్యత కూడా స్థిరంగా ఉండదని కిశోర్ అన్నారు. విపక్షాలైక్యత అంటే కేవలం ఆయా పార్టీలనాయకులు కలవడం మాత్రమేనని అన్నారు. విపక్షాలు బిజెపిని ఓడించాలంటే ముందుగా హిందూత్వ జాతీయ వాదం సంక్షేమాన్ని అర్థంచేసుకోవాల్సి ఉంటుందని ఇది త్రీలెవెల్ పిల్లర్ అన్నారు. వీటిలో కనీసం రెండింటిని విపక్షాలు అధిగమించకపోతే బిజెపిని అవి కనీసం సవాల్‌కూడా చేయలేవని అన్నారు. హిందూత్వ సిద్ధాంతంపై పోరాడాలంటే విపక్షాలు తమ సిద్ధాంతాలను ఏకంచేయాలని ఎవరి సిద్ధాంతం వారిది అనుకుంటే బిజెపిని ఓడించలేవని పికె అన్నారు. గాంధీవాది, అంబేద్కరైట్స్, సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఏదైనాసరే సిద్ధాంతం అనేది చాలా ముఖ్యమని అయిఏత ఈ సిద్ధాంతాలవల్లనే ప్రజల నమ్మకాన్ని సాధించడం అంత సులువు కాదన్నారు. తనది మహాత్మాగాంధీ భావ జాలమని బీహార్‌లో తాను చేపట్టిన జనసూరజ్ యాత్ర లక్ష్యం కూడా గాంధీ కాంగ్రెస్‌ను మళ్లీ తీసుకువచ్చేందుకు చేసే ప్రయత్నమేనన్నారు. విపక్షాలు ఏకం కావడం, నాయకులు కలవడం గురించే మీడియా మాట్లాడుతుంటుందని పీకే అన్నారు. ఎవరు ఎవరితో కలిసి లంచ్‌చేసారు. ఎవరు ఎవరిని టీకి పిలిచారనేది చూస్తుంటారని, తాను మాత్రం సిద్ధాంతాలపరంగా ఎలాంటి మార్పు ఉందనే కోణంలోనే చూస్తానన్నారు. సిద్ధాంతాలప్రకారం విపక్షాలన్నీ ఏకం కావడం వీలుకాని అంశమని, అందుకే విపక్షాలు బిజెపిని ఓడించే అవకాశమే లేదన్నారు.

# 80 వేలమంది పోలీసులు ఏం చేస్తున్నారు?

## అమృత్‌పాల్ తప్పించుకోవడంపై హైకోర్టు ఆగ్రహం



**చండీగఢ్, మార్చి 21:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు,ఎవారిస్ పంజాబ్‌దే అధినేత అమృత్‌పాల్‌సింగ్..పంజాబ్ పోలీసుల కళ్లుగప్పి పారిపోవడంపై పంజాబ్,హర్యానా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై స్థాయీ నివేదికను తమకు సమర్పించాలని ఆదేశించింది. 80 వేలమంది పోలీసు లున్నారు. వారంతా ఏం చేస్తున్నారు..? అమృత్‌పాల్‌సింగ్ ఎలా తప్పించుకున్నాడు.? అని పంజాబ్ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఇది రాష్ట్ర పోలీసులు, నిఘా వైఫల్యమని పేర్కొంది. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టామని, అతని సహచరులు 120మందిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు కోర్టుకు వివరణ ఇచ్చారు. అమృత్‌పాల్ పంజాబ్ సరిహద్దులు దాటి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నవేళ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు అమృత్‌పాల్‌సింగ్ ఆచూకీ కోసం పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌పై పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తొలిసారి స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, దేశ పురోగతే తన ప్రాధాన్యాలని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేశ వ్యతిరేక శక్తులను వదిలి పెట్టబోమన్నారు. ఈ ఆపరేషన్ విషయంలో మూడుకోట్లమంది పంజాబ్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారు. వారందరికీ ధన్యవాదాలు. తాజా పరిణామాల మధ్య రాష్ట్రంలో అవాంఛనీయ ఘటనలు జరిగినట్లు ఒక్క నివేదిక కూడా రాలేదు. ప్రజలు శాంతి, అభివృద్ధిని కోరు కుంటున్నారనేందుకు ఇదే నిదర్శనం అని మాన్ మంగళవారం ఓ వీడియో సందేశం విడుదల చేశారు.

# సొసైటీ ఎన్నికల్లోను యుపిలో బిజెపి హవా!



**లక్నో, మార్చి 21:** ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక సహకార పరపతి సొసైటీలకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ హవా కొనసాగింది. సుమారు 80శాతం సొసైటీలలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లను బిజెపి కైవసం చేసుకుంది. రాష్ట్రంలో సొసైటీలపై 2020 సంవత్సరంవరకూ సమాజ్‌వాదిపార్టీకి మంచి పట్టు ఉండేది. మొత్తం 46,773 విభిన్న సహకార సొసైటీలకు ఎన్నికల ప్రక్రియ రానున్న కొన్ని నెలల్లో పూర్తికానుంది. ఛైర్మన్,వైస్‌ఛైర్మన్ పదవులకు ఆదివారం కీలక ఎన్నికలు జరిగాయి. మొత్తం 7148 సొసైటీలకు ఎన్నికలకు జరిగితే బిజెపి 6450 సొసైటీల్లో విజయం సాధించింది. సమాజ్‌వాదిపార్టీ 500 సొసైటీల్లో విజయం సాధిస్తే మిగిలిన సొసైటీల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. రాష్ట్రంలో ఎక్కువమంది రైతులు గ్రామీణ సొసైటీల్లో సభ్యత్వం పొంది ఉన్నారు. వీరికి ఎరువులు, విత్తనాలు, రుణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మరింత చేదోడు వాదోడుగా నిలుస్తున్నాయి. బిజెపి హవా సాగించిన కొన్ని జిల్లాల్లో నిరసనలు కూడా వ్యక్తం అయ్యాయి. జలౌన్, బరేలి జిల్లాల్లో ఎన్నికల నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తాయి, మధ్యయుపిలో సమాజ్‌వాదిపార్టీకి పట్టుగా ఉన్న ప్రాంతాల్లోకూడా బిజెపి చొచ్చుకునిపోయింది. రెండు కీలకపదవుల్లో 80శాతం బిజెపి అబ్యర్థులే విజయం సాధించారు. కాన్పూర్ డివిజన్, ఎతావా, కన్నౌజ్, ఔరైయా, ఫరుక్కాబాద్ జిల్లాల్లో యాదవ్ ఓట్ల బ్యాంకు అధికంగా ఉన్నప్పటికీ అక్కడ బిజెపి హవాచాటింది. బదౌన్‌జిల్లాలో బిజెపి మద్దతున్న అభ్యర్థులు నూరుశాతం గెలిచారు. మొత్తం 132 సొసైటీల్లో వారిదే హవా కొనసాగింది. సహకారమంత్రి జెపిఎస్ రాథోర్ సొంత జిల్లా అయిన షాజహాన్‌పూర్‌లో పార్టీ మద్దతున్న అభ్యర్థులు మొత్తం 115 సొసైటీల్లో 111 గెలిచారు. జూన్‌మధ్యస్తం వరకూ కూడా ఈ సహకార ఎన్నికలు కొనసాగుతాయి. లక్నోలోని 81 ప్రాథమిక సహకార సొసైటీల్లో బజిపి 61సొసైటీల్లో గెలుపుసాధించడం విశేషం.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన విదేశీ పార్టీ బిజెపి

## వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రత్యేక కథనం

**న్యూఢిల్లీ, మార్చి 21:** బిజెపి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన విదేశీ రాజకీయ పార్టీ అని అమెరికా వాల్‌స్ట్రీట్‌జర్నల్ కథనం ప్రచురించింది. వాల్టర్ రస్సెల్‌మీడ్ రాసిన ఈ కథనంలో భారత్‌లో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ అత్యంత శక్తివంతమైన విదేశీ రాజకీయ పార్టీగా కొనసాగుతోందని ప్రస్తావించారు. 2014లో ఉన్న విజయాలతర్వాత 2019లో కూడా అదే విక్టరీని నమోదుచేసింది. 2024 ఎన్నికలకు ఇపుడు అదేస్థాయి విజయావకాశాలకోసం ఇప్పటినుంచే వ్యూహాలు అమలుచేస్తోందని రస్సెల్ తెలిపారు. అంతేకాకుండా ఆర్థికపరంగాశక్తివంతంగాను, జపాన్ తర్వాత ఇండోపసిఫిక్‌ప్రాంతంలో అంతేస్థాయి ప్రభావవంతమైన దేశంగా మారుతోందని వివరించారు. చైనాశక్తియుక్తులను కట్టడిచేయడంలో అమెరికా సహాయం లేకుండానే భారత్ నెట్టుకొస్తోందని, భవిష్యత్తు మొత్తంకూడా బిజెపిదే అవుతుందని రస్సెల్ తన కథనంలో ప్రస్తావించారు. ఎక్కువశాతం





భారతీయులకు ఒంటబట్టని రాజకీయ వ్యూహంనుంచి ఆవిర్భవించిందని, హిందూత్వ నాగరికతతో ఆధునీకరణ దిశగా భారత్‌లో ముందుకు పోతోందన్నారు. ముస్లిం సాంప్రదాయాల ప్రకారమే బిజెపి కూడా పాశ్చాత్య సరళీకృత విధానాలను కొంతవరకూ వ్యతిరేకిస్తోంది. చైనా తరహాలోనే ఇపుడు భారత్ ప్రపంచంలో గ్లోబల్ సూపర్‌పవర్‌గా అవతరించే వ్యూహంతో ముందుకుపోతోందన్నారు. ఇజ్రాయిల్‌లో లీకుడ్‌పార్టీ తరహాలో బిజెపి మార్కెట్ సానుకూల ఆర్థికవిధానాలను అనుసరిస్తోందని, సామ్యవాద సిద్ధాంతాలను పక్కనపెట్టి సరళీకృత విధానాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అయితే కొంతమేర జనాభా ఆర్‌ఎస్‌స్ ప్రభావం బిజెపిపై ఎక్కువ ఉందని, జాతీయ స్థాయిలో హిందూ జాతీయ సంస్థగా పనిచేస్తూ బిజెపి నాయకత్వానికి దగ్గరగా కొనసాగుతోందని, ఈ విధానం కొంత మేర జనాభాకు ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈశాన్యంలోని క్రిస్టియన్ ప్రభావవంతమైన రాష్ట్రాల్లోకూడా ఇటీవల బిజెపి తన సత్తాచూపించిందని ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి షియా ముస్లింల మద్దతును రాబట్టుకోగలిగిందని వాల్‌స్ట్రీట్ జర్నల్‌కథనంలో వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు కుల వివక్షకు వ్యతిరేకంగాపనిచేసి కొంతమేర పార్టీని పటిష్టంచేసుకోగలిగారనిరచయిత అభిప్రాయం. ఇపుడున్న పరిస్థితులను బట్టిచూస్తే ఆర్‌ఎస్‌ఎస్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పౌరసమాజంగా మారుతోందని, గ్రామీణ, పట్టణ ప్రాంత అభివ1ద్ధిపథకాల్లోను, ఆధ్యాత్మిక మతపరమైన విద్యల్లోను, పౌరులను ఎక్కువ భాగస్వాములను చేసుకోగలుగుతోందని వేలాదిగా ఉన్న సంస్థ వలంటీర్లు జీవితంలోని అన్ని కోణాల్లోను ప్రజలను ప్రభావితంచేయగలుగుతున్నట్లు రచయిత ఉటంకించారు.

# పార్లమెంటు ఉభయసభల్లో వాయిదాల పర్వం

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఆదాని, రాహుల్‌గాంధీలపై కొనసాగుతున్న వివాదంతో పార్లమెంటు సమావేశాలు మళ్లీ వాయిదాపడ్డాయి. లండన్‌లో కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ భారత ప్రజాస్వామ్యంపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అధికార బిజెపి, ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జెపిసి దర్యాప్తుజరిపించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇరుపక్షాల వాదనల మధ్య పార్లమెంటు ఉభయసభల సమావేశాలు రెండో విడత ఏమాత్రం సజావుగా సాగలేదనే చెప్పాలి. సమావేశాలు ప్రారంభంనుంచి ఇరుపక్షాలు వాదనలతో లేవడంతో పార్లమెంటు మధ్యాహ్నం రెండు గంటలవరకూ వాయిదాపడింది. బిజెపి సభ్యులు ఎగువసభలో మరింత నిరసన ప్రకటించడంతో సభా కార్యక్రమాలు పూర్తిగా స్తంభించిపోయాయి. లోక్‌సభ కూడా విపక్ష పార్టీలప్రతినిధులు చేపట్టిన నిరసనలతో దిగుబసభకూడా వాయిదాపడింది. ఆదానిగ్రూప్ షేర్ల అవకతవకలపై సమగ్ర దర్యాప్తుజరిపించాల్సిందేనని,మోడీ ఆదాని కుంభకోణంపై నోరువిప్పాలంటూ పట్టుబట్టాయి. మాకు జెపిసి కావాలి అంటూ విపక్షాల ఎంపిలు పట్టుబట్టారు. స్పీకర్ ఓంబిర్లా నిరసన తెలుపుతున్న ఎంపిలకు పదేపదే విజ్ఞప్తిచేస్తూ శాంతించాలని తమతమ స్థానాల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రశ్నోత్తరాల సమయంలోనే వీటిని చేపడతామని, అప్పటికీ అవకాశం ఇవ్వనిపక్షంలో వెల్‌లోకి వచ్చినా సహేతుకంగా ఉంటుందని, ముందు సభా కార్యకలాపాలను సాగనీయాలని ఓంబిర్లాకోరారు.

## 'పొన్నియిన్ సెల్వన్-2' నుంచి
# 'ఆగనందే.. ఆగనందే'

ప్రియుడి ప్రేమలో చోళ రాజ్యపు యువరాణి మైమరచిపోతుంది... అతన్నిచూసినా, తలుచుకున్నా ముఖంలో చిరునవ్వు విచ్చుకుంటుందని ఆమె తన మనసులోప్రేమను 'ఆగనందే ఆగనందే' అంటూ అందమైన పాట రూపంలో పాడుకుంటుంది.. ఆ చోళ రాజ్యపు యువరాణి ఎవరో కాదు.. కుందవై, ఆమెప్రియుడు వల్లవరాయుడు, కుందవిగా త్రిష, నల్లవరాయుడిగా కార్తి సిల్వర్ స్క్రీన్‌పై మెప్పించనున్నారు.అసలు వారి మధ్య ప్రేమకు కారణమేంటో తెలుసుకోవాలంటే



పొన్నియిన్ సెల్వన్2 సినిమాచూడాల్సిందేనని మేకర్స్ అంటున్నారు. ఇండియన్‌ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తున్న విజువల్ వండర్ పొన్నియిన్‌సెల్వన్2.. లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం ఈసినిమాను భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు. గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వన 1కి కొనసాగింపుగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. రెండో భాగంపై అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్28న ప్రపంచ వ్యాప్తంగా పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిల, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్‌కానుంది.. తాజాగా చిత్రం నుంచి ఆగనందే...ఆగనందే అనే పాటను యూనిట్ విడుదల చేసింది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేశారు.. ఆనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను శక్తిశ్రీ గోపాలన్ శ్రావ్యంగా ఆలపించారు. అద్భుతమైన కోటలు, అంతకు మించినకథ, కథనం అందులో రాజ తంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది.. విక్రమ్, జయం రవి, కార్తి, ఐశ్వర్యరాయ్, త్రిష, జయరామ్ తదితరులు నటిస్తున్నారు. ఏప్రిల్28న ఈ చిత్రం విడుదల కానుంది.

# జక్కన్న ఆసక్తికర కామెంట్స్



ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ ప్రపంచ వ్యాప్తంగా సూపర్ క్రేజ్‌ను సొంతం చేసుకున్న సంగతి విదితమే.. ఈచిత్రంలోని నాటు నాటు. పాటకు ఆస్కార్ పురస్కారం రావటంతో భారతీయులు చాలా సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈ మేరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్ఆర్ఆర్ ఫ్యాన్స్ కూడ అభిమానాన్ని చాటుకుంటున్నారు. న్యూజెర్సీలో నాటు నాటు పాటకు ట్రిబ్యూట్ అందించారు. కార్లతో లైట్ పెర్ఫామెన్స్‌తో సాగిన ఈ ట్రిబ్యూట్ చూడటానికి సూపర్‌గా ఉంది.. దర్శక దిగ్గజం రాజమౌళి దీనిపై ఆసక్తికరమైన కామెంట్ చేశారు. ఈ ట్రిబ్యూట్‌కి పొంగిపోయాను.. ఈ షో నిర్వహించిన వారికి థాంక్స్ అన్నారు.. అంతేకాదు ఇది అద్భుతమైన ప్రదర్శన అని పేర్కొన్నారు. రాజమౌళి చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఐరా క్రియేషన్స్ కొత్త చిత్రం

సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ త్రినాధరావు నక్కిన అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా సినిమాలు చేయటంలో ప్రత్యేకత ఉంది.. ఆయన గత చిత్రం ధమాకా 2022లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్లలో ఒకటిగా నిలిచిందనే సంగతి తెలిసిందే.. ప్రముఖ నిర్మాణ సంస్థ ఐరా క్రియేషన్స్‌తో త్రినాధరావునక్కిన చేతులు



కలిపారు.. త్రినాధరావు , ప్రొడక్షన్ బ్యానర్‌కి ఇది నెక్స్ట్ ప్రాజెక్టు.. భారీ బడ్జెట్‌తో ఉషా ముల్పూరి శంకర్‌ప్రసాద్ ముల్పూరి ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. ఐరా క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 5 దర్శక,నిర్మాతలకు అత్యంత భారీ బడ్జెట్ చిత్రం కానుంది. ఉగాది సందర్భంగా ఈచిత్రాన్ని అధికారికంగా అనౌన్స్ చేశారు. హీరో, ఇతర వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 3డిలో విక్రమ్ భారీ చిత్రం



స్టార్ హీరోల్లో ఒకరు విక్రమ్.. కెరీర్‌లో ఎన్నో విలక్షణమైన పాత్రలు చేశారు.. ఇపుడు వెర్సటైల్ దర్శకుడు పారంజిత్‌తో తుంగళాన్.. అనే భారీ పాన్‌ఇండియామూవీ చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం పోస్టర్లు, టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. కాగా దీనిపై మరో ఆసక్తికరమైన అప్‌డేట్ ఒకటి తెలియవచ్చింది.. ఈభారీ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా 3డి రిలీజ్ ఉంటుందని కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో ఈ భారీ సినిమా 3డిలో రిలీజ్ కానుంది.. షూటింగ్‌ను శర వేగంగా పూర్తిచేసుకుంటున్న ఈచిత్రాన్ని నీలం ప్రొడక్షన్స్ , గ్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.




# 'కథ వెనుక కథ' పెద్దహిట్ అవుతుంది'

కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడి బాక్సాఫీసు.. ఈ బ్యానర్‌పై రూపొందిన తొలి చిత్ర కథ వెనుక కథ.. విశ్వంత్ దుడ్డుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ ప్రధాన తారాగణంగా నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని అవనింద్రకుమార్ నిర్మించారు.. సస్పెన్స్ థ్రిల్లర్‌లో రూపొందింది.. ఈచిత్రాన్ని ఏప్రిల్‌లో విడుదల చేయనున్నారు. తాజాగా ప్రీరిలీజ్‌ఈవెంట్‌ను నిర్వహించారు.. దేశంలో మహిళలపై జరుగుతున్న నిర్భయ తరహా ఘటనలను ఖండిస్తూ మేకర్స్ ఓ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. కార్యక్రమంలో నిర్మాత అవనీంద్రకుమార్ మాట్లాడారు.. మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ



సర్ సాయి వచ్చి, కృష్ణచైతన్య గురించి చెప్పి కథ వినమన్నారని, వినగానే వెంటనే నాకు సునీల్ గుర్తుకొచ్చారాన్నరు. అంతే సునీల్‌కు ఫోన్‌చేస్తే ఆయన కూడ రెడీ అన్నారని అన్నారు.. అక్కడ నుంచి సాయి అన్నీ నడిపించారన్నారు.. లాభనష్టాల గురించి ఆలోచించకుండా ఉంటే మంచి సినిమాలు చేయగలుగుతామన్నారు.. సినిమా చాలా మంచి సక్సెస్ కావాలని, భవిష్యత్తులో న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో హీరో విశ్వంత్ దుడ్డుంపూడి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి, చిత్ర దర్శకుడు కృష్ణ చైతన్య, నటుడు ఆలీ, నటుడు సునీల్, సంగీత దర్శకుడు శ్రవణ్ భరద్వాజ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, లిరిక్ రైటర్ పూర్ణాచారి, నటుడు మధునందన్, హీరోయిన్ శ్రీజిత గౌస్, హీరోయిన్ శుభశ్రీ మాట్లాడారు.

**మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్ వర్మ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది..అభిషేక్‌పిక్చర్స్, ఆర్టీటీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో భారీ అంచనాలను పెంచింది.. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా రావణాసుర గ్రాండ్ రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ఈచిత్రంలోని హీరోయిన్లలో ఒకరైన ఫరియా అబ్దుల్లా మీడియాతో మాట్లాడారు**



# ప్రయోగాలు చేయటం ఇష్టం.

**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

రావణాసురలో నా పాత్ర పేరు కనకమహాలక్ష్మి, తను లాయర్, అయితే జాతిరత్నాలు లాంటి లాయర్ కాదు (నవ్వుతూ), చాలా సీరియస్ లాయర్.. రవితేజ గారు సీనియర్ లాయర్.. క్యారెక్టర్‌లో చాలా వెరైటీ కలర్స్ ఉంటాయి. కథతోపాటు మారే పాత్ర.

**లాయర్ పాత్రలు మీ సెంటిమెంటా?**

లేదండీ.. ఈ కథకు లాయర్ అవసరం

**అయిదుగురు హీరోయిన్లు ఉన్నారు కదా.. వాళ్లతో మీ కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి?**

ఇందులో మేఘా ఆకాష్‌తో మాత్రమే కాంబినేషన్ సీన్స్ ఉంటాయి.. అయిదుగురు హీరోయిన్లు ఉన్నప్పటికీ అందరికీ భిన్నమైన పాత్రలు, కథలో కీలకమైన పాత్ర చేశాను. నటించటానికి ఆస్కారం ఉండే పాత్ర.

**లాయర్ పాత్ర కోసం ఎలాంటి ప్రిపరేషన్ చేశారు?**

కోర్టులో తక్కువ సీన్స్ ఉంటాయి. లాయర్ నేపథ్యం కీలకంగా ఉంటుంది.. మ్యారీడ్ విమన్, బాడీ లాంగ్వేజ్‌లో కూడ కొంచెం పరిణితి ఉండాలి.. మైండ్ సెట్ కొంచెం భిన్నంగా ఉండాలి

**రవితేజతో పనిచేయటం ఎలా అన్పించింది?**

రవితేజగారితో పనిచేయటం నెక్స్ట్‌లెవల్ ఎక్స్‌పీరియన్స్.. నటుడిగానే కాదు. వ్యక్తిగా కూడ ఆయన చాలా స్ఫూర్తిదాయకం.. బ్రేక్‌లో కాసేపు ఆయనతో మాట్లాడితే ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు..

**రావణాసుర..లో సీత ఎవరు?**

అది మీరు సినిమా చూసి తెరపై తెసుకోవాలి.. అప్పటి వరకు సస్పెన్స్ (నవ్వుతూ)

**చాలా సెలక్టివ్‌గా సినిమాలు చేస్తున్నారు. ఎందుకు?**

త్వరగా ఎక్కువ సినిమాలు చేసేయాలనే ఆలోచన లేదు. నా ప్రయాణంపై నాకు స్పష్టత ఉంది. మరో అయిదేళ్లలో ఎక్కడ ఉంటానో ఒక అంచనా ఉంది.. అందుకే సినిమాల ఎంపికలో తొందర పడను.. ఎలాంటి రిగ్రేట్స్ లేవు.. అవకాశాలు వస్తాయా రావా? అనేభయం కూడ లేదు.

**ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**

ప్రయోగాలు చేయటం ఇష్టం.. నెగిటివ్, యాక్షన్, పీరియాడిక్ భిన్నమైన పాత్రలు చేయటం ఇష్టం.

**దర్శకత్వం చేసే ఆలోచన ఉందా?**

దర్శకత్వం ఆలోచన ఉంది.. అలాగే ప్రొడక్షన్ చేయాలనే ఆలోచన కూడ ఉంది. అయితే దానికి ఇంకా సమయం పడుతుంది

**కొత్త ప్రాజెక్టులు?**

ప్రస్తుతం తెలుగు, హిందీ, తమిళ్‌లో చెరో సినిమా చేస్తున్నా.. ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.

# అల్లు అర్హ యోగా సాధన.. బన్నీ సంతోషం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో ఎలా హుషారుగా స్పెండ్ చేస్తారో తెలియందికాదు.. తన పిల్లలతో ఎక్కువ సమయం గడపటానికి ఆయన ఇష్టపడుతారు.. కాగా ఆయన కుమార్తె



అల్లు అర్హ యోగా ప్రాక్టీసు చేస్తుండగా, అల్లు అర్జున్‌అలా చూస్తూ మురిసిపోతున్నారు.. అందుకు సంబంధించిన ఒక ఫొటో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన కూతురు బన్నీ సరదాగా ఉండే క్షణాలను సోషల్ మీడియాలో చాలానే పోస్ట్ చేశారాయన.. అయితే ప్రస్తుతం ఈ ఫొటో మరింత ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా బన్నీ ఇపుడు పుష్ప 2 షూటింగ్‌లో బిజీగా ఉంటూనే తన ఫ్యామిలీతో ఆనందంగా గడుపుతున్నారు.

# చాలా రిస్కు తీసుకున్నా : విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా మూవీ 'దాస్ కా ధమీ ౹'.. ఈచిత్రానికి ఆయనే హీరో, దర్శకుడు ,నిర్మాత.. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ నటిస్తోంది.. పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఈ చిత్రం ఈనెల 22న ఉగాది కానుకగా విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఇది నాకు చాలా స్పెషల్‌మూవీ అన్నారు. నటనతో పాటు నిర్మాత, దర్శకత్వంలో చాలా నిజాయితీగతా పనిచేశానని అన్నారు. డబ్బులు సంపాదించటానికి ఎపుడూ సినిమా లేదు కానీ, ఈసినిమా కోసం చాలా డబ్బులు పెట్టేశానని అన్నారు.



ఈ ప్రయాణంలో నన్ను ఎంతగానో సపోర్ట్‌చేసిన మీడియాకు ధన్యవాదాలు అన్నారు. ప్రసన్న కథ చెప్పినపుడే అద్భుతం అన్పించిందన్నారు.. డెవలప్ చేసి వెళ్తుంటే టాని స్కేల్ పెరుగుతూ వచ్చిందన్నారు. నివేదా కూడ చాలా మంచి సూచన ఇచ్చిందన్నారు.దీంతో సినిమా నెక్స్ట్‌లెవల్‌కు వెళ్లిందన్నారు. ఆ సూచన ఏంటంటే.. విడుదల తర్వాత చెబుతానని అన్నారు. మహేష్, హైపర్ ఆదితోపనిచేస్తుంటే చాలా సరదాగా గడిచిందన్నారు. లియోన్ మంచి సంగీతం అందించారని అన్నారు.. వన్మయి క్రియేషన్స్ ఇప్పడితో ఆగిపోదని, ఇంతకు మంచి సినిమాలు వస్తాయన్నారు.. ఈనెల 22న విడుదల అవుతుందన్నారు. ఈచిత్రానికి ప్రేక్షకుల లభిసు ఒదని అన్నారు. కార్యక్రమం లో నివేదా పేతురాజ్, ప్రసన్న కుమార్ బెజవాడ, నిర్మాత కరాటే రాజు, లియోన్ జేమ్స్ మాట్లాడారు.

# 'మీటర్' సెకండ్ సింగిల్ ..ఓ బేబీ..

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మాస్ యాక్షన్ ఎంటంటైనర్ మీటర్.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్నిక్లాస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది... మైత్రీ మూవీ మేకర్స్ సపోర్ట్‌తో సినిమాకు





సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.. మీటర్ టీజర్‌కు అదరిపోయే స్పందన వచ్చింది. సాయికార్తీక్ అందిస్తున్న ఈచిత్రం సింగిల్ చమ్మక్ చమ్మక్ పోరి సూపర్‌హిట్‌గా నిలిచింది.. కాగా తాజాగా బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి చేతులమీదుగా సెకండ్ సింగిల్ ఓ బేబీ. .లిరికల్ వీడియోను లాంచ్ చేశారు.. ఈ పాట కిరణ్ అబ్బవరం అతుల్య రవిపై ప్రేమను వర్ణిస్తుంది.. అయితే ఆమెకు మొదట్లో అలాంటి ఫీలింగ్స్ లేవు.. అతని ప్రయత్నాలు ప్రేమని అంగీకరించేలా చేస్తాయి. కిరణ్ అబ్బవరం పాటలోజాయ్‌ఫుల్‌గా కన్పించారు. పాటలో ఆయన డాన్స్ మూమెంట్స్ ఆకట్టుకుంటున్నాయి.. అతుల్య చాలా అందంగా కన్పించింది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్‌యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణల చిరంజీవి , హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న సినిమా గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# ఉగాది స్పెషల్‌గా ఫస్ట్‌సింగిల్



టాలీవుడ్ లేడీ సూపర్ స్టార్‌హీరోయిన్ అనుష్క చేస్తున్న అవైటెడ్ సినిమా మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి... యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్నారు. ఈసినిమాపై ఆడియెన్స్‌లో ప్రత్యేక అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా నుంచి మేకర్స్ ఒక్కో అప్‌డేట్‌ను అందిస్తూ ఆసక్తి రేపుతున్నారు. తాజాగా ఈసినిమా నుంచి ఫస్ట్‌సింగ్‌పై ఆసక్తికర ప్రకటన చేశారు.. ఫస్ట్‌సింగిల్‌గా...నోనోనో.. ను ఉగాది రోజున విడుదలకు సిద్ధం చేశారు.. ఈమేరకు అనౌన్స్‌చేశారు.. మరి వాట్సాప్ చాట్ లాం టి ఇంట్రెస్టింగ్ వీడియో చేసి నట్టు తెలిపారు. అయితే టైం ఇంకా ఫిక్స్‌చేయలేదు.. ఈచిత్రానికి రాధన్ సంగీతం అందిస్తున్నారు.. యూవీ క్రియేషన్స్ నిర్మాణం వహిస్తోంది.. అతి త్వరలో థియేటర్ల ద్వారా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'పఠాన్' స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్



బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ హీరోగా దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం పఠాన్.. జాన్ అబ్రహం సాలిడ్ విలన్ రోల్‌లో నటించారు.. ఇటీవల విడుదలైన ఈచిత్రం సెన్సేషనల్ హిట్ అందుకుంది.. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించారు. యాక్షన్ మూవీగా ప్రేక్షకుల అదరణ అందు కుంది.. అంతేకాదు వసూళ్లు కూడ బారీగా రాబట్టుకుంది.. కాగా ఈచిత్రం స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది.. ఈసినిమా మార్చి 22న స్ట్రీమింగ్‌లోకి అందుబాటులోకి రానున్నట్టు కన్ఫర్మ్‌చేశారు.. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈసినిమా స్ట్రీమింగ్‌కు రానున్నట్టు తెలిసింది.. ఈచిత్రంలో స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కీలకపాత్రలో కన్పించారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

## కొత్తూరులో ఘనంగా లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు జన్మదిన వేడుకలు

కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త



కొత్తూరు బుయ్యాల చిట్టిబాబు కాంప్లెక్స్‌లో మంగళవారం పాతపట్నం నియోజకవర్గనేత, కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అంతకంటే ముందు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుఇంటి నుంచి బుయ్యాల చిట్టిబాబు కాంప్లెక్స్ వరకు బైక్ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేసుకుంటూ తన అభిమానుల కోలాహలం నడుమ టపాసులు పేలుస్తూ సాగింది.అలాగే ఆయనకు అభిమానులతో పాటు కొత్తూరు వాసులు అడుగడుగునా నీరాజనాలుపలుకుతూ ఘన స్వాగతం పలకడం విశేషం. ప్రధానంగా కొత్తూరు యువత మరియుకొంత మంది వైకాపా నేతలు లోతుగెడ్డను గజమాలతో సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగానిలిచింది. అదే మాదిరిగా బుచ్చిబాబు కాంప్లెక్స్ ప్రాంగణం వద్ద పూల వర్షం కురిపించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఐదుమండలాలకు చెందిన లోతుగెడ్డఅభిమానులు, అనుచరులు జన్మదిన వేడుకలకు పెద్దఎత్తున హాజరై ఆయన గొప్పతనాన్ని రాజకీయ చతురతను అలాగే రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధికిలోతుగెడ్డ అవసరం గురించి ఆవశ్యకతల గురించి మాట్లాడారు. ముఖ్యంగా కొత్తూరుమండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ స్థానికులు రావాలి స్థానిక నాయకులే పరిపాలించాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తదుపరి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ స్థానికనాయకులే రావాలి స్థానికులే పరిపాలించాలన్నారు. స్థానికేతరుల పరిపాలనకు స్వస్తి చెబుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు స్థానికేతర్లకు టిక్కెట్ కేటాయించినట్లయితేఖచ్చితంగా ఐదు మండలాల నాయకులతో కలిసి తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్థానికులకు టిక్కెట్ కేటాయించాలని వలస వచ్చే నాయకులకు ఈసారి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసికట్టుగాఒకే ఏకతాటిపై నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ఒక్క స్థానికులకే సాధ్యమని తులసి వరప్రసాదరావు అన్నారు. బానిస సంకెళ్ళ పోయి మన రోజులు రావాలంటే ఈ సారి స్థానికులకు టిక్కెట్ కేటాయించాలని కోరారు. అనంతరం అభిమానులు, కార్యకర్తల అనుచరుల మధ్య కేక్ కట్ చేశారు. అదేవిధంగా జన్మదిన వేడుకలకు సహకరించినటువంటి ప్రతి ఒక్క యువతకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కల్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, పాతపట్నం జెడ్పీటిసి లింగాల ఉషారాణి, హిరమండలం మండల ప్రత్యేక ఆహ్వానితులు తిరుపతిరావు, ఎల్.ఎన్‌పేట, జెడ్పీటిసీ కిలారి త్రినాధరావు, పాడి కృష్ణారావు, మెళియాపుట్టి మండలం రట్టి సర్పంచ్ సామాల్‌బాబు, పాడి వెంకటేష్, రతన్‌రెడ్డి, పాతపట్నం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రేగేటి షణ్ముఖరావు, మాజీ మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు మజ్జి భుజంగరావు, గంగు వాసు, శ్రీరాములు, జానకమ్మ, రాజులమ్మ, రింపి గ్రామం ప్రభావతి, గులుమూరు సర్పంచ్ సుంకర కోటి, నెయ్యిల రామారావు, తట్ల శంకరరావు, నియోజకవర్గంలో 5 మండలాల్లో గల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## స్పీకరు నిరంకుశ దోరణి విడనాడాలి:మాజీ జెడ్‌పిటిసి రమేష్

కవిటి, మార్చి21ప్రభాతవార్త:



స్పీకరు నిరంకుశ దోరణి విడనాడి అందరికీ ఒకేలా న్యాయం చేయాలంటూ మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్‌తోపాటు పలువురు నేతలు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటిలోగల డాక్టరు బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వారంతా పూలమాలలు వేసి నివాలర్పించిన అనంతరం మాట్లాడుతూ శాసనసభను కౌరవసభగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదని దళిత ఎంఎల్‌ఎపై దాడికి దిగడమేకాకుండా ఇతర తెలుగుదేశం ఎమ్మెల్యేలపై దాడికి దిగి శాసనసభను కౌరవసభగా మార్చి తిరిగి తెలుగుదేశం ఎమ్మెల్యే తప్పుపద్దడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేసారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నిల్లో పరాభవాన్ని జీర్ణించుకోలేక చట్టసభలో దళిత ఎమ్మెల్యేలపై దాడికి దిగడం అన్యాయం అంటూ వారంతా ఆందోళన చేసారు. అంతేకాక జిఒనెం-1ను తక్షణమే రద్దుచేయాలంటూ డిమాండ్ చేసారు. ఈకార్యక్రమములో మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్, మాజీ జిల్లాకోప్సన్ సదానంద రౌళో, మాజీ మండలకోప్సన్ బాసుదేవరౌళో, ఎంపిటిసి ప్రతినిధి సంతోష్‌పట్నాయక్, మం డలపార్టీఅధ్యక్షులు మణిచంద్రప్రకాష్, మాజీ ఎంపిటిసిలు హరిక్రిష్ణ బిసాయి, బార్లచిన్నబాబు, బెందాళం విజయక్రిష్ణ, జిల్లారైతుసంఘం ప్రతినిధి పుల్లట సంతోష్, ప్రసాద్‌లతోపాటు పలువురు తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు

## ప్రజసేవ పరమావదిగా బావించాలి

### ఎంఎల్‌సి నర్తు రామారావు

కవిటి, మార్చి21ప్రభాతవార్త:



ప్రజాసేవే పరమావదిగా బావించి ఉత్తమ సేవలు అందించాలంటూ ఎంఎల్‌సి నర్తు రామారావు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారంనాడు ఎంఎల్‌సిగా ఎన్నికోబడ్డ నర్తు రామారావును ఇచ్చాపురం నియోజకవర్గం సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించే కార్యక్రమములో మండలం కొత్తపుట్టుగలో చేపట్టారు. వారంతా నర్తు రామారావుకు పుష్పగుచ్చం ఇచ్చి గౌరవించారు. ఈ సందర్బముగా నర్తు రామారావు మాట్లాడ ఉతూ రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగులపట్ల సానుకూలం ఉన్నారని అన్ని సమస్యలు పరిష్కారం చేపడతారని అన్నారు. ఈకార్యక్రమములో ఇచ్చాపురం నియోజకవర్గం సచివాలయం సిబ్బంది అలానే టెక్కలి, పలాస డివిజన్ కోఆర్డినేటర్లు పొల్లాయి ఆశోక్, జిల్లావైస్ ప్రెసిడెంట్ జె క్రిష్ణ, ఇచ్ఛాపురం, కంచిలి మండల అధ్యక్షులు హర్చిచంద్ర, కొల్లి వాసు, పూర్ణచంద్ర, లోళ్ళ విజయ్, శేషరావు, పందిరి రమేష్, కోటేష్, సళ్ళ ప్రవీణ్, నవీన్ సచివాలయ ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## విధ్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

కవిటి, మార్చి21ప్రభాతవార్త:



విధ్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం అంటూ కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావుతోపాటు పిపిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహులు అన్నారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలంలో కవిటి, మాణిక్యపురం గ్రామాల్లో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రాగిజావ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్బముగా లక్ష్మణరావు తోపాటు దేవరాజుసాహులు అలానే పలువురు ఉపాధ్యాయులు సిఎం జగన్ సందేశాన్ని విధ్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించి రాగిజావ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఒ సూర్యనారాయణ, ఎంఇఒ ధనుంజయ మజ్జి, ఎంపిటిసిలు పూడి నీలాచలం, దుద్ది ధర్మారావు, ఉపసర్పంచ్ దుర్యోధన, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, పాఠశాల కమిటీ చైర్మన్ మెగులిపురి క్రిష్ణారావు, ఎంపిటిసి సంతోష్, మాణిక్యపురం గ్రామానికి చెందిన పలువురు ప్రతినిధులు, కవిటిఎమండలానికి చెందిన వైసిపి ప్రతినిధులు జల్లు యుగంధర్, బెందాళం రమణమూర్తి, పిన్నింటి జైరామ్, హెచ్‌ఎం మల్లేశ్వరరావు, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## గారలో ఉచిత వైద్యశిబిరం

గార, మార్చి 21 ప్రభాతవార్త



గార మండల కేంద్రంలో ముంజేటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విందా హాస్పిటల్ విశాఖవారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపిపి గొండు రఘురాం మంగళవారం ప్రారంభించారు. ఈ శిబిరంలో వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వశిందర్, అఖిలా, రినిషా వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీహరి, మార్పు పృధ్వీరాజ్, అరవల రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## బాదములు దాని ప్రయోజనాలపై నివేదిక వెల్లడి

సరుబుజ్జిలి, మార్చి 21 ప్రభాతవార్త

బాదములపై చేసిన రెండు నూతన అధ్యయనాలు, ఒక అధ్యాయనాన్ని మూడురోజులపాటు చేయగా, మరో అధ్యయనాన్ని మూడు నెలల పాటు నిర్వహించగా, అవిబాదముల వల్ల కలిగే ప్రయోజనాలను వెల్లడించాయి. ఈ అధ్యయనాలు వెల్లడించే దానిప్రకారం పీడయాబెటీస్ మరియు అధిక బరువు/ఉబకాయంతో బాధపడుతున్నఆసియన్ భారతీయులలో మూడు నెలల పాటు నిత్యం బాదములు తీసుకోవడం వల్లవారి ప్రీ డయాబెటీస్ పూర్తిగా తగ్గడం లేదా గ్లూకోజ్ స్థాయిలు నియంత్రించబడటంజరిగింది. అధ్యయనంలో పాల్గొన్న దాదాపు ఒక వంతు (23.3 శాతం) మందిలో బ్లడ్ షుగర్ సాధారణ స్థాయికి చేరుకుంది.

## బుద్దా స్కూల్‌లో ఉగాది వేడుకలు

గార, మార్చి 21 ప్రభాతవార



కళింగపట్నంలోని శ్రీబుద్దా స్కూల్‌లో తెలుగు నూతన సంవత్సర వేడుకలు ఘనంగాజరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ యర్రన్న మాట్లాడుతూ ఉగాది విశిష్టత, పంచాయత శ్రవణం , రైతుల ఏరువాక గూర్చి ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితా యర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్‌ఐ ప్రజ్ఞా వికాస పరీక్ష విజేతలకు బహుమతులు ప్రధానం

కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త



ఇటీవల ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కొత్తూరులో పదో తరగతి విద్యార్థులకుమండలస్థాయిలో ప్రజ్ఞా వికాస పరీక్షలు నిర్వహించిన సంగతి పాఠకులకు విధితమే. ఈమేరకు మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ సిబ్బంది పోటీ పరీక్షలకు హాజరై ఆయా పరీక్షల్లోప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులకు బహుమతిప్రధానం గావించారు. ఈ ప్రజ్ఞా వి కాస పరీక్షల్లో ప్రథమ స్థానాన్ని కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన డి ఖగేశ్వరి సాధించగా ద్వితీయ స్థానాన్ని హోలీ క్రాస్‌ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థి పి.అభిలాష్, తృతీయ స్థానాన్ని బి.మహేష్‌లు సాధించారు. ముగ్గురు విద్యార్థులకు వేర్వేరు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బి.హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు డి.చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ప్రజ్ఞా వికాసపరీక్షతే పదవ తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థుల ప్రతిభ పట్ల హర్షం వ్యక్తం చేశారు. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్య దర్శి బి.హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు డి.చంద్రశేఖర్‌లతో పాటు ప్రధానోపాధ్యాయులు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పార్టీ కేంద్ర కార్యాలయంలో నారా చంద్రబాబును కలిసిన ఎంజీఆర్

కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త



పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుమరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడుని మంగళవారం పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం సీని యర్ నాయకులు, ప్రముఖసామాజికవేత్త, మానవ తా వాది మామిడి గోవిందరావు (ఎంజీఆర్) మర్యాదపూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామిడి మాట్లాడుతూ రాజకీయవారసత్వ నేపథ్యం లేని సేవాభావం కలిగిన వ్యక్తులను అభ్యర్థులుగా నిలబెట్టి అఖండవిజయంలో గెలిపించినందుకు తామంతా గర్వపడుతున్నట్లు ఎంజీఆర్ తెలిపారు. అలాగే నియోజకవర్గ సమస్యలు, పార్టీ పరిస్థితులను తెదేపా అధినేత చంద్రబాబుకు వివరించినట్లు ఎంజీఆర్ విలేకర్లకు వెల్లడించారు. అలాగే ఇటీవల జరిగిన పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు అభ్యర్థుల అభినందన సభలోమామిడి పాల్గొన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు మరియు ఎమ్మెల్సీలుగా గెలుపొందిన సభ్యులను మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పాతపట్నంనియోజకవర్గ సమస్యలతో పాటు పార్టీస్థితిగతులను ఎంజీఆర్ వివరించినట్లుతెలిసింది. దీంతో పాటు గన్నవరం విమానశ్రయంలో మరోసారి పార్టీ అధినేత చంద్రబాబును కలవడం విశేషమన్నారు.

## జగనన్న గోరుముద్దలో రాగి జావ

మందస, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలో బేతాళపురం పంచాయతీ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికపాఠశాలలో జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావను విద్యార్థులకు వైఎస్సార్‌హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో విద్యతో పాటు ఆరోగ్యం ముఖ్యమని మధ్యాహ్నభోజన కార్యక్రమంలో గోరుముద్దలో భాగంగా మంగళవారం నుంచి రాష్ట్ర ప్రభుత్వంరాగిజావను పంపిణీ చేస్తుందని తెలిపారు. లక్ష్మణ్ మాట్లాడుతూ గుడ్డు, చిక్కి సహాప్రభుత్వం అందిస్తున్న 15 రకాల పదార్థాలకు రాగి జావను అదనంగా అందిస్తున్నారనిలక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వంతో భాగస్వామి అయిన సత్యసాయి ట్రస్ట్‌కు ప్రత్యేకధన్యవాదములు లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిపురం సర్పంచ్ పురుషోత్తం, బేతాళపురం సర్పంచ్ సింహాద్రి, హరికృష్ణ, గ్రామపెద్దలు మరియు యువకులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రచార పత్రాలకు కోట్లు...ప్రశ్నాపత్రాలకు తూట్లు

ఆమదాలవలస, మార్చి 21 ప్రభాతవార



విద్యకు పెద్దపీట, నాడు నేడు పేరిట పాఠశాలలకు మహర్దశ పేరిట పదే పదే గొప్పలు చెబుతున్న పాలకుల చేతల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని జనసేన ఆమ దాలవలస్మనియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు ఆరోపించారు. మంగళవారం ఆయనజనసేన నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన ప్రభుత్వ వైఫల్యాలను వరుసగా ఎండగట్టారు. ఇటీవల ప్రభుత్వం భారీ ఎత్తుననిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం పేరిట కోట్లాది రూపాయలు ఖర్చు చేసిఇంటింటికి కరపత్రాలను పంచిందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకుకనీసం ప్రశ్నాపత్రాలను ముద్రించకుండా పరీక్షల వ్యవస్థని తూట్లు పొడిచిందనిదుయ్యబట్టారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా విద్య, వైద్యానికి ప్రభుత్వం అధికప్రాధాన్యం ఇస్తుంది కానీ మన రాష్ట్రంలో అధికార పార్టీ మద్యానికి ప్రాధాన్యమిచ్చి పేదకుటుంబాలను దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబ్‌ల విషయంలో సైతంబైజ్యూష్ కంపెనీకి కోట్లాది రూపాయలు సంతర్పణ చేసి తిరిగి కమిషన్ల రూపంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారడం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే ఊరి బడిని పేద విద్యార్థులకు దూరం చేశారని, వేలాది ఉపాధ్యాయుల పోస్టులు రద్దుచేసి నిరుద్యోగ ఉపాధ్యాయులను వంచించారని పేర్కొన్నారు. ఆఖరికి రాష్ట్రంలోనిదేవాలయాలను ధ్వంసం చేసి కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి నగదు, బంగారం సైతం ప్రక్కతోవ పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.

## రాగి జావ కోసం ప్రభాకర్ గ్లాసులు పంపిణీ

ఆమదాలవలస, మార్చి 21 ప్రభాతవార్త



ప్రభుత్వం స్కూల్ పిల్లలకు పౌష్టికాహారం అందించే ఉద్దేశ్యంతో చేపడుతున్న జగనన్నగోరుముద్ద పథకంనకు అదనంగా రాగిజావను పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యసంక్షేమాధికారి, ఎపిఎం పైడి కూర్మారావు వివరించారు. విద్యను అభ్యసించే వయసులోగల పిల్లలకు విద్యతో పాటు ఆరోగ్యం చక్కగా ఉండటానికి రక్తహీనత లేకుండా, వ్యాధినిరోధక శక్తిని పెంపొందించేందుకు అవసరమైన ఐరన్ ఫుడ్ తయారీకి ఉదయాన్నే చిరుధాన్యాలలో ముఖ్యమైన రాగిపిండితో పాటు బెల్లంపొడిని కలిపి తయారు చేసినరాగిమాల్టును పిల్లలకు ప్రతి వారంలో మూడు రోజులు అందిస్తారని తెలిపారు. మంగళ,గురు, శనివారాల్లో అందజేయబడుతుందని కూర్మారావు తెలిపారు. ఆమదాలవలస రూరల్‌లో 63 మరియు పట్టణ పరిధిలో గల 36 మొత్తం 99 పాఠశాలల్లో గల 6298 మంది విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీనివాసాచార్యులపేటలోప్రధానోపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాగి జావ పంపిణీ ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు మాజీ ప్రాదేశిక సభ్యులు గురుగుబెల్లి పభాకరరావు స్టీలు గ్లాసులు తన సొంత నిధుల నుంచి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థల జిల్లా ప్రతినిధి ఎం.జానర్ధన సాయి బృందంతోపాటు పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె.లక్ష్మణరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినిపి.దీప, గ్రామ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

మందస, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలో మదనాపురం ఎన్‌హెచ్ 16 హైవే రోడ్డులో పలాస నుంచి ఇచ్ఛాపురం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణీకులు ఐదుగురుతో పాటు డ్రైవర్ కె.రమణకి తీవ్ర గాయాలయ్యాయి. రమణ స్వగ్రామం బారువ. 108 సిబ్బంది హరిపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి తరలించారు. ప్రస్తుతం రమణ ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మందస ఎస్సై వై.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ అతివేగంతోనే ప్రమాదం జరిగిందని ప్రయాణీకులు తెలిపారు.

## పాఠశాలలో గోరుముద్ద కార్యక్రమం

సంతబొమ్మాళి, మార్చి 21 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని పలు పాఠశాలల్లో మంగళవారం జగనన్నగోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగి జావ అందించారు. మండల కంద్రం సంతబొమ్మాళిలో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖఅధికారి జలుమూరు చిన్నవాడు, సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ప్రారంభించారు. నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఎంపియుపి స్కూల్‌లో సర్పంచ్ ప్రతినిధి పిలకరవికుమార్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు రాగి జావ అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్‌లు కోటి, లింగరాజు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు. జగన్నాథపురంలో సర్పంచ్ జోగి రాములమ్మ, మరువాడలో సర్పంచ్‌సూరాడ ధనలక్ష్మి, దాసరాజు, కాకరాపల్లిలో ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావులుఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే బోరుభద్ర, సీతానగరం, డీజీపురం, తదితరపాఠశాలల్లో జగనన్న గోరుముద్ద కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

సంతబొమ్మాళి, మార్చి 21 ప్రభాతవార్త



ప్రపంచ అటవీ దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర ఆవరణలో నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ తాడేల లోకేశ్వరరావు అన్నారు. బోరుభద్ర పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణమూర్తి మాట్లాడుతూ మొక్కలుప్రాణదాతలని, అడవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అడవుల ఆవశ్యకత గూర్చి సమాజంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చైతన్యం తేవాలని ఆయనసూచించారు. గ్రామసర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం మాట్లాడుతూ అడవుల నరికివేతవలన అనేక పర్యావరణ సమ్యలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్‌గ్రీన్‌కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ తాడేల లోకేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమపుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటి సంరక్షించాలని కోరారు. అడవుల పరిరక్షణ,పర్యావరణం, వాతావరణ మార్పులపై నేషనల్ గ్రీన్‌కోర్ వినూత్న కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తుందని ఆయన వివరించారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులటి.వి.రమణమూర్తి, సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, గ్రామపెద్ద లక్ష్మయ్య, ఎన్‌జిసి క్లస్టర్ కోఆర్డినేటర్ టి.లోకేశ్వరరావు, గ్రీన్ టీచర్ డి.ఉమాశంకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వాడకంతోనే రోగాల నివారణ

బూర్జ, మార్చి 21 ప్రభాతవార్త



చిరుధాన్యాల వాడకంతోనే రోగాల నివారణ సాధ్యమవుతుందని ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటిసి బెజ్జిపురం రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని లక్కుపురంగ్రామంలో చిరుధాన్యాల వాడకం, తయారు చేయడంపై డ్వాక్రా సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపుర వీధుల్లో భారీ ఎత్తున ర్యాలీనిర్వహించారు. భవిష్యత్తులో కొర్రలు, రాగులు, సామలు, జొన్నలు, అవిస గింజలు,గోధుమలు, సజ్జలు వంటి చిరుధాన్యాలను ఆహార పదార్థాలుగా తయారు చేయడం,తీసుకోవడం వలన ఉపయోగాలు వంటి అంశాలపై చర్చించారు. అలాగే ఈచిరుధాన్యాలు ఆహార పదార్థాలు తీసుకోవడం వలన వ్యాధి నిరోధక శక్తినిఎంచుతుందని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను దరి చేరనీయవన్నారు.అలాగే మూడవ విడత వైఎస్సార్ ఆసరా గూర్చి వివరించారు. మండలంలో 914సంఘాలకు ఐదు కోట్లు 79లక్షల 67వేల రూపాయలు మంజూరైనట్లు ఎపిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రబాబు, సర్పంచ్ వి.విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు కర్నేన నాగేశ్వరరావు, వియ్యపు కృష్ణ, ఎపిడి బి.నారాయణరావు, ఎపిఎం బాబూరావు, డ్వాక్రా ఈఓ ఎంఎస్ మని సిసిఓలుజి.స్వామినాయుడు, ఎస్.అనిత, బి.పరమేశ్వరరావు, విఓఎ వి.రమణమ్మ, విఓ ప్రెసిడెంట్ వి.సరస్వతి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## దాశరధీపురంనకు నీటిఎద్దడి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గురండి గ్రామ పంచాయతీ హేబిటేషన్ గ్రామమైన దాశరధీపురం గ్రామ కాలనీ వాసులు నీటి సమస్య గురించి గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు వద్ద మంగళవారం ప్రస్తావించారు. విషయం తెలిసిన వెంటనే సర్పంచ్‌సంహాద్రినాయుడు గతంలో అమర్చిన సోలార్ పని చేయకపోవడంతో ఏర్పడిన నీటిసమస్యను తక్షణమే కొత్త మోటార్ 1.5 హెచ్‌పి మోటార్‌ను అమర్చి యధావిధిగానీరును అందించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన సర్పంచ్ చొరవ చూపెడుతూ చేపడుతున్న పనులను చూసి ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉగాది పండగ పర్వదినాన గ్రామస్తులకు టువంటి నీటి కష్టాలు లేకుండా చర్యలు చేపట్టిన సర్పంచ్ సింహాద్రినాయుడుకు గ్రామస్తులతో పాటు ముఖ్యంగా మహిళలుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ సింహాద్రినాయుడుతో పాటు వార్డు సభ్యులు ఇసై అప్పారావు,గదెల వాసు, రాజు, ప్రకాశరావు, తిరుపతిరావు, రవి, ఫాల్గుణ, బోరు మెకానిక్‌లుసింహాచలం, సత్యం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భావనపాడులో ప్రత్యేక వైద్యశిబిరం

**వార్త ప్రభావం**



సంతబొమ్మాళి, మార్చి 21 ప్రభాతవార్త

తీర ప్రాంతం భావనపాడులో మంగళవారం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది స్పందించి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వార్త దినపత్రికలో 'జ్వరాలు బారిన భావనపాడు' అనే శీర్షికన వెలువడినకథనానికి వైద్య సిబ్బంది స్పందించి గ్రామంలో శిబిరం ఏర్పాటు చేశారు. రోగాలు బారిన పడిన 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారుగా 18 మందికి రక్తపరీక్షలు చేయగా మలేరియా, డెంగు నెగిటివ్ వచ్చాయని వైద్య సిబ్బంది తెలిపారు. సీజనల్ జ్వరాలే తప్ప ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే గ్రామాల్లో క్లోరినేషన్ నిర్వహించారు. కిందిస్థాయి వైద్య సిబ్బందికి పకడ్బందీగా ఫీవర్ సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే వెల్‌నెస్ సెంటర్‌కి వచ్చి రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మరికొందరికి ఆరోగ్య స్థితిగతులు అడిగి వైద్య సిబ్బంది తెలుసుకున్నారు. పరిసరాలశుభ్రతపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. బుధవారం కూడా ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈఓ గోవిందరావు, హెల్త్ సూపర్‌వైజర్ మోహనరావు, హెచ్‌వి సూర్యకళ, పిహెచ్‌ఎన్ రాజేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పి వాగ్దేవి,వెంకటరావు, ఎఎన్‌ఎం నారాయణమ్మ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడవికొత్తూరు ప్రాథమిక పాఠశాలలో రాగిజావ పంపిణీ

కొత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మెట్టూరు బిట్ 2 పరిధిలోని అడవికొత్తూరు ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో రాగిజావ పంపిణీ జరిగింది. ఈ మేరకు పోషక విలువలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గేదెల వెంకటరమణ, విజయ్‌కుమార్, విద్యాకమిటీచైర్మన్ యర్లంకి రమణ, వెల్ఫేర్ అసిస్టెంట్ నానాజీ, వాలంటీర్ మురపాక రామరాజు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దలో రాగిజావతో మరో పౌష్టికాహారం

ఇచ్ఛాపురం, మార్చి 21 ప్రభాతవార్త



జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనపథకం విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలకు మంగళ, గురు, శనివారాల్లో పౌష్టికాహారం అందించాలనే ధ్యేయంతో ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో లాంఛనంగా ప్రారంభించారు. జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ ఈదుపురం పాఠశాలలో ఎంఈఓ కె.అప్పారావు బెల్లుపడ కాలనీ పాఠశాలలో, శాసనాంలో ఎంపీపీ బోరపుష్ప, బెల్లుపడ, పురుషోత్తపురం పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈదుపురం కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్, హెచ్‌ఎం రాధాకృష్ణ, అంబటి పూర్ణచంద్ర, తదితరులు పాల్గొన్నారు. పురుషోత్తపురం పాఠశాలలో హెచ్‌ఎం లత, కౌన్సిలర్ చాట్ల పుష్ప, కమిషనర్ ఎన్.రమేష్, దేవరాజు, రాజగోపాలం, ఫల్గుణరావు పాల్గొన్నారు. బెల్లుపడ కాలనీ కార్యక్రమంలో23వ వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్, హెచ్‌ఎం అమ్మనమ్మ పాల్గొన్నారు. రత్తకన్న స్కూల్‌లో కౌన్సిలర్ ఆదిరెడ్డి, చిడిపోతు జగన్నాయకులు, బొబ్బిలి నర్సింహులు పాల్గొన్నారు.

## త్వరలో బీసీల జగనన్న సందేశం

ఇచ్ఛాపురం, మార్చి 21 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న కృషికి గాను ఒక్కో సామాజికవర్గానికి చెందిన ముగ్గురు నాయకులతో కలిసి బృందంగా ఏర్పడి జగనన్న సందేశం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి చెప్పారు. ఈ మేరకు తాడేపల్లిలో బీసీ రెడ్డిక సామాజికవర్గం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా జాబితాలతో వారానికి నాలుగు రోజులు ప్రచారం నిర్వహించాలని చెప్పినట్లు చెప్పారు. ప్రచారానికి రెండు రోజుల ముందు సచివాలయం కన్వీనర్లు, గృహసారధులతో కలిసి సామాజికవర్గాల ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి కులాల వారీగా చేస్తున్న సంక్షేమం గురించి వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, మహిళ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ బల్లెడ హేమమాలిని రెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జంగ కృష్ణమూర్తి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పైల దేవదాసురెడ్డి, బల్లెడ జనార్ధనరెడ్డి, కారంగి మోహనరావు, పిలకసంతు, తదితరులు పాల్గొన్నట్లు చెప్పారు.

## సంత పాటను దక్కించుకున్న 'యాళ్ల'

కోటబొమ్మాళి, మార్చి 21 ప్రభాతవార్త



జిల్లాలోనే అతిపెద్ద నారాయణవలస గురువారపు సంతను జలుమూరు మండలం ఎద్దదూగాం గ్రామానికి చెందిన యాళ్ల రాము 90లక్షల 5వేల రూపాయలకు పాటదక్కించుకున్నాడు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ ఽ.ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాటను నిర్వహించారు. రాము తన సమీప పాటదారు వాడాల ఆదిలక్ష్మిపై 5వేల రూపాయలు అధికంగా పాడి సంతపాటను దక్కించుకున్నాడు. సుమారు 2 గంటల పాటు పాటదారుల మధ్యహోరాహోరీగా వేలంపాట జరిగింది. ఎంపీడీఓ ప్రభుత్వ పరంగా సంత నిబంధనలుపాటదారుకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్ర త్యే కాధికారి డాక్టర్ ఎం.లోకనాథం, ఈఓఆర్‌డి తులా రాజారావు, ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీ, సూపరింటెండెంట్ ఎస్.రాజ్యలక్ష్మి, సీనియర్ సహాయకులు డి.వెంకటరావు, మండల పరిషత్ సిబ్బంది, పాటదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

ఆర్.సి. నెం. 11021/11/2023/L3 (E-2026091), తేది. 20-03-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ సాగి రఘువర్మ & శ్రీమతి సాగి శ్రీదేవి, విజయనగరం జిల్లా, పూసపాటిరేగ మండలం, కొవ్వాడ గ్రామం నందలి సర్వే సంఖ్యలు 182/2p, 182/3p, 184/10, 184/11, 184/12, 184/13, 184/14, 184/15, 184/16, 184/17p, 184/1p, 184/2, 184/23p, 184/26p, 184/3, 184/4, 184/5, 184/9, 195/10p, 195/11p, 195/12p, 195/13, 195/14, 195/15, 195/16, 195/17, 195/18, 195/19, 195/1p, 195/20, 195/21, 195/22p, 195/23, 195/24, 195/25, 195/26p, 195/2p, 195/3p, 195/4p, 195/5, 195/6, 195/7, 195/8p మరియు వెంపాడ గ్రామం సర్వే నెం. 3/1p, 3/4p, 34/10, 34/11, 34/12, 34/13p, 34/14, 34/15, 34/16, 34/17, 34/18, 34/19, 34/1p, 34/2, 34/20, 34/21p, 34/22, 34/23p, 34/24, 34/25, 34/26, 34/27, 34/28p, 34/3p, 34/4, 34/5p, 34/6p, 34/7, 34/8, 34/9, 35/1p, 35/2p, 35/33p, 35/3p, 35/4p, 35/5p, 35/6p, 35/7p, 35/8p, 35/9p లో మొత్తం ఎకరములు 22.4796 సెంట్లు గల భూమిని లే అవుట్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి. నెం.1167/0009/LP/VMRDA/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లే అవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

# మహిళా ప్రీమియర్ నుంచి ఆర్సీబీ నిష్క్రమణం





## నాలుగు వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ గెలుపు

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా అమిలా కెర్

**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌నుంచి రాయల్‌ఛాలెంజర్స్ జర్నీ మంగళవారం తోముగిసింది. ముంబయి డివైపాటిల్‌స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లలో బ్యాటింగ్ బౌలింగ్‌లో తేలిపోయిన బెంగళూరు జట్టును నాలుగు వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓడించింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ తొమ్మిది వికెట్ల నష్టానికి 125 పరుగులచేస్తే లక్ష్యాన్ని 16.3 ఓవర్లలోనే ముంబయి జట్టు ఛేదించింది. మహిళాప్రీమియర్‌లీగ్‌లో బెంగళూరు, ముంబయి జట్లు రెండుసార్లు తలపడితే రెండింటిలోనూ ముంబయి టీమ్ గెలిచింది. ఓవరాల్‌గా లీగ్‌దశలో ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు ఆరింట ఓడిపోయి పాయింట్ల పట్టికలో చిట్టచివరిస్థానానికి పడిపోయింది. అలాగే టోర్నీనుంచి కూడా ఈరోజు నిష్క్రమించింది. మరోవైపు ఆరు మ్యాచ్‌ల్లో గెలిచిన ముంబయి టీమ్‌పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లింది. ఫైనల్‌రేసులోకూడా నిలిచింది. లీగ్‌దశలోప్రతి జట్టు ఎనిమిది మ్యాచ్‌లు ఆడింది. టాస్ గెలిచిన ముంబయి టీమ్ ఆర్సీబీని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. సూపర్‌ఫామ్‌లో ఉన్న ఆర్సీబీ ఓపెనర్ డివైన్ మొదటి ఓవర్‌లోనే రనౌట్‌గా క్రీజును వీడింది. దాంతో ఫామ్‌కోసం తంటాలుపడుతున్న కెప్టెన్ స్మృతి మంధాన 24 పరుగులుచేసింది. ఒత్తిడికి గురయి చివరి మ్యాచ్‌లోనూ తక్కువ స్కోరుకే ఔట్ అయిపోయింది. నంబరు 3 స్థానంలో వచ్చిన ఫెర్రీ 29 ఆ తర్వాత వచ్చిన రిచాఘోష్29 కాసేపు క్రీజులో నిలిచారు. దాంతో బెంగళూరు జట్టు కనీసం 125 పరుగులైనా చేసింది. ముంబయి బౌలర్లలో అమేలియా ఖేర్‌మూడు వికెట్లు తీసింది. 126 పరుగుల ఛేదనలో ముంబయి మొదటినుంచే దూకుడుగా ఆడేసింది. ఓపెనర్లు మాథ్యూస్ 24, యస్తికా భాటియా30తో కలిసి తొలివికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. కాని మిడిలార్డర్‌లో స్కైవర్ 13, హర్మన్‌ప్రీత్‌కౌర్ రెండు తక్కువస్కోరుకే ఔట్ అయిపోయారు. అయినా కూడా అమేలియా ఖేర్ 31 పరుగులతోనాటౌట్‌గా చివరివరకూ క్రీజులో ఉండి ఆర్సీబీకి పుంజుకునే ఛాన్స్ ఇవ్వలేదు. చివరిలో పూజా వస్త్రాకర్ 19, వాంగ్ పరుగులు లేకుండానే ఔట్ అయ్యాను. చివరకు ఆరు వికెట్ల నష్టానికి 129 పరుగులతోముంబయి విజయం సాధించింది. కాగా ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా అమీలా కెర్ ఎంపికయింది.



## నిరాశపరిచిన ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన

**బెంగళూరు:** మహిళలక్రికెట్‌లో ఒక సంచలనంగాను, దూకుడైన ఆటతీరుకు నిర్వచనంగా చెప్పే స్మృతిమంధాన బిసిసిఐ తొలిసారి నిర్వహిస్తున్న మహిళల ప్రీమియర్ లీగ్‌లో మాత్రం నిరాశపరిచింది. స్టార్ కాంపెయిన్‌హోదా కట్టబెట్టి వేలంలో ఆర్సీబీ భారత మహిళల జట్టులో అందరికంటే ఎక్కువగా రూ.3.49 కోట్లు ఖర్చుచేసి కొనుగోలుచేసింది. ఏదో చేసేస్తుందని ఆమెను కెప్టెన్‌గా ఎంపికచేసారు. కెప్టెన్ అయిందోలేదో ఒత్తిడిలోపడిన స్మృతి బ్యాటర్‌గా కెప్టెన్‌గా ఘోరంగా విఫలం అయింది. కెప్టెన్‌గా అనుభవలేమి ఆమెలో కనిపించింది. ఆర్సీబీ కెప్టెన్‌గా వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన మంధాన బ్యాటర్‌గా కూడా విఫలం అయింది. ఒక్క అర్థసెంచరీకూడా నమోదుచేయని ఆమె ఎనిమిది మ్యాచ్‌లు కలిపి 18.6 సగటుతో కేవలం 149 పరుగులేచేసింది. కెప్టెన్‌గా కూడా సక్సెస్ కాలేకపోయింది. సోఫీ డవైన్‌వల్ల ఒకమ్యాచ్, రిచాఘోష్ వల్ల మరొక మ్యాచ్ గెలిచిన ఆర్సీబీకి కెప్టెన్‌గా మంధాన చేసిందేమీలేదు. అందుకే వచ్చేసీజన్‌లో మంధానను కెప్టెన్సినుంచి తప్పిస్తేమంచిదని చాలామంది విమర్శించారు. అలాగే బౌలింగ్ లోకూడా తీవ్రంగా నిరాశపరిచింది. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్లఓ ఒకే ఒక్క ఓవర్‌వేసిన ఆమె ఓవర్‌నుకూడా పూర్తిచేయలేకపోయింది. అయితే ఆమె ఫ్యాన్స్ మాత్రం కెప్టెన్‌గా కోహ్లీ కూడా తన తొలి ఐపిఎల్‌సీజన్‌లో ఒక్క అర్థసెంచరీ చేయలేకపోయాడని, తర్వాతసీజన్‌నుంచి పుంజుకున్నాడని చెపుతున్నారు.

# యోయో ఫిట్‌నెస్ టెస్ట్‌లతో కెరీర్ నాశనం

## మాజీ ఓపెనర్ వీరేంద్రసెహ్వాగ్



**ముంబయి:** క్రికెటర్లకు ఫిట్‌నెస్‌ప్రమాణాలను పరీక్షించేయోయోటెస్ట్‌పై టీమిండియా మాజీ డాషింగ్‌ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. యోయో ఫిట్‌నెస్ టెస్ట్‌తోపాటు బోన్‌స్కాన్ టెస్ట్ డెక్సాను బిసిసిఐ ఈ ఏడాది జనవరినుంచి అమలుకు తెచ్చినేపథ్యంలో వీరు స్పందించాడు. టీమిండియాకు ఎంపికవ్వాలంటే తప్పనిసరిగా యోయోటెస్టు క్లియర్‌చేయాలన్న బిసిసిఐ షరతుపై తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. జట్టు ఎంపిక విషయంలో బిసిసిఐ అవలంభిస్తున్న ఫిట్‌నెస్‌ప్రమాణాలవల్ల కెరీర్‌లు నాశనమవుతాయని అన్నాడు.

మా జమానాలో యోయో టెస్టును తప్పనిసరి చేసుంటే చాలామంది దిగ్గజ ఆటగాళ్లు విఫలం అయ్యేవారని, వారికి జట్టులోస్థానం కూడా దక్కేది కాదన్నాడు. తాము క్రికెట్ ఆడే రోజుల్లో బిసిసిఐ స్కిల్ డెలవప్‌మెంట్‌పై దృష్టిసారించేదని ఇపుడు పరిస్థితి మరోలా ఉందన్నాడు. క్రికెటర్లుమ ంచి రన్నర్‌లు కావాలనుకుంటేక్రికెట్ ఆడాల్సిన పనిలేదని, వారితో మారథాన్‌లు ప్రాక్టీస్‌చేయిస్తే చాలని ఛలోక్తివిసిరాడు. ఆటగాళ్లు ఏవిభాగంలో అయినా రాణించాలంటే స్కిల్ డెవలప్‌చేసుకుంటే సరిపోతుందని, వెయిట్ లిఫ్టింగ్; రన్నింగ్ సిక్స్‌ప్యాక్ బాడీలపై అధికంగా ఫోకస్‌పెడితే గాయాలబారినపడి కెరీర్ అర్థంతంరగా ముగుస్తుందని సెహ్వాగ్ అన్నాడు. జిమ్‌లో సాధన, అధికబరువులు మోయడం వల్ల కెరీర్‌స్పాన్‌పెరుగుతుందనుకుంటే పొరపాటేనన్నాడు. దీనివల్ల గాయాలు మరింతపెరుగుతాయని వీరూ చెప్పాడు.

# మెస్సీకి ఫ్యాన్స్ తెచ్చిన తంటాలు



**బ్యూనస్‌ఏరీస్:** అర్జెంటీనా స్టార్ ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీకి చేదు అనుభవం ఎదురైంది. రెస్టారెంట్‌నుంచి ఇంటికివెళ్లే క్రమంలో ఒకేసారి అభిమానులు మీద పడటంతో ఆయన కాస్త ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. ఆ తర్వాత బౌన్సర్లు వారిని చెదరగొట్టడంతో మెస్సీ అక్కడినుంచి వెళ్లిపోయాడు. మెస్సీ తన భార్య పిల్లలతోకలిసి అర్జెంటీనా రాజధాని బ్యూన్ ఎరీస్‌లోని డాన్ జులియో రెస్టారెంట్‌వకు వచ్చాడు. తనకిష్టమైన ఫుడ్‌ను తిని అక్కడినుంచి బయలుదేరాననుకున్నాడు. అయితే అప్పటికే మెస్సీ వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు రెస్టారెంట్ బయట గుమికూడారు రెస్టారెంట్‌నుంచి కారిడార్‌లోకి వచ్చిన మెస్సీ వారికి అభివాదంచేసాడు. ఈలోగా బయటకు వచ్చిన మెస్సీని అభిమానులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. దీనితో ఉక్కిరిబిక్కిరికి గురైన మెస్సీ భయపడి రెస్టారెంట్ లోపలికి వచ్చేసాడు. తర్వాత లోకల్‌పోలీసులు అక్కడికి చేరుకుని అభిమానులను చెదరగొట్టారు. తర్వాత పోలీసుల సాయంతో మెస్సీ అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. మెస్సీ ఆడుతున్న పారిస్ సెయింట్ జెర్మన్ వరుస ఓటములు చవిచూస్తోంది. పార్క డెస్‌ప్రిన్సెస్ టోర్నీలో రెనెస్‌తో మ్యాచ్‌లో 2:0తో ఓటమి పాలయింది దీనికితోడు పిఎస్‌జీ మేనేజర్‌తో మెస్సీకి గొడవలు ఉన్నాయంటూ త్వరలోనే మెస్సీ పిఎస్జీ క్లబ్‌ను వీడనున్నట్లు వార్తలు వెల్లువలా వస్తున్నాయి.





# పాక్‌లో భారత్‌జట్టు ఆడేందుకు మోడీని రిక్వెస్ట్‌చేస్తా

## -మాజీ కెప్టెన్ షాహీన్ ఆఫ్రిదీ

**కరాచి:** ఆసియాకప్ 2023కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుండగా పాక్‌గడ్డపై అడుగుపెట్టేందుకు బిసిసిఐ విముఖత వ్యక్తంచేస్తోంది. భారత క్రికెట్‌జట్టు తమ దేశంలో ఎలాగైనా అడుగుపెట్టాలని పాకిస్థాన్ కోరుతోంది. బిసిసిఐని ఒప్పించేందుకు పాక్‌క్రికెట్‌బోర్డు, మాజీ క్రికెటర్లు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. మాజీ ఆల్‌రౌండర్ షాహీన్ ఆఫ్రిది మాట్లాడుతూ భారత ప్రధానిమోడీని తాను అభ్యర్థిస్తానని చెప్పాడు. బిసిసిఐ ఎంతో బలమైన క్రికెట్‌బోర్డు అన్న ఆఫ్రిదీ భారత్ పాక్‌మధ్య సంబంధాలు సాధారణ స్థితికి వచ్చేందుకు బిసిసిఐ బాధ్యత తీసుకోవాలని కోరాడు. రెండుదేశాలమధ్య క్రికెట్‌మ్యాచ్‌కోసం తానుప్రధాని మోడీకి విజ్ఞప్తిచేస్తానని ఖతార్‌లోనిర్వమించిన లెజెండ్స్ లీగ్‌క్రికెట్ సందర్భంగా ఆఫ్రిదీ అన్నాడు. పిసిబి బలహీనంగా లేదన్న ఆఫ్రిదీ బిసిసిఐనుంచి కొన్ని జవాబులు రావాలన్నాడు. తన దృష్టిలో క్రికెట్ అత్యుత్తమ దౌత్యం అని రెండుజట్లు ఒకరికొకరు మద్దతిచ్చుకోవాలని ఆఫ్రిదీ ఆకాంక్షించాడు.

తనకు ఇప్పటికీ భారత జట్టులో మిత్రులున్నాన్న ఆఫ్రిదీ మేం కలిసినపుడు అనేక అంశాలను చర్చించుకుంటామన్నాడు. ఇటీవలే రైనాను కలిసినపుడు తనకు ఓ బ్యాట్ కావాలని అడిగితే ఆతడు ఇచ్చాడని పాక్ మాజీ కెప్టెన్ చెప్పాడు. తమదేశంలో భద్రతా సమస్యలు లేవని, ఇప్పటికే పలు విదేశీ జట్లు ఎలాంటి సమస్యల్లేకుండా పాక్‌లోపర్యటించాయని గుర్తుచేసాడు.

# చోక్సీపై 'రెడ్‌కార్నర్' పునరుద్ధరణకు సిబిఐ

**ముంబై, మార్చి 21:** పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.13వేల కోట్ల రుణం మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటూ పరారీలో ఉన్న మెహుల్ చోక్సీకి సంబంధించి కీలక పరిణామం కలకలం రేపింది. ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు లిస్ట్ నుంచి చోక్సీ పేరును తొలగించింది. దీంతో అతనిని స్వదేశానికి రప్పించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న భారత దర్యాప్తుసంస్థలకు, ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బనని విమర్శలు వెల్లువెత్తాయి. 2018 డిసెంబర్‌లో జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసును ఇంటర్‌పోల్ ఇప్పుడు ఉపసంహరించుకోవడం విశేషం. అంటే మెహుల్ చోక్సీ విదేశీ గడ్డపై దొరికితే అరెస్ట్ చేసే అధికారాన్ని భారత ప్రభుత్వం కోల్పోయినట్టే. అయితే తాజా పరిణామంపై సిబిఐ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన జారీచేయలేదు. పిఎన్‌బి స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మెహుల్ చోక్సీ దేశం విడిచి పారిపోయిన సంగతి విదితమే. పరారీలో ఉన్న మెహుల్ చోక్సీ పేరు ఇంటర్‌పోల్ డేటాబేస్ ఆఫ్ రెడ్ నోటీసుల నుంచి తొలగించారు. లియోన్ హెడ్ క్వార్టర్ల ఏజెన్సీకి చోక్సీ అప్పీల్ మేరకు చోక్సీ పేరును రెడ్‌లిస్ట్‌లో చేర్చిన నాలుగేళ్ల తర్వాత ఇంటర్‌పోల్ తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ పరిణామంపై కాంగ్రెస్ కేంద్రంపై విమర్శలు గుప్పించింది. అయిదేళ్ల నుంచి పరారీలో ఉన్న చోక్సీని ఇండియాకు ఎప్పుడు రప్పిస్తారంటూ కాంగ్రెస్ ట్విట్టర్ ద్వారా మోడీ ప్రభుత్వంను ప్రశ్నించింది. 2018లో డిసెంబరు రెడ్ కార్నర్ నోటీసు జారీఅయింది. నాలుగేళ్ల తర్వాత మెహుల్ చోక్సీని రెడ్ కార్నర్ నోటీసును ఇంటర్‌పోల్ తొలగించింది. తాజా నివేదికల ప్రకారం ఆ నోటీసు ఇప్పుడు ఇంటర్‌పోల్ వెబ్‌సైట్‌లో అందుబాటులోలేదు. మంగళవారం ఉదయం 8 గంటల నాటికి, మొత్తం రెడ్ నోటీసుల సంఖ్య 7023కి చేరింది. ఇంటర్‌పోల్‌లో 195 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు అనేది అప్పగించడం, లొంగిపోవడం లేదా ఇలాంటి చట్టపరమైన చర్యలు పెండింగ్‌లో ఉన్న వ్యక్తిని గుర్తించి, తాత్కాలికంగా అరెస్టు చేయమని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చట్టాన్ని అమలు చేసేవారికి చేసే అభ్యర్థన. రెడ్ నోటీసు అరెస్ట్ వారెంట్‌తో సమానం కాదు. అయితే సంబంధిత వ్యక్తిని అరెస్టు చేయాలా వద్దా అనేదానిపై సభ్యదేశాలు తమ స్వంత చట్టాలను వర్తింపచేయాలి. అనేక సందర్భాల్లో నిందితుడిని కోరుకున్న దేశానికి అప్పగిస్తారు.





# ముంద్రా పివిసి ప్రాజెక్టుపై అదానీ క్లారిటీ

**ముంబై, మార్చి 21:** హిండెన్‌బర్గ్ నివేదిక విడుదల తర్వాత అదానీ గ్రూపు కంపెనీల్లో ఏర్పడిన సంక్షోభం అందరికీ తెలిసిందే. లక్షల కోట్ల మేర నష్టపోవాల్సి వచ్చింది. వివిధ డీల్స్‌ను స్వయంగా వదులు కోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ నేపథ్యంలో ముంద్రాలో చేపట్టిన పివిసి ప్రాజెక్టు నుంచి కూడా అదానీ గ్రూపు తప్పుకుంటోందని కూడా సమాచారం. అయితే దీనిపై కంపెనీ ప్రతినిధి వివరణ ఇచ్చారు. ముంద్రా పెట్రో కెమికల్స్ లిమిటెడ్‌కు సంబంధించిన గ్రీన్ పివిసి ప్రాజెక్టును పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నట్లు అదానీ గ్రూప్ తెలిపింది. ఫైనాన్షియల్ కోజర్ వల్ల సైట్‌లో నిర్మాణ కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు స్పష్టం చేసింది. ఈ వ్యవహారం ఆర్థిక సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించింది. ముందుగా నిర్ణయించిన సమయానికే కంప్లీట్ చేయనున్నట్లు చెప్పింది. 2021 గుజరాత్‌లోని కచ్ జిల్లాలో అదానీ పోర్ట్స్, స్పెషల్ ఎకనామిక్ జోన్ వద్ద గ్రీన్ ఫీల్డ్ కోల్-టు-పివిసి ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ అనుబంధసంస్థ ముంద్రా పెట్రోకెమ్ లిమిటెడ్‌ను నెలకొల్పింది. అయితే గ్రూప్‌పై వచ్చిన ఆరోపణల వల్ల దాదాపు 35వేల కోట్ల విలువైన పెట్రో కెమికల్ ప్రాజెక్టును ఆపేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల మార్కెట్ పరిణామాల ఆధారంగా ఇంజినీరింగ్ డిజైన్, ఫైనాన్షియల్ క్లోజర్ సహా ఇతర కార్యకలాపాలను సాధ్యమైనంత త్వరగా కొనసాగించాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. మరో 6 నెలల్లో అక్కడ పనులు ప్రారంభం అవుతాయని భావిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో మార్కెట్లో రూమర్లకు చెక్ పెట్టినట్లయింది.

# 14లక్షలకు పెరిగిన పిఎఫ్ చందాదారులు

**న్యూఢిల్లీ, మార్చి 21:** పిఎఫ్ చందాదారులుగా కొత్తగా 14.86 లక్షల మంది చేరారు. ఇందుకు సంబంధించి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది. ఈ 14.86 లక్షల మంది సభ్యులలో దాదాపు 7.77 లక్షల మంది కొత్త సభ్యులు ఉన్నారు. కొత్తగా చేరిన సభ్యులలో, అత్యధికంగా 2.26 లక్షల మంది సభ్యులు 18-21 సంవత్సరాల వయస్సు గల వారు ఉన్నారు. 22-25 సంవత్సరాల వయస్సు గలవారు 2.06 లక్షల మంది ఉన్నారు. దాదాపు 3.54 లక్షలమంది సభ్యులు ఇపిఎఫ్ఒ పరిధికి దూరంగా ఉన్నారని, ఇది గత నాలుగు నెలల్లో కనిష్టస్థాయి అని మంత్రిత్వ శాఖ వివరించింది. 2023 జనవరిలో 2.87 లక్షల మంది మహిళా సభ్యులు నమోదు చేసుకున్నారని, అందులో 1.97 లక్షల మంది కొత్త సభ్యులుగా ఉన్నారని మంత్రిత్వ శాఖ పేర్కొంది. మొత్తం మహిళా సభ్యుల్లో 68.61 శాతం మంది మహిళలు తొలిసారిగా ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చారని పేర్కొంది. మహారాష్ట్ర నుంచి ఇపిఎఫ్ఒ కొత్తగా చేరినవారిలో ఎక్కువగాఉన్నారు. ఈ రాష్ట్రం జనవరి నెలలో ఇపిఎఫ్ఒ వాటాదారుల ఖాతా కు మొత్తం 22.73 శాతం సభ్యులుచేరారు. ఆ తర్వాత కర్ణాటక రెండో స్థానంలో ఉంది. జనవరి నెలలో ఇపిఎఫ్ఒ చందాదారులుగా చేరిన వారిలో మ్యాన్ పవర్ సప్లయర్లు, సాధారణ కాంట్రాక్టర్లు, సెక్యూరిటీ సర్వీసెస్, మిక్స్‌డ్ యాక్టివిటీస్ ఉన్న ఉద్యోగులు 40.64శాతంగా ఉన్నారు. ఇక చాలా మంది ఉద్యోగులు ఉద్యోగం మారినప్పుడు పిఎఫ్‌కు సంబంధించి కొత్త ఖాతా తెరుస్తారని, అలాంటి సందర్భాలలో పాత పిఎఫ్ ఖాతాను కొత్త ఖాతాతో అనుసంధానించుకోవాలని సూచిస్తున్నారు. పిఎఫ్ వడ్డీని ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే ఇప్పటికీ చాలా మందికి వడ్డీ జమకాలేదు. దీనిపై చాలా మంది సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేస్తున్నారు.




# అదానీ గ్రూప్ స్టాక్స్ ర్యాలీ

**ముంబై, మార్చి 21:** అదానీ గ్రూప్ షేర్లు మంగళ వారం భారీగా పెరిగాయి. గ్రూప్‌లోని 10 లిస్టెడ్ స్టాక్స్ బూమ్‌తో ట్రేడవుతున్నాయి. జనవరిలో హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చిన తర్వాత అదానీ గ్రూప్ చాలా నష్టపోయింది. నివేదిక వచ్చిన తర్వాత, గ్రూప్‌లోని కొన్ని షేర్లు 80శాతం వరకు పడిపోయాయి. ఈ స్టాక్‌లలో తర్వాత రికవరీ కనిపించినప్పటికీ పూర్తిస్థాయిలో రికవరీ కాలేదు. ఇటీవల అదానీ గ్రూప్ గుజరాత్‌లో రూ.34,900 కోట్ల విలువైన కెమికల్ ప్రాజెక్టు పనులను నిలిపివేయాల్సి వచ్చింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 0.71శాతం, అదానీ గ్రీన్ 5.0శాతం, అదానీ పోర్ట్స్ 0.19 శాతం, అదానీ పవర్ 1.6శాతం అదానీ ట్రాన్స్‌మిషన్ 0.6శాతం, అదానీ విల్మార్ 0.3శాతం, అదానీ టోటల్ గ్యాస్ 0.7శాతం, ఎసిసి సిమెంట్ 1.27శాతం, అంబుజా సిమెంట్ 1.22శాతం, ఎన్‌డిటివి 1.03శాతం పెరిగింది. అదానీగ్రూప్ కంపెనీలకు సంబంధించి హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలపై విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీ హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలపై విచారణ చేపట్టింది. అదానీ గ్రీన్ స్టాక్ మంగళవారం అప్పర్ సర్క్యూట్‌లో లాక్ అయింది. ఈ స్టాక్ జనవరిలో 60శాతం మేర కుప్పకూలింది. జనవరి 10న ఈ స్టాక్ రూ.2,176 ఉంది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత రూ.462లకు పడిపోయింది. ఈ స్టాక్‌లో ఇప్పుడు రికవరీ కనిపిస్తోంది. ఈ స్టాక్ ప్రస్తుతం రూ.891 వద్ద కొనసాగుతోంది.



# స్టార్‌బక్స్ సిఇఒగా తెలుగు మ్యాన్

**వాషింగ్టన్, మార్చి 21:** అంతర్జాతీయ కాఫీ చైయిన్ స్టార్‌బక్స్ పగ్గాలను ఓ భారత సంతతి వ్యక్తి చేపట్టారు. లక్ష్మణ్ నరసింహన్ సంస్థ సిఇఒగా బాధ్యతలను స్వీకరించినట్లు స్టార్‌బక్స్ సోమవారం ఒక ప్రకటనలోతెలిపింది. కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో చేరినట్లు కూడా పేర్కొంది. ప్రస్తుతం తాత్కాలిక సిఇఒ హోవర్డ్ షుల్జ్ నుంచి ఆయన పగ్గాలను తీసుకున్నారు. సంస్థ ఎదుగుదలలో కీలకంగా వ్యవహరించిన షుల్జ్ గతేడాది స్టార్ బక్స్ బాధ్యతలు చేపట్టారు. కంపెనీకి కొత్త సిఇఒను ఎంపిక చేసేవరకూ సిఇఒగా కొనసాగారు. నరసింహన్ పుణె యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీపట్టాపొందారు. ఆ తర్వాత యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా నుంచి జర్మన్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో మాస్టర్స్ చేశారు. రిటైల్‌రంగంలో ఆయన 30యేళ్ల సుదీర్ఘ అనుభవం గడించారు. పెప్సీకో, రెక్కిట్ వంటి కన్జూమర్ గూడ్స్ సంస్థల్లో కీలక స్థానాల్లో సేవలందించారు.

# వాణిజ్యం

# పెరుగుతూ పోతున్న పసిడి ధరలు

**ముంబై, మార్చి 21:** బంగారం ధరలు గత కొద్ది రోజులుగా పెరుగుతూ రూ.60వేల మార్కును దాటింది. అయితే మంగళవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారానికి రూ.200, 24 క్యారెట్ల బంగారానికి రూ.220 మేర పెరిగింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లోనూ పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. దేశీయంగానూ బంగారం ధరలు కొనుగోలు చేయలేనంతగా పెరిగిపోతున్నాయి. హైదరాబాద్‌లో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారానికి రూ.55వేలు, 24 క్యారెట్లకు రూ.60లుగా కొనసాగుతోంది. ఢిలీలలో 22క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,150, 24 క్యారెట్ల బంగారానికి రూ.60,150గా ఉంది. ముంబైలో 10 గ్రాములు 22 క్యారెట్ల బంగారానికి రూ.55వేలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60వేలుగా కొనసాగుతోంది. ఇక విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55 వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60 వేలుగా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,050లుగా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 55,700 రూపాయలుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,770లుగా ఉంది. చెన్నైలో మాత్రమే కాకుండా కోయంబత్తూరు, మధురై, సేలం, తిరుచ్చి, వేల్లూరు, తిరుపూర్, తిరునవ్వేలి, ఈరోడ్‌లలో కూడా 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,770రూపాయలుగా నమోదైంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. బ్యాంకింగ్ రంగంలోని పరిణామాలతో సోమవారం సంభవించిన నష్టాలను మంగళవారం తుడిచిపెట్టుకుపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలూ సూచీలకు మద్దతుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 57,963.27 పాయింట్ల వద్ద ప్రారంభం కాగా, ఇంట్రాడేలో 58,133.33 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికిసెన్సెక్స్ 445.73 పాయింట్ల లాభంతో 58,074.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,060.40 పాయింట్ల వద్ద ప్రారంభమై, ఇంట్రాడేలో 17,127.70 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 119.10 పాయింట్లు పెరిగి 17,107.50పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, టైటాన్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, అల్ట్రా టెక్ సిమెంట్స్, ఎల్అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, ఐటిసి, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టపోయాయి. ఎన్‌టిపిసి రిన్యూవబుల్ ఎనర్జీకి చెందిన 300 మెగావాట్ల సామర్థ్యం గల నాలుగు సోలార్ బ్లాక్‌ను చేపట్టడానికి స్టెర్లింగ్ అండ్ విల్సన్ ఎనర్జీ విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచింది. దీంతో స్టెర్లింగ్ అండ్ విల్సన్ షేరు 2.97 శాతం పెరిగి రూ.213.05 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.